RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

శనివారం 20.09.2025 | సంపుటి :12 సంచిక : 62 | పేజీలు :12 వెల : రూ. 4/-

హైదరాబాద్ Simultaneously Published from Hyderabad & Karimnagar ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్







## కండువా కప్పితే.. పార్టీ మారినట్లా?

- పార్టీ ఫిరాయింపుపై నిర్దిష్ట నియమాలు లేవు
- ఎమ్మెల్యేల వ్యవహారంపై స్పీకర్‌దే తుది నిర్ణయం



- ఈ అంశంపై బీఆర్ఎస్ నేతలకే స్పష్టత లేదు
- సెప్టెంబర్ 30లోపు స్థానిక ఎన్నికలు అసాధ్యం
- మావోయిస్టులపై దాడులు మంచిది కాదు
- న్యూఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేంవత్ రెడ్డి వ్యాఖ్యలు

న్యూఢిల్లీ(జనంసాక్షి):స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఢిల్లీలో మిడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక ఎన్నికలు జరపడం కష్టమని తెలిపారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపైనా స్పందించారు . కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదని స్పష్టం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత అంశంపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేల జీతాల నుంచి రూ.5000లు ఆ పార్టీకే వెళ్తుందని అన్నారు. నిధులు సైతం బీఆర్ఎస్‌కే వెళ్తున్నాయని తెలిపారు. అసెంబ్లీ వేదికగా మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ తమకు 37 మంది ఎమ్మెల్యేల బలం ఉందని, సమయం కేటాయించాలని కోరారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్, బీజేపీ, ఇతర పార్టీలకు సంబంధించిన పలు అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కుటుంబంలో అంతర్గత కలహాలు ఉన్నాయని, కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తును కేంద్రం అడ్డుకుంటోందని ఆరోపించారు.కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు- కాదు. హరీష్ రావే మాకు 37 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని అసెంబ్లీలో చెప్పారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. రాష్ట్రానికి 9 లక్షల మెట్రిక్ టన్నుల

మిగతా 2లో..

### ప్రజాస్వామ్యంలో ట్రంప్ లాంటి పాలన పనికిరాదు

ప్రజలకు సేవ చేయడంలో విల్ పవర్ అవసరం : సీఎం రేవంత్

2లో..

## కిషన్‌రెడ్డికి కేటీఆర్‌కు అవినాభావ సంబంధం

- కేసు సీబీఐకి ఇస్తే కిషన్ రెడ్డి ఎందుకు నోరు మెదపడంలేదు?
- కేటీఆర్ చెప్పిందే కిషన్ రెడ్డి చేస్తున్నారు
- కేసీఆర్ కుటుంబంలో అంతర్గత కలహాలకు కవిత బలి: సీఎం రేవంత్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తు చేయిస్తామని గతంలో కిషన్ రెడ్డి చెప్పారని, కానీ ఇప్పుడు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని సీఎం రేవంత్ ప్రశ్నించారు. సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో దర్యాప్తు జరుపుతామని కిషన్ రెడ్డి గతంలో చెప్పారు. కానీ ఇప్పటివరకు ఎందుకు మాట్లాడటం లేదు? కేటీఆర్ ఏం చెబితే కిషన్ రెడ్డి అది చేస్తారు. సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేస్తే అన్ని వివరాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ కేసు నుంచి సీబీఐ మొదటి నుంచి దర్యాప్తు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ నివేదిక ఆధారంగా దర్యాప్తు చేస్తే అన్ని వివరాలు బయటకు వస్తాయి. కాళేశ్వరం సీబీఐ విచారణ జరపకుండా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ మెట్రో రైలుపై మాట్లాడుతూ, ఎల్ అండ్ టి తీసుకునే నిర్ణయాలపై ప్రభుత్వం ఆలోచిస్తుందని చెప్పారు. 'ఎల్ అండ్ టి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా

మిగతా 2లో..



## మీ పెట్టుబడులకు పూర్తి భద్రత తెలంగాణ

### మా నినాదం .. 'తెలంగాణ రైజింగ్ 2047'

- తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారండి
- పెట్టుబడులను సాదరంగా ఆహ్వానిస్తున్నాం
- భవిష్యత్తు తరాలకు అవకాశాలు సృష్టించండి
- హైదరాబాద్-బెంగళూరు మధ్య బుల్లెట్ రైలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం
- హైదరాబాద్‌కు ఘన చరిత్ర ఉంది
- 2027 నాటికి ఎలక్ట్రికల్ వాహనాలే ఎక్కువ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**దేశంలోనే ఎక్కడా లేని ఘన చరిత్ర హైదరాబాద్‌కు ఉన్నదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో పెట్టుబడులకు ఆహ్వానం పలుకుతున్నామని పేర్కొన్నారు. పెట్టుబడి దారులకు మద్దతుగా నిలుస్తామని... తెలంగాణలో పెట్టే పెట్టుబడులకు భద్రత ఉంటుందని తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టి తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని పిలుపు నిచ్చారు. హైదరాబాద్‌లో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం చేపడుతున్నామని వ్యాఖ్యానించారు. పరిపాలన చేసేందుకు రాజకీయ సంకల్పం ఎంతో అవసరమని చెప్పుకొచ్చారు. భవిష్యత్ తరాలకు అవకాశాలను సృష్టించాలనేది తమ ఆలోచన అని తెలి పారు. దేశంలో యంగెస్ట్ స్టేట్ (కొత్త రాష్ట్రం) తెలంగాణ అని ఉద్ఘాటించారు. కొత్త రాష్ట్రమైనా తెలంగాణ, హైదరాబాద్‌కు ఘనమైన చరిత్ర ఉందని నొక్కిచెప్పారు సీఎం రేవంత్‌రెడ్డి. ఢిల్లీలో పబ్లిక్ ఎఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా 12వ వార్షిక

మిగతా 2లో..

*"హైదరాబాద్-బెంగళూరు మధ్య బుల్లెట్ రైలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. రూరల్ తెలంగాణలో వ్యవసాయ ఉత్పత్తులు ప్రోత్సహిస్తాం. డ్రగ్స్ కట్టడిలో మా రాష్ట్ర పోలీసులు దేశంలోనే నంబర్‌వన్‌గా ఉన్నారు. 2034 కల్లా ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది మా లక్ష్యం. అలాగే 2047 కల్లా మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది మా లక్ష్యం. దేశ జీడీపీలో 10 శాతం తెలంగాణ నుంచే రావాలనేది తమ లక్ష్యంలో ఒకటి.'*

– ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి

### మైనారిటీల సంక్షేమం కోసం

## రెండు కొత్త పథకాలు

- మైనార్టీ మహిళలకు రూ.50వేల ఆర్థిక సహాయం.. స్వయం
- ఉపాధికి ప్రోత్సాహం
- ఫఖీర్, దుదేకుల వర్గాలకు మోపెడ్ కొనుగోలుకు లక్ష సాయం
- అక్టోబర్ 6 వరకు ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తులు స్వీకరణ
- మైనార్టీల స్థిర అభివృద్ధికి పునాది వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం




హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కారు రెండు కొత్త పథకాలు ప్రారంభించింది. మైనారిటీల సంక్షేమం కోసం ఈ రెండు కొత్త పథకాలు ఉద్దేశించారు. 'ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన' పేరుతో.. ఒంటరి మహిళలు, వితంతువులకు రూ.50వేలు ఆర్థిక సాయం ఈ పథకం ద్వారా అందిస్తారు. ఇక, రెండోది.. 'రేవంతన్నా కా సహారా' కింద ఫకీర్, దూదేకుల వంటి.. వెనుకబడిన మైనారిటీ వర్గాలకు రూ.లక్ష గ్రాంట్‌తో మోపెడ్స్ అందిస్తారు. ఈ పథకాలకు అక్టోబర్ 6 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కారు మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నట్లు నిరూపిస్తూ ఈ రెండు కొత్త సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. ఈ పథకాలను శుక్రవారం సెక్రటేరియట్‌లో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అద్లూరి లక్ష్మణ్ కుమార్

మిగతా 2లో..

### అభయ్ లేఖ మావోయిస్టు పార్టీ

## నిర్ణయం కాదు

- ఆయన వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే..
- మావోయిస్టు పార్టీ తెలంగాణ అధికార ప్రతినిధి జగన్ ప్రకటన
- ఎవరూ గందరగోళ పడొద్దని విజ్ఞప్తి



**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** మావోయిస్టు పార్టీ తాత్కాలిక సాయుధ పోరాట విరమణ ప్రకటన కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ వ్యక్తిగత అభిప్రాయమేనని, అది పార్టీ నిర్ణయం కాదని మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ పేరిట ప్రకటన విడుదల చేశారు. ఆయుధాలు వీడుతామని వచ్చిన ప్రకటన పార్టీ అధికారిక ప్రకటన కాదని, విప్లవ శిబిరం, మిగిలిన అన్ని రాజకీయ పార్టీలు దీనిని అధికారిక ప్రకటనగా గుర్తించాల్సిన అవసరం లేదని తెలిపారు. ఇటీవల సంచలనంగా మారిన ప్రకటనతో గందరగోళ పడొద్దని, ఫాసిస్టు బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు తీవ్రతరం చేయాలని ప్రకటనలో కోరారు.

హత్యాకాండను ఆపాలని, శాంతి చర్చలు జరగాలని ప్రతిపాదన చేసినా కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని, యుద్ధ చర్యలను కొనసాగిస్తూ రక్తపు బేరులు పారిస్తూనే ఉందని పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని వివిధ రాష్ట్రాల్లో మేధావులు, ప్రజాసంఘాలు సభలూ, సమావేశాలూ,

మిగతా 2లో..



## తుమ్మిడిహట్టిపై హరీశ్‌వి తెలివిలేని వ్యాఖ్యలు

**ప్రభుత్వం ఇప్పటి వరకు అంచనాలే రూపొందించలేదు**

అటువంటప్పుడు అంచనాలు ఆయన ఎలా నిర్ధారిస్తాడు? • అసత్య ప్రచారాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సాగు,తాగు నీరు అందించేందుకు ప్రాజెక్టుల నిర్మాణాలు వేగవంతం చేస్తున్నాం: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్(జనంసాక్షి):తమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి 35 వేల కోట్లు,సాగులోకి 4.47 లక్షల ఆయకట్టు అంటూ హరీష్‌రావు చేస్తున్న ప్రచారంలో ఎంత మాత్రం నిజం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తేల్చి చెప్పారు. తమ్ముడిహట్టి దగ్గర బ్యారేజ్ నిర్మించాలని,చేవెళ్ల-ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణం పనులను పునరుద్దరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మాట వాస్తవమే నన్నారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం సచివాలయములో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అయితే హరీష్ రావు చెబుతున్నట్లుగా 35 వేల కోట్లతో తమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణం,4.47 లక్షల ఆయకట్టుకు సాగు నీరు అని చెబుతున్న దాంట్లో అణువంత నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. అది పూర్తిగా నిరాధారపూరితమైనదని,ఆయన మాటలు సత్యదూరమైనవని, ఆయన మాటలు పూర్తి అబద్ధాలు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఇప్పటి వరకు బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించిన అంచానల ప్రక్రియనే మొదలు పెట్టలేదని,అటువంటప్పుడు హరిష్ రావు ఇవీ అంచనాలు అంటూ ఎలా నిర్ధారణకు వచ్చారని ఆయన సూటిగా ప్రశ్నించారు. అన్నింటికీ అతి తెలివి తేటలు వినియోగించ కూడదని, ఇటువంటి అతితెలివి తేటలతో ప్రజా క్షేత్రంలో అభాసు పాలవుతారని హరీష్ రావు కు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హితవు పలికారు.సత్యదూరమైన ఇటువంటి ప్రకటనలు హరీష్ రావు అతతెలివి తేటలను ప్రతిబింబిస్తున్నాయన్నారు.

మిగతా 2లో..



### తెలంగాణ సెక్రటేరియట్‌పై నో ఫ్లైయింగ్ జోన్ ఆంక్షలు

పరిసర ప్రాంతాల్లో డ్రోన్‌లపై నిషేధం విధించిన రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్ (జనంసాక్షి): తెలంగాణ సచివాలయం వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం ఆంక్షలు విధించింది. సచివాలయంతో పాటు ఆ పరిసర ప్రాంతాల్లో నో ఫ్లైయింగ్ జోన్ ఆంక్షలు విధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సచివాలయం చుట్టూ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది కాంగ్రెస్ సర్కార్. సెక్రటేరియట్‌పై, దాని చుట్టూ డ్రోన్ ఎగరవేస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది.



### జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో తెలంగాణ భవిష్యత్ ముడిపడిఉంది

ఓట్ చోరి కంటే ఎమ్మెల్యేల చోరి పెద్ద నేరం

420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు:కేటీఆర్

3లో..

## ఆల్మట్టి.. తెలంగాణ నోట మట్టి..

- ఎత్తుపెంచితే ఎందుకు మాట్లాడటం లేదు
- ప్రాజెక్టు ఎత్తు పెంపుతో తెలంగాణకు కర్ణాటక మరణశాసనం : కేటీఆర్


**హైదరాబాద్(జనంసాక్షి):** కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి తెలంగాణ రైతాంగానికి మరణ శాసనం రాస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో జల్సాలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని మూడు రోజుల కిందట కర్ణాటక మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటే దున్నపోతు మీద వాన పడ్డట్టుగా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విరుచుకుపడ్డారు. కేవలం 100 టిఎంసీల కోసమే ఆల్మట్టి ఎత్తు పెంచడం లేదన్న కేటీఆర్, కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక కాంగ్రెస్ కుట్ర పన్నిందని ఆరోపించారు. అక్కడా కాంగ్రెస్సే, ఇక్కడా కాంగ్రెస్సే అయినా మాట్లాడే దమ్ము, తెలంగాణ రైతుల పొట్ట గొడుతుంటే ఆపే ధైర్యం లేవా? అని రేవంత్‌ను నిలదీశారు.

మిగతా 2లో..

### ఎత్తు పెంచనివ్వం

- ఆల్మట్టి విషయంలో ప్రభుత్వం అలసత్వంగా లేదు
- కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డి

హైదరాబాద్,సెప్టెంబరు19 (జనంసాక్షి): బనకచర్ల, ఆల్మట్టి విషయంలో తమ ప్రభుత్వం అల సత్వంగా లేదని కాంగ్రెస్ ఎంపి చామల



కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోషల్ మీడియాలో తనను ట్రోల్ చేస్తూ ప్రాచుర్యం కల్పించిందే బిఆర్ఎస్ అని అన్నారు. తాను ఏదీ మాట్లాడినా దాంట్లో నుంచి కొంత తీసేసి మరి కొంత ప్రచారం చేస్తున్న బిఆర్ ఎస్ నాయకులకు ధన్యవాదాలు అని చామల కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం మీడియా ప్రతినిధులతో మాట్లడుతూ చెప్పారు. తనను ట్రోల్ చేస్తే భయపడి మాట్లాడడం ఆపేస్తానని వారు భావిస్తున్నారేమోనని ఆయన తెలిపారు. తాను ఒక్కసారి మీడియా సమావేశాన్ని నిర్వహిస్తే, బిఆర్ఎస్ నేతలు దానిని మూడు, నాలుగు రోజులు

మిగతా 2లో..

### సుంకాల వేళ.. మోదీ, ట్రంప్ భేటి అయ్యే అవకాశం

వచ్చే నెలలో ఇరువురి సమావేశం?



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**త్వరలో ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ కానున్నారు. అక్టోబరులో మలేసియా వేదికగా జరగనున్న ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోదీ, ట్రంప్ హాజరవుతారు. ఈ సదస్సుకు అనుబంధంగా మోదీ-ట్రంప్ మధ్య ద్వైపాక్షిక భేటీ జరిగే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్ అనంతరం ఇరుదేశాల నేతలు మొదటిసారి భేటీ అవనున్నారు. ఆపరేషన్ సిందూర్‌పై ట్రంప్ వ్యాఖ్యలు, భారత్‌పై టారిఫ్‌ల వేళ ఈ భేటీ జరుగుతుండడంతో ఇప్పుడు అందరి దృష్టి దానిపైనే ఉంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అక్టోబర్‌లో మలేసియాకు వచ్చే అవకాశముందని ఆ దేశ ప్రధాని అన్వర్ ఇబ్రహీం ఇటీవల పేర్కొన్నారు. ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికి హాజరవ్వాలనుకుంటున్నట్లు ట్రంప్ తనకు ఫోన్ చేసి చెప్పారన్నారు. అయితే ఈ భేటీపై ఇంకా అమెరికా, భారత ప్రభుత్వాలు ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఇటీవల మోదీ పుట్టినరోజు సందర్భంగా ట్రంప్ ఆయనకు ఫోన్‌కాల్ చేసిన విషయం తెలిసిందే ఆ సమయంలో ఏడాది ఇండియాలో జరగనున్న క్వాడ్ శిఖరాగ్ర సదస్సుకు రావాలని మోదీ ట్రంప్‌ను కోరగా

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
20.09.2025

## తుమ్మిడి హట్టిపై హరీశ్‌వి
# తెలివిలేని వ్యాఖ్యలు

ఇటువంటి ప్రకటనల పట్ల తెలంగాణా సమాజం అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తమ్మిడిహట్టి బ్యారేజ్,చేవెళ్ల–ప్రాణహిత ప్రాజెక్ట్ ల నిర్మణాలకు సంబంధించిన అంచనాలు రూపొందించిన పక్షంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోనీ రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా పని చేస్తోందని ఆయన పేర్కొన్నారు.రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్న రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి సాగు నీరు,ప్రజలకు సాగు నీరు అందించేందుకు పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణాలు వేగవంతం చేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ట్రంప్ లాంటి పాలన పనికిరాదు

**హైదరాబాద్(జనంసాక్షి):**ప్రజాస్వామ్యంలో ఇష్టంవచ్చినట్టు పరిపాలన చేస్తానంటే ఎక్కువరోజులు మనుగడ సాగించలేరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇదే రీతిలో పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఆయనలాగే గత సీఎం పరిపాలన సాగింపు ఇప్పుడు.. అధికారం కోల్పోయారని ఎద్దేవా చేశారు. పరిపాలన చేయాలంటే పొలిటికల్ విల్ చాలా అవసరమన్నారు. తెలంగాణలో సైతం ఒక ట్రంప్ ఉండే వారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఆ తెలంగాణ ట్రంప్‌ను ప్రజలు పక్కన పడేశారంటూ ఎద్దేవా చేశారు.

## ప్రాజెక్టులపై కాంగ్రెస్‌కు కనీస జ్ఞానం లేదు : హరీశ్‌రావు

**హైదరాబాద్(జనంసాక్షి):** కాళేశ్వరంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరిమీద ఒకరు తూటాలు పేల్చుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మరోసారి కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి ఎక్స్ వేదికగా స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై సెటైరికల్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రాజెక్టులపై కనీస జ్ఞానం లేదని విమర్శించారు. మేడిగడ్డ టు మల్లన్న సాగర్ – మొత్తం ప్రాజెక్ట్ ఖర్చు రూ. 84,000 కోట్లు అయితే.. జస్ట్ తమ్మిడి హెట్టి టు ఎల్లంపల్లి కి రూ. 35,000 వేల కోట్లట! కాళేశ్వరం పథకంతో 37 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్ళు ఇవ్వాలనేది లక్ష్యం అయితే, ప్రాణహిత– చేవెళ్ల ప్రాజెక్టుతో కేవలం 4.47 లక్షల ఎకరాలకే సాగు నీరట! కాళేశ్వరంలో నీటి వినియోగం 240 అయితే, ప్రాణహిత చేవెళ్లలో 80 మాత్రమేనట కాళేశ్వరం ప్రాజెక్టుతో పోల్చితే మూడో వంతు ఖర్చు చేస్తూ, పదోవంతు ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వరట! 35 వేల కోట్లు ఖర్చు చేసి, కేవలం 4.47 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలనే ఆలోచన అద్భుతం. అమోఘం. కాంగ్రెస్ ప్రభుత్వ ఇంజనీరింగ్ నైపుణ్యానికి ఇది మరో నిదర్శనం. ఇది కదా అసలైన మార్పంటే?' అంటూ మాజీ హరీష్‌రావు ట్వీట్ చేశారు.

# కండువా కప్పితే పార్టీ మారినట్టా?

యూరియా అవసరం. ప్రస్తుతం 2 లక్షల మెట్రిక్ టన్నుల కొరత ఉంది. బీజేపీ, టీఆర్ఎస్ ఈ విషయంలో రాజకీయాలు చేస్తున్నాయని విమర్శిం చారు. నక్స లైట్లు– లొంగిపోవడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పాలసీలు తీసుకొ చ్చాయని చెప్పారు. –టెర్రరిస్టులతో చర్చలు జరపడానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పుడు, నక్సలైట్లతో చర్చలు చెప్పడానికి ఇబ్బంది ఏం టని ప్రశ్నించారు. లోకేష్ నాకు తమ్ముడు లాంటివాడు అని కేటీఆర్ చెప్పారు. మరి తమ్ముడు లోకేష్ తండ్రిని జైల్లో పెట్టినప్పుడు కేటీఆర్ ఎక్కడ ఉన్నాడని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు.హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని రేవంత్‌రెడ్డి తెలిపారు. 2047 నాటికి తెలంగాణ ప్రాధాన్యత రంగాలను వివరించారు. రాష్ట్ర సుస్థిరాభివృద్ధికి ప్రైవేటు– రంగం మద్దతు గురించి తెలిపారు. అభివృద్ధి కోసం 'తెలంగాణ రైజింగ్ 2047' రూపొందించుకున్నట్లు–

చెప్పారు. హైదరాబాద్‌లో కోటి మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారు. నగరంలో ఆర్ఆర్ఆర్ కూడా నిర్మిస్తున్నాం. ప్రస్తుతం 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 150 కిలోమీటర్లకు విస్తరిస్తున్నాం. మెట్రోలో ప్రస్తుతం రోజుకు 5 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. వచ్చే ఐదేళ్లలో ఆ సంఖ్యను 15 లక్షలకు పెంచాలనేదే మా లక్ష్యం. గుజరాత్‌లోని సబర్మతీ తీరంలా మూసీ తీరాన్ని అభివృద్ధి చేస్తాం. దీనికోసం మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. కాలుష్య కారక పరిశ్రమలను హైదరాబాద్ వెలుపలకు తరలిస్తున్నాం. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం అన్నారు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి ఫ్యూచర్‌సిటీని నిర్మిస్తున్నాం. విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీకి కనెక్టివిటీ– ఏర్పాటు– చేస్తాం. హైదరాబాద్–బెంగళూరు మధ్య బుల్లెట్ రైలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ

ఉత్పత్తులను ప్రోత్సహిస్తాం. డ్రగ్స్ కట్టడిలో మా రాష్ట్ర పోలీసులు దేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్నారు. 2034 కల్లా ట్రిలియన్ డాలర్ల, 2047 కల్లా మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది మా లక్ష్యం. దేశ జీడీపీలో 10 శాతం తెలంగాణ నుంచే రావాలనేది మా ధ్యేయం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో న్యూజెర్సీ గవర్నర్ పిలిప్ డి.ముర్ఫీ ఢిల్లీలో శుక్రవారం భేటీ– అయ్యారు. విద్యా, గ్రీన్ ఎనర్జీ, ఎంటర్‌టైన్‌మెంట్, మౌలిక వసతులు , మూసీ రివర్ ఫ్రంట్ తదితర అంశాలపై ముఖ్యమంత్రి... న్యూజెర్సీ గవర్నర్ చర్చించారు. తెలంగాణ విజన్ 2047 సాధనలో తమ ప్రభుత్వం చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి వివరించారు. ఐటీ–, ఫార్మా రంగంలో తెలంగాణ రాష్ట్రం ప్రాధాన్యాన్ని సీఎం తెలియజేశారు. భేటీలో గవర్నర్ సతీమణితో పాటు– న్యూజెర్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మీ పెట్టుబడులకు పూర్తి భద్రత తెలంగాణ



సదస్సు శుక్రవారం జరిగింది. ఈ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి తెలంగాణ విజన్ డాక్యుమెంట్–2047 రూపొందించామని వివరించారు. తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్‌గా విభజించామని వెల్లడించారు. కోర్ అర్బన్ ఏరియాలో కోటి మంది నివసిస్తున్నారని... ఇక్కడ కాలుష్యకారక పరిశ్రమలను నగరం వెలుపలికి తరలిస్తున్నామని తెలిపారు. సెమీ అర్బన్ ఏరియాను తయారీ రంగం జోన్‌గా (మాన్యు ఫాక్చర్) నిర్ణయించామని చెప్పుకొచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి . తెలంగాణ అభివృద్ధికి తగినట్లు 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 150 కిలోమీటర్లు పొడిగించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ప్రస్తుతం అయిదు లక్షల మంది మెట్రోలో పయనిస్తున్నారని.. దానిని

15 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పుకొచ్చారు. సబర్మతీ తీరంలా మూసీని మారుస్తామని.. అందుకు మూసీ పునరుజ్జీవంపై దృష్టి సారించామని తెలిపారు. 2027 నాటికి హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలే ఎక్కువగా ఉండనున్నాయని.. అందుకే ఈవీలకు రాయితీలు ప్రకటించామని పేర్కొన్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. 'రాష్ట్ర అవసరాలకు తగినట్లు రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం చేస్తున్నాం. భవిష్యత్ అవసరాలకు తగినట్లు భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. విమానా శ్రయం నుంచి భారత్ ఫ్యూచర్ సిటీ అనుసంధానిస్తాం. తెలంగాణలో సేంద్రియ పంటలు పండుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా డ్రగ్స్ సమస్య ఉంది.. మేం తెలంగాణలో డ్రగ్స్‌ను కంట్రోల్ చేశాం. డ్రగ్స్ నిర్మూలనలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. జ్ఞానంతో పాటు నైపుణ్యం అవసరం. యువతలో నైపుణ్యాలు పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. 'మహాత్మా గాంధీ యంగ్ ఇండియా స్ఫూర్తిని అనుసరిస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో చదువుకున్న వాళ్లకు ఉద్యోగాలు వస్తాయి. స్పోర్ట్స్‌లో దక్షిణ కొరియా వంటి చిన్న దేశాలకు వచ్చే మెడల్స్ చూస్తే ఆశ్చర్యం కలుగుతోంది. ఒలింపిక్స్‌లో పతకాల సాధనే లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. తెలంగాణకు భూపరివేష్టిత రాష్ట్రం (ల్యాండ్ లక్డ్) కావడంతో ఓడ రేవు లేదు. మచిలీపట్నం ఓడ రేవు అనుసంధానానికి ఫ్యూచర్ సిటీ నుంచి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే.. దానికి

సమాంతరంగా రైల్వే లైన్ మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. 2025, డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ విజన్ డాక్యుమెంట్ విడుదల చేస్తాం. బల్క్ డ్రగ్స్ ఉత్పత్తిలో 40 శాతం తెలంగాణనే చేస్తోంది. వ్యాక్సిన్ల తయారీలో హైదరాబద్ ముందు వరుసలో ఉంది' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్–బెంగళూరు మధ్య బుల్లెట్ రైలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తాం. డ్రగ్స్ కట్టడిలో మా రాష్ట్ర పోలీసులు దేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్నారు. 2034 కల్లా ట్రిలియన్ డాలర్ల, 2047 కల్లా మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది మా లక్ష్యం. దేశ జీడీపీలో 10 శాతం తెలంగాణ నుంచే రావాలనేది మా ధ్యేయం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు పెట్టుబడులే లక్ష్యంగా సీఎం ఢిల్లీ పర్యటన : పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం ఢిల్లీలో పలు కీలక సమావేశాల్లో పాల్గొంటున్నారు. ఇందుకోసం గురువారం సాయంత్రమే ఆయన ఢిల్లీకి చేరుకున్నారు. పలువురు దిగ్గజ పారిశ్రామికవేత్తలతో సీఎం వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. అమెజాన్, కార్ల్స్‌బర్గ్, ఉబెర్, గోద్రెజ్ వంటి బహుళ జాతి సంస్థల ప్రతినిధులతో రాష్ట్రంలో పెట్టుబడులపై చర్చించనున్నారు. అనంతరం వరల్డ్ ఎకనామిక్ ఫోరం అధ్యక్షుడు, సీఈఓ బోర్గే బ్రెండేతో ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి ముఖాముఖి సమావేశంలో పాల్గొంటారు. రాష్ట్ర ఆర్థిక, వాణిజ్య అవకాశాలను అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించేందుకు ఈ సమావేశాలు దోహదపడతాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

## కిషన్‌రెడ్డికి కేటీఆర్‌కు అవినాభావ సంబంధం

పని చేయాలి. కేంద్ర ప్రభుత్వం ఎల్ అండ్ టితో ఒప్పందం కుదుర్చుకోవాలని చెబుతోంది. ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం బయటకు పోతుందని ఎక్కడ చెప్పలేదని రేవంత్ రెడ్డి అన్నారు. డ్రగ్స్ నియంత్రణకు తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి డ్రగ్స్‌ను కంట్రోల్ చేస్తున్నాం. మా ఈగల్ టీం గోవా వెళ్లి డ్రగ్స్‌తో సంబంధం ఉన్నవారిని పట్టుకుంది. హైదరాబాద్‌లో దొరికిన డ్రగ్స్ తయారీ కంపెనీ గత ప్రభుత్వంలోనే ఏర్పడింది. కేటీఆర్ బామ్మర్ది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్‌తో దొరికారని ఆరోపించారు. 2014–19 మధ్య టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క మహిళా మంత్రి కూడా లేరని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, చట్టసభల్లో, లోకల్ బాడీ ఎన్నికల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. కేసీఆర్, కేటీ–ఆర్, హరీష్ రావు, సంతోష్ రావు కలిసి ఒక ఆడపిల్ల (కవిత)పై దాడి చేయాలని చూస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇది వారి కుటుంబ సమస్య అని, దీనికి తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. నేను ఎక్కడా కవితకు సపోర్ట్ చేయడం లేదు. ఇది వారి ఇంటి సమస్య. ఆస్తి తగాదాల వల్ల వారి కుటుంబ సమస్యలు బజారున పడ్డాయి. ప్రజలు కేసీఆర్ కుటుంబాన్ని తిరస్కరించారు. ఆ నలుగురిని తెలంగాణ ప్రజలు బహిష్కరించారని రేవంత్ రెడ్డి అన్నారు.

## రష్యాలో భారీ భూకంపం..

### సునామీ హెచ్చరికలు జారీ

**మాస్కో,(జనంసాక్షి):**రష్యాలో భారీ భూకంపం సంభవించింది. భవనాలు తీవ్రంగా ఊగిపో యాయి. ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. రిక్టర్‌స్కేల్‌పై భూకంపం తీవ్రత 7.8గా నమోదు అయింది. దీంతో యూఎస్ జాతీయ ఆరోగ్య సర్వీస్ విభాగం సునామీ హెచ్చరికలు జారీ చేసింది. ప్రాణ, ఆస్తి నష్టంపై స్పష్టత రావాల్సి ఉంది.పెట్రోపావ్లోవ్స్–కామ్చాట్స్కీ రీజియన్‌లో గురువారం అర్ధరాత్రి దాటాక ప్రకంపనలు సంభవించాయి. భూకంపం కేంద్రం 10 కి.మీ దూరంలో ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. అనంతరం స్వల్ప వ్యవధిలో మరో ఐదుసార్లు స్వల్ప ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. రష్యాలో తరచూ భూకంపాలు సంభవించడానికి ప్రధాన కారణం–అది పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్ లో భాగంగా ఉండటం. ఇది భూమి మీద అత్యంత చురుకైన భూకంప, అగ్నిపర్వత ప్రాంతం. ప్రధానంగా కమ్చట్కా ద్వీపకల్పం ప్రాంతం పసిఫిక్ ప్లేట్–యూరేషియన్ ప్లేట్ మధ్య ఉంది. ఇవి ఒకదానిని మరొకటి గుద్దుతూ కదలడం వల్ల భూకంపాలు ఏర్పడతాయి.ఇదిలా ఉంటే.. ఇటు ఇండోనేషియాలోనూ 6.1 తీవ్రతతో భూకంపం సంభవించింది. సెంట్రల్ పపువా ప్రావిన్స్‌లో శుక్రవారం వేకువ జాము సమయంలో ప్రకంపనలు వచ్చినట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. 28 కి.మీ దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు వెల్లడించింది.


తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

నెం.జి2/1185/2025 తేది: 08-09-2025
గెజిట్ నెం.136/2025

భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము

**ఫారం - 6**
**ప్రాథమిక ప్రకటన**

నాగర్‌కర్నూల్ జిల్లా కోడేర్ మండలములోని రాజాపూర్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.0.26 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్- 8 (ఎంఎల్-13) నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 0.26 గుం॥ భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్- 8 (ఎంఎల్-13) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్
గ్రామము:రాజాపూర్ మండలం:కోడేర్ జిల్లా:నాగర్‌కర్నూల్

| క్ర స. | సర్వే నెం. / ఎస్‌డి నెం. | పట్టా/ ఇనాం etc., | భూ వర్గీ కరణ మెట్ట/ ఆరు తడి/ తరి | భూ సేకర ణకు ప్రతి పాదిం చిన విస్తీర్ణం ఎ. గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏదైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణ ములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 8 | పట్టా | మెట్ట | 0.26 | చికిరాల పట్టాభి తండ్రి హన్మంతు (0.03) గొల్ల జానయ్య తండ్రి కృష్ణయ్య (0.20) చెర్రుపల్లి ఆనందమ్మ భర్త సాయిరెడ్డి (0.03) చీమర్ల ప్రనుష భర్త ప్రభాకర్‌రెడ్డి కదారి శివ తండ్రి పాపయ్య కలరు సాయిరామ్ తండ్రి పప్పయ్య కదారి నాగరాజు తండ్రి నారాయణ చీమర్ల జయరెడ్డి తండ్రి బక్కారెడ్డి గొల్ల కాటమోని నాగమ్మ భర్త చంద్రయ్య కదారి యల్లమ్మ భర్త బాలయ్య కాటమోని నాగమ్మ భర్త శేషయ్య గడ్డిగొప్పుల భాగ్యమ్మ భర్త ధర్మయ్య గడ్డిగొప్పుల రేణుక భర్త పరుషరాములు చీమర్ల రమేష్‌రెడ్డి తండ్రి నాగిరెడ్డి కాటమోని దేవమ్మ భర్త కుర్మయ్య | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| | మొత్తము | | | 0.26 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు, ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్. ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినముల లోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం.51, తేది: 25.07.2017 ద్వారా భూసేకరణ, నష్టపరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013లోని అధ్యాయము-II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/- సం/- సం/-
స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూ.సే), యూనిట్-1, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ | అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్ | జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్

DIPR RO.No.627/LA/PP/Advt/Pub/2025-26


## మోదీ ట్రంప్ భేటి అయ్యే అవకాశం

అందుకు ఆయన అంగీకరించినట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. రష్యా నుంచి అధిక స్థాయిలో చమురు కొనుగోలు కారణాన్ని చూపుతూ ట్రంప్ భారత్‌పై టారిఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సుకు ఇటీవల హాజరైన ప్రధాని మోదీ అక్కడ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ద్వైపాక్షిక భేటీలు నిర్వహించారు. ఈ భేటీ అనంతరం చైనా చీకటి వలయంలో భారత్ చిక్కుకున్నట్లు ట్రంప్ విమర్శలు గుప్పించారు. అనంతరం కొన్ని గంటల్లోనే తన స్వరం మార్చారు. భారత్, అమెరికా మధ్య బంధం చాలా ప్రత్యేకమైందని పేర్కొన్నారు. దాని గురించి ఆందోళన చెందనక్కర్లేదని తెలిపారు. ప్రధాని మోదీ (%ూవీ వీశీఎa%)ని ప్రశంసలతో ముంచెత్తారు. ప్రధాని మోదీ సన్నిహిత స్నేహితుడే అయినా రష్యా నుంచి చమురు కొనడం వల్ల అధిక సుంకాలను విధించాల్సి వచ్చిందని స్పష్టంచేశారు.

## ఆల్మట్టీ.. తెలంగాణ నోట మట్టి..

ఈ కుట్రపై ముఖ్యమంత్రి రేవంత్ తో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జాతీయ పార్టీకి జాతీయ విధానం ఉండాలి. కర్ణాటక రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని, ఇక్కడి రైతులను బలిస్తారా? అని ప్రశ్నించారు. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రను వెంటనే అడ్డుకోకపోతే రైతులతో కలిసి మహెూద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు.

## ఎత్తు పెంచనివ్వం

తిప్పుతూ ట్రోల్ చేస్తుంటారని ఆయన చెప్పారు. ఇది ఒక రకంగా తనకు మేలు కలుగుతున్నదన్నారు. నీటి పారుదల విషయంలో బిఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. బనకచర్లపై కొన్ని రోజులు డ్రామా చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం తప్పు చేస్తున్నదంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీష్ రావు ఏకపాత్రాభినయం చేశారని ఆయన విమర్శించారు. పోతిరెడ్డి పాడుకు గండి కొట్టడానికి సహకరించింది బిఆర్ఎస్సేనని ఆయన విమర్శించారు. కృష్ణా నీటిని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తరలించుకుపోతుంటే పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న బిఆర్ఎస్ నేత కె. చంద్రశేఖర్ రావు ఎందుకు మౌనంగా ఉన్నారని ఎంపి చామల ప్రశ్నించారు.

## రాజకీయ పార్టీలపై ఈసీ కొరడా

### 474 పార్టీల గుర్తింపు రద్దు

న్యూఢిల్లీ(జనంసాక్షి):చట్టబద్ధమైన నిబంధనలను ఉల్లంఘించే రాజకీయ పార్టీలపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కఠిన చర్యలు చేపడుతోంది. తాజాగా గుర్తింపు పొందని 474 రాజకీయ పార్టీలను ఈసీ జాబితా నుంచి తొలగించింది. 2019 నుంచి ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనూ బరిలోకి దిగని రాజకీయ పార్టీలపై ఈసీ వేటు వేసింది.పేరుకు పార్టీలు పెట్టినప్పటికీ వీటికి భౌతికంగా ఎలాంటి కార్యలయాలు లేవని వెల్లడించింది. ఇటీవలే 334 పార్టీలను రద్దు చేసిన కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పుడు మరో రౌండ్‌లో 474 పార్టీలను గుర్తించి వేటు వేసింది. గత రెండు నెలల వ్యవధిలో 808 రాజకీయ పార్టీలను ఈసీ రద్దు చేసింది. ఇప్పటి వరకు 2,520 గుర్తింపు లేని నమోదిత రాజకీయ పార్టీలు ఉండగా, తాజా తొలగింపుతో ఆ సంఖ్య 2,046కు చేరుకుంది. దేశంలో ప్రస్తుతం ఆరు జాతీయ పార్టీలు, 67 ప్రాంతీయ రాజకీయ పార్టీలు ఉన్నట్లు ఈసీ తెలిపింది.



# అభయ్ లేఖ మావోయిస్టు పార్టీ నిర్ణయం కాదు

ఆందోళనలూ చేపట్టినప్పటికీ, బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఫాసిస్టు భావజాలంతో రాజ్యాంగ వ్యతిరేకంగా, చట్ట వ్యతిరేకంగా నిర్మూలన కార్యక్రమాన్ని కొనసాగిస్తోందని తెలిపారు. ఈ క్రమంలో దాడులు తీవ్రంగా కొనసాగి, మే 21న పార్టీ ప్రధాన కార్యదర్శి ఉన్న టీమ్ మీద దాడి జరిగిందని, ప్రధాన కార్యదర్శితో సహా 28 మంది కామ్రేడ్స్ అమరులయ్యారని తెలిపారు. 'జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్‌లలో ఘటనలలో కేంద్ర కమిటీ సభ్యులు ఉదయ్ అలియాస్ గాజర్ల రవి, మోడెమ్ బాలకృష్ణ, పర్వేశ్ సోరెన్ (జార్ఖండ్) అమరులయ్యారు. రాష్ట్ర కమిటీ సభ్యులు గౌతం, భాస్కర్, అరుణ, జగన్ అలియాస్ పండన్న, పండు అలియాస్ చంద్రహాస్ మొదలగువారు అమరులయ్యారు. ఇంతా మరికొద్ది మంది జిల్లా కమిటీ ఏరియా కమిటీ సభ్యులు కూడా అమరులయ్యారు. ఈ పరిస్థితోల్లో కొంత మంది రాష్ట్ర కమిటీ సభులు, క్రింది స్థాయిల కమిటీ సభ్యులు అనారోగ్య సమస్యల రీత్యా పార్టీ అనుమతితో సరెండర్ అయ్యారు' అని ప్రకటనలో వివరించారు.

**సరిగ్గా ఆలోచించేవాళ్లు ఇలా చేయరు**

'బీజేపీ ప్రభుత్వం హత్యాకాండను కొనసాగిస్తున్న తరుణంలో నెల రోజుల సమయం కావాలని అడగటం అనాలోచిత చర్య. కేంద్ర కమిటీ సభ్యుడైన కామ్రేడ్ సోనూ సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నామని ఎక్కడెక్కడో సుదీర్ఘంగా ఉన్న పార్టీ నాయకులతో, కార్యకర్తలతో అభిప్రాయాలు తెలుసుకోవడానికి నెల రోజుల వ్యవధి కావాలని, పార్టీ కమిటీ సభ్యులు తమ అభిప్రాయాలను తాను ఇచ్చిన ఈమెయిల్ అడ్రెస్‌కు పంపాలని కోరుతూ ప్రకటన ఇచ్చాడు. ఈ విధంగా ప్రకటించడం ఏ పద్ధతి అనాలో అర్థం కావటం లేదు. ఉద్యమాన్ని విడిచి ముఖ్యధారలో కలసి లీగల్‌గా పనిచేయదలుచు కున్నప్పుడు పార్టీ కమిటీలో చర్చించి అనుమతి పొందవచ్చు. తన అభిప్రాయాన్ని పార్టీ ఛానల్‌లో పంపించి ఉంటే తన ప్రశ్నకు జవాబులు దొరికేవి. అది చేయక పోగా ఈ విధంగా ఇటువంటి కీలక విషయాన్ని బహిరంగంగా ప్రకటించడం ద్వారా పార్టీ శ్రేణుల్లోనూ, విప్లవ శిబిరంలోనూ గందరగోళం తలెత్తుంది. తాను అనుసరించిన పద్ధతి ఉద్యమానికి ఉపయోగపడకపోగా నష్టం చేస్తుంది. నేడు దేశంలోని ఏ పార్టీ అయినా ఇటువంటి నిర్ణయాలను ఇంటర్నెట్ ద్వారా బహిరంగ చర్చకు పెట్టి పరిష్కరించాలని ఎవరు అలా చేయరు. ఇటువంటిది రహస్య పార్టీ, కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాలకు కట్టుబడిన పార్టీ, తీవ్రమైన దమనకాండ అమలు జరుగుతున్న ఈ పరిస్థితుల్లో సరిగ్గా ఆలోచించేవాళ్లు ఇలా చేయరు. నేడు పార్టీలో పైస్థాయి నుండి కింది వరకు ఎదుర్కొంటున్న సమస్య మీద అందరూ తీవ్రంగానే ఆలోచిస్తున్నారు. అనవసరంగా నష్టపోవాలని ఎవరు అనుకోవటం లేదు. కాబట్టి ఈ సమస్యకు పరిష్కారం ఏ విధంగా బహిరంగా ప్రకటనలతో అయ్యేది కాదు. ఒక భయంకరమైన దమనకాండలో ఇటువంటి నష్టాలు జరుగుతున్నాయని అర్థం చేసుకోవాలి. ఈ సమస్యకు ఇప్పటికీ ఇప్పుడే పరిష్కారం దొరకకపోవచ్చు. 2024లో పొలిట్ బ్యూరో విడుదల చేసిన సర్క్యులర్‌ను అమలు జరపటమే తక్షణ కర్తవ్యం' అని జగన్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

## మైనారిటీల సంక్షేమం కోసం రెండు
# కొత్త పథకాలు

ప్రారంభించారు. ఈ పథకాలు మైనారిటీ వర్గాల్లోని వితంతువులు, విడాకులు పొందిన మహిళలు, అనాథలు, అవివాహిత మహిళలు, ఫకీర్, దూదేకుల వంటి వర్గాలకు సహాయం అందిస్తాయి.

**ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన**

ఈ పథకం కింద, వితంతువులు, విడాకులు పొందిన మహిళలు, అనాథలు, అవివాహిత మహిళలకు రూ. 50,000 సహాయం అందిస్తూ, వారు చిన్న వ్యాపారాలు ప్రారంభించడానికి, స్వయం ఉపాధి కల్పించుకోడానికి సహాయపడుతుంది.

**రేవంత్ అన్న కా సహారా..:**ఈ పథకం కింద, ఫకీర్, దూదేకుల వర్గాలకు రూ. 1 లక్ష సహాయం అందిస్తారు. వాళ్లు మోపెడ్స్ (ద్విచక్ర వాహనాలు) కొనుగోలుకు సాయం అందిస్తారు. ఫలితం గా వారు తమ జీవనోపాధిని మెరుగుపర్చుకోవడానికి ఈ పథకం సహాయపడుతుంది. ఈ పథకాలకు రూ. 30 కోట్లు నిధులు కేటాయించారు. రిజిస్ట్రేషన్ సెప్టెంబర్ 19, 2025 నుంచి అక్టోబర్ 6, 2025 వరకు జరుగుతుంది. ఆసక్తి ఉన్నవారు వెబ్‌సైట్ ద్వారా అప్లై చేయవచ్చు. ఈ పథకాల ప్రారంభోత్సవంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, 'మా ప్రభుత్వం మైనారిటీ వర్గాల్లోని అందరికి సమగ్ర సంక్షేమాన్ని అందించడానికి కట్టుబడి ఉంది. ఈ పథకాలు వారి జీవితాల్లో మార్పును తీసుకొస్తాయి' అని పేర్కొన్నారు.

## రష్యాపై ఆంక్షలకు యూకే అంగీకరించింది: ట్రంప్

న్యూయార్క్(జనంసాక్షి):రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుండటంపై అమె రికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గుర్రుగా ఉన్న సంగతి తెలిసిందే.ఆ చమురు కొనుగోలు చేస్తున్న దేశాలే లక్ష్యంగా ఇటీవల పలు చర్యలు తీసుకున్నారు. ఈక్రమంలో ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పేందుకు రష్యాపై ఆంక్షలు విధించేందుకు యూకే ప్రధాని కీర్ స్టార్మర్ అంగీకరించారని తాజాగా ట్రంప్ పేర్కొన్నారు. యూకే పర్యటనను ముగించుకున్న ట్రంప్ తిరిగి యూఎస్‌కు వెళ్తుండగా ఎయిర్‌ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడారు. యుద్ధం ముగింపు తాను అనుకున్న దానికంటే కష్టంగా ఉందని ట్రంప్ పేర్కొన్నారు. స్టార్మర్‌తో జరిగిన చర్చల్లో ఉక్రెయిన్ అంశం కూడా వచ్చిందని తెలిపారు. 'ఈయూ, నాటో దేశాలు మాస్కో నుంచి చమురు కొనుగోలు చేయడం గురించి నేను లేవనెత్తాను. దీంతో స్టార్మర్ కొంచెం ఇబ్బందిపడ్డారు. ఆ తర్వాత అది మంచి విషయం కాదని అతడు కూడా అంగీకరించాడు. ఈ విషయంపై నేను స్టార్మర్‌ను అభినందిస్తున్నా' అని ట్రంప్ తెలిపారు. ఈసందర్భంగా రష్యా నుంచి చమురు దిగుమతులు నిలిపివేయడంతో సహా ఆ దేశంపై ఆంక్షలు విధించేందుకు స్టార్మర్ అంగీకరించినట్లు ట్రంప్ వెల్లడించారు. ఇదిలా ఉంటే.. రష్యాతో చమురు, ఆయుధ కొనుగోళ్ల అంశంతో భారత్‌పై ట్రంప్ సుంకాలు విధించారు.

## భారత్‌కు అల్టిమేటమా?..

- అది ఏమాత్రం పనిచేయదు
- ఎన్ని బెదిరింపులకు గురిచేసినా భారత్ తలవంచబోదు: రష్యా

**మాస్కో,(జనంసాక్షి):**టారిఫ్‌ల బెదిరింపులతో భారత్‌ను తమ దారికి తెచ్చుకునేందుకు అమెరి కా తీవ్రంగా ప్రయత్నిస్తోందా?.. అయితే అది ఎట్టి పరిస్థితుల్లో జరిగే పని కాదని..అలాంటి అల్టిమేటంలు ఎన్ని ఇచ్చినా భారత్ తలవంచబోదని రష్యా విదేశాంగ మంత్రి సెర్గే లావ్రోవ్ అభిప్రాయపడ్డారు. భారత్, చైనాలు ప్రాచీన నాగరికతలు ఉన్న దేశాలని, అలాంటి దేశాలపై అమెరికా విధిస్తున్న టారిఫ్‌లు, ఒత్తిడులు ఏమాత్రం పని చెయ్యబోవని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ అంటున్నారు. రష్యా నుంచి ఇంధనం కొనుగోలు చేయడం ఆపాలని చేస్తున్న ఒత్తిళ్లు.. ఆ దేశాలను అమెరికాకు మరింత దూరం చేస్తాయే తప్ప ప్రయోజనం ఉండబోదని 'ది గ్రేట్ గేమ్' అనే టీవీ కార్యక్రమంలో లావ్రోవ్ వ్యాఖ్యానించారు.రష్యా నుంచి చమురు, ఆయుధాల కొనుగోలు ద్వారా.. ఉక్రెయిన్‌పై యుద్ధానికి భారత్ పరోక్షంగా ఫండింగ్ చేస్తోందని అమెరికా ఆరోపిస్తూ వస్తోంది. ఈ క్రమంలోనే 25 శాతం పెనాల్టీ సుంకాలను ట్రంప్ విధించారు(మొత్తం 50 శాతం). రష్యాతో వాణిజ్యం ఆపకపోతే మరిన్ని ఆంక్షలు తప్పవంటూ హెచ్చరిస్తున్నారు. అయితే భారత్ ఈ ఆరోపణలను ఖండిస్తూ వస్తోంది. ఈ పరిణామాలపై సెర్గీ స్పందించారు."నాకు నచ్చునిది వెంటనే ఆపండి. లేకుంటే మరిన్ని సుంకాలు విధిస్తా" అనే భాష ఆ దేశాలపై ప్రయోగించడం ఏమాత్రం సరికాదు. అలాంటి బెదిరింపులు ప్రాచీన నాగరికత ఉన్న ఆ దేశాలపై పని చేయవు కూడా అని అన్నారాయన.



## ముంపు బాధల నుంచి శాశ్వత విముక్తి కల్పిస్తాం

- షేక్ పేట డివిజన్‌లోని విరాట్ నగర్, మినీ బృందావనం, హకీమ్ కాలనీ ప్రజలకు మంత్రి, మేయర్ హామీ
- శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** షేక్‌పేట్ డివిజన్ లోని లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు వరద ముంపు బాధల నుంచి శాశ్వత విముక్తి కల్పిస్తామని రాష్ట్ర కార్మిక, ఉపాధి, భూగర్భ గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి , మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. శుక్రవారం సాయంత్రం షేక్‌పేట్ డివిజన్ విరాట్ నగర్, మినీ బృందావనం, హకీమ్ కాలనీలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపుకు గురైన ప్రభావిత ప్రాంతాలను మంత్రి , మేయర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. బాధిత ప్రజలతో మాట్లాడారు. త్వరలోనే శాశ్వత పరిష్కారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి, మేయర్ మాట్లాడుతూ.... ప్రజలు ధైర్యంగా ఉండాలని ముంపు బాధిత ప్రజలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. శాశ్వత పరిష్కారం కోసం త్వరగా ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి, మేయర్ అధికారులకి ఆదేశించారు.

# ఇందిరా మహిళా శక్తితో పేదరిక నిర్మూలన

- మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే పేదరికం అంతం అవుతుంది
- హైటెక్ సిటీలో ఇందిరా మహిళా శక్తి బజార్ సలహాలోనే హైదరాబాదులో మరిన్ని స్థలాలను మహిళా సంఘాలకు కేటాయిస్తాం
- సారస్ మేళా ప్రారంభోత్సవంలో మంత్రి సీతక్క



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరికాన్ని నిర్మూలిస్తాం, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే పేదరికం అంతం అవుతుంది అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. హైటెక్ సిటీలోని ఇందిరా మహిళా శక్తి బజార్‌లో సరస్ మేళాను పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి ప్రాంగణాన్ని ఆరంభించిన మంత్రి సీతక్క వెంట స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, బాలల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, మహిళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభ, వ్యవసాయ కమిషన్ సభ్యురాలు భవాని రెడ్డి, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, అదనపు సీఈవో కాత్యాయిని, స్త్రీనిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి, వీ–హబ్ సీఈవో సీతా పల్లచోళ తదితరులు పాల్గొన్నారు. సాంప్రదాయ కళాకారులు ఘన స్వాగతం పలకగా, డప్పుల చప్పుళ్లతో మారుమోగిన ఇందిరా మహిళా శక్తి ప్రాంగణంలో తెలంగాణ చరిత్ర, పోరాటాలకు చెందిన కళారూపాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రి సీతక్క స్వయంగా స్టాల్స్‌ను సందర్శించి మహిళలతో మాట్లాడి ఉత్పత్తులను కొనుగోలు చేశారు. సరస్ మేళా ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ మంత్రి సీతక్క హైటెక్ సిటీ వంటి విలువైన ప్రదేశాన్ని గ్రామీణ మహిళల చేతివృత్తులు, ఉత్పత్తుల ప్రదర్శన కోసం కేటాయించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు భాగస్వామ్యం కల్పించడం తమ సంకల్పమని చెప్పారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. ప్రతి మహిళను కోటీశ్వరురాలిని చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, ఇప్పటివరకు బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు రూ. 27 వేల కోట్ల రుణాలను సమకూర్చినట్లు వెల్లడించారు. మహిళలు బ్యాంకుల నుంచి తాము తీసుకున్న రుణాలను 98 శాతం రీపేమెంట్ చేస్తున్నారని, అందువల్ల బ్యాంకులు మరింత ఉత్సాహంగా సహకరిస్తున్నాయని మంత్రి తెలిపారు. చిరు వ్యాపారాలతో ప్రారంభమైన మహిళా శక్తి ఇప్పుడు పెద్ద వ్యాపారాల్లో అడుగుపెడుతోందని, నారాయణపేటలో మహిళా సమాఖ్య విజయవంతంగా పెట్రోల్ బంకును నడుపుతోందని, ఆరు నెలల్లో రూ. 13.7 లక్షల ఆదాయం సంపాదించిందని పేర్కొన్నారు. సోలార్ పవర్ ప్రాజెక్టులు, పలు వ్యాపారాలను మహిళా సంఘాలకు అప్పగిస్తున్నామని, మహిళలు సంతోషంగా ఉంటే కుటుంబం, సమాజం సంతోషంగా ఉంటుందని అన్నారు. మహిళలకు అవకాశాలు కల్పిస్తే వారు ఆకాశాన్ని చీల్చి అంతరిక్షంలోకి వెళ్ళగలరని నిరూపించారని గుర్తుచేసిన మంత్రి, మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని హామీ ఇచ్చారు. బ్యాంక్స్ రుణాల ద్వారా వడ్డీ వ్యాపారుల దోపిడీని అడ్డుకున్నామని, మహిళా సంఘాలు క్రమశిక్షణ, నమ్మకానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని చెప్పారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన లక్ష్యమని, హైటెక్ సిటీ ప్రాంగణంలో విజయవంతమైన ఈ ప్రయత్నం తరహాలోనే హైదరాబాద్‌లో మరికొన్ని ప్రదేశాలను కూడా మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు కేటాయిస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు కోటీశ్వరులుగా ఎదగాలని పిలుపునిచ్చిన మంత్రి సీతక్క, ఈ సందర్భంగా మహిళా సంఘాలకు లోన్లు సులభంగా అందజేస్తున్న పలువురు బ్యాంకర్లను సన్మానించారు. ఈనెల 29 వరకు సరస్ మేళా కొనసాగనుంది. ఈ మేళాలో తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన గ్రామీణ మహిళ స్వయం సహాయక సంఘాల చేతి వృత్తులు, వంటకాలు, సహజ సిద్ధమైన వస్తువులు లభించనున్నాయి.

## న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి

- టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి డిమాండ్



**హైదరాబాద్ (జనంసాక్షి) :** న్యాయం కోసం కేసులను వాదించే న్యాయవాదులకు రక్షణ కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను అమలులోకి తీసుకురావాలని టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ కోర్టుకు చెందిన న్యాయవాది బీసం సాయి కుమార్ పై, నాంపల్లి క్రిమినల్ కోర్ట్ బార్ అసోసియేషన్ కు చెందిన న్యాయవాది హనుమాన్ నాయక్ లపై దాడి చేయడం హేయమైన చర్య అని ఖండించారు. న్యాయవాదులపై జరిగిన దాడులకు నిరసనగా 19వతేది శుక్రవారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు తమ కోర్టు విధులను బహిష్కరించి నిరసనను వ్యక్తపరిచినట్లు తెలిపారు. న్యాయవాదులపై దాడులకు పాల్పడిన నిందితులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని శేర్ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. న్యాయమూర్తులపై, న్యాయవాదులపై ఇటీవల దేశవ్యాప్తంగా జరుగుతున్న దాడులు, హత్య ఉదంతాల నేపథ్యంలో న్యాయవాదుల భద్రత కోసం తక్షణమే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను వెంటనే అమలులోకి తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

## అటవీ హక్కు పత్రాలు ఇప్పించండి

- మంత్రి సీతక్కను కలిసిన మంచిర్యాల జిల్లా ఆదివాసులు



**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** దండేపల్లి మండలం కొత్త మామిడిపల్లి గ్రామ పరిధిలో గల దమ్మనపేట. మామిడిగూడ ఆదివాసులు అటవీశాఖ అధికారులు పెడుతున్న ఇబ్బందులను గురించి మంత్రి సీతక్క కు వివరించారు. శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రి సీతక్కను కలిసి వినతిపత్రం అందజేశారు. మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలం కొత్త మామిడిపల్లి గ్రామ పరిధిలో గల దమ్మనపేట మామిడిగూడ ఆదివాసులు లింగాపూర్ అటవీ ప్రాంతంలో గత ఇరవై ఏళ్లుగా మా తల్లిదండ్రులు పోడు వ్యవసాయం చేస్తూ జీవన సాగిస్తుండగా అప్పుడప్పుడు అటవీ శాఖా అధికారులు మేము వేసిన పంటలను నాశనం చేస్తూ ఇబ్బందులకు గురిచేశారు మా ఆదివాసీలపై కేసులు నమోదు చేశారు ఎనభై కుటుంబాలు పోడు వ్యవసాయం చేస్తూ పొట్టగడుపుతున్నాం. ప్రస్తుతం పంట వేశామని అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ మాపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని విన్నవించారు మా జీవనోపాధికై అటవీ హక్కుల పత్రాలు ఇప్పించి మమ్ములను ఆదుకోవాలని కోరారు

### కడియంకు వ్యతిరేకంగా పోస్టర్లు

**రఘునాథపల్లి, సెప్టెంబరు19 (జనంసాక్షి) :** వరంగల్ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రంలో బీ ఆర్ ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వాల్ పోస్టర్లు అంటించారు. ఈ పోస్టర్లలో కడియం నీ రాజీనామా ఎప్పుడు..? అంటూ కడియం శ్రీహరిపై విమర్శలు చేశారు. బీ ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల చెమట కష్టం వల్ల ఎమ్మెల్యే పదవి దక్కిందని, వెంటనే ఆ పదవికి రాజీనామా చేసి, తరువాత ఏ పార్టీ నుంచైనా పోటీ చేసుకోవాలని పోస్టర్ల ద్వారా బహిరంగంగా డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను విస్మరిస్తూ వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపిస్తూ, ప్రజలు ఇలాంటి రాజకీయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరని స్పష్టం చేశారు. ఈ వాల్ పోస్టర్లతో రఘునాథపల్లి

## రేవంత్ రెడ్డి అరగంట లైబ్రరీలో కూర్చొని చదవగలరా?

- చదువురాని, క్రిమినల్ కేసులున్న వ్యక్తి నేడు హోం మంత్రి
- నోటిఫికేషన్లు విడుదల చేయాలి
- గ్రూప్ 1 పై కోర్టు తీర్పు అమలుచేయాలి
- నిరుద్యోగుల కోసం కొట్లాడుతున్న అశోక్ ని అన్యాయంగా అరెస్టు చేశారు.
- బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్




**హైదరాబాద్ (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దమ్ముంటే చిక్కడపల్లి సెంట్రల్ లైబ్రరీకి వచ్చి కనీసం ఒక అరగంట కదలకుండా కూర్చొని ఏకాగ్రతతో చదవాలని, నిరుద్యోగ యువత సమస్యలు అర్థం చేసుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. నిరుద్యోగుల సమస్యలు తెలుసుకోవడానికి, నోటిఫికేషన్లు ఇవ్వకుండా,జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా,కోర్టు తీర్పును అమలు చేయకుండా గ్రూప్ 1 అభ్యర్థులను మోసం చేయడాన్ని నిరసిస్తూ, ఆర్టిసి క్రాస్ రోడ్డు లోని వట్టికోట ఆళ్వారు స్వామి సెంట్రల్ లైబ్రరీలో,నిరుద్యోగులతో కలిసి గంటన్నర పాటు పుస్తక పఠనం చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ లైబ్రరీకి వెళ్లి చదువుకోవడానికి, నిరుద్యోగుల సమస్యలు తెలుసుకోవడానికి లైబ్రరీకి వస్తే కూడా ఆంక్షలు విధించడం ఏంటని ప్రభుత్వాన్ని విమర్శించారు. గంటన్నర చదవడానికే చాలా ఇబ్బందిపడ్డానని నిరుద్యోగులు 4 ఏళ్ల నుండి చదువుతున్నారని, వారెంత బాధ పడుతున్నారో తెలుసుకోవాలన్నారు. చదువు,నిరుద్యోగుల కష్టం గురించి తెలియాలంటే రేవంత్ రెడ్డి లైబ్రరీకి వచ్చి కనీసం అరగంట ఏకాగ్రతతో చదవాలని సవాల్ చేశారు. చదవకుండా,క్రిమినల్ కేసులున్న వ్యక్తి రాష్ట్ర హోం శాఖ మంత్రిగా ఉంటే పరిస్థితి ఇలాగే ఉంటుందని ఆయన ఎద్దేవా చేశారు. నిరుద్యోగ యువత చాలా కష్టపడి, గత మూడు,నాలుగేండ్లుగా ఉద్యోగ్ల కోసం చదువుతూనే ఉన్నారన్నారు.ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇవ్వడంలో విఫలమైందని,జాబ్ క్యాలెండర్ ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. ఏం మాట్లాడినా రాజకీయాలు చేస్తున్నారని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనడం సరైంది కాదన్నారు. బి ఆర్ఎస్ పార్టీ నిరుద్యోగుల తరపున నిరంతరం కొట్లాడుతుందన్నారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది లేనపుడు పోలీసులు ఎలా అడ్డుకుంటారని ప్రభుత్వాన్ని నిలదీశారు. గ్రూప్ 1 నియామకాల్లో జరిగిన అవకతవకలపై రాష్ట్ర హై కోర్టు తీర్పును అమలు చేయాలన్నారు. కోర్టు 222 పేజీల తీర్పును ఇచ్చిందని, కోర్టు తీర్పులో చివరి 15 పేజీల రిపోర్టు చదివితే నిరుద్యోగ యువత పబ్లిక్ సర్వీస్ కమీషన్ పై ఖచ్చితంగా నమ్మకాన్ని కోల్పోతారన్నారు. పబ్లిక్ సర్వీస్ కమీషన్ కోర్టును సంప్రదించడం అంటే,నిరుద్యోగులను అవమానపరచడమేనన్నారు. 50 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ,ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న అశోక్ ను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి వనస్థలిపురం కు తరలించడం అన్యాయమన్నారు.

## పోలీసులపై కత్తితో దాడి చేసిన వ్యక్తి అరెస్ట్

**నిర్మల్, సెప్టెంబరు19 (జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా కుబీర్‌లో పోలీసులపై కత్తితో దాడికి పాల్పడ్డ నిందితుడిని అరెస్ట్ చేసినట్లు భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ తెలిపారు. శుక్రవారం నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని ఎస్డిపీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిన్న రాత్రి కుబిర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ నారాయణ, హోంగార్డ్ గిరిపై అబ్దుల్ కలీం అనే మహారాష్ట్ర ధర్మబాద్ వ్యక్తి కత్తితో దాడి చేశాడన్నారు. అతన్ని ఇవాళ ఉదయం కుబిర్ శివారులో పట్టుకున్నామన్నారు. కుబీర్ లో అత్తవారింటికి వచ్చిన కలీం వారితో గొడవ పడ్డాడు. అత్తవారి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించగా కలీం నేరుగా స్టేషన్ కు చేరుకొని పోలీసులపై కత్తితో దాడి చేయబోయాడని, అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు అడిషనల్ ఎస్పీ తెలిపారు.

## ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటా

- అభివృద్ధే నా లక్ష్యం : కడియం శ్రీహరి



**హైదరాబాద్, ఆగస్టు19 (జనంసాక్షి) :** ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. అభివృద్ధి చేస్తానని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు తాను మాట ఇచ్చానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్లడించారు. తనను ప్రజలు నమ్మి ఎమ్మెల్యేగా గెలిపించారని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమితో ఈ నియోజకవర్గానికి అన్యాయం జరుగుతుందని తాను భావించానని తెలిపారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌తో కలిసి పని చేస్తేనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని అనుకున్నానని చెప్పారు. దాంతో ఏడాదిన్నరగా కాంగ్రెస్ పార్టీతో కలిసి తాను పని చేస్తున్నానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. దేవాదుల కాల్వలు బాగు చేయాలని సీఎం రేవంత్‌ను కోరానన్నారు. అలాగే స్టేషన్ ఘన్‌పూర్ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి అండగా ఉన్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నిధులు సైతం అందించారని చెప్పారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శుక్రవారం నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వరంగల్‌లో పైవిధంగా స్పందించారు. ఇక బీఆర్ఎస్ నుంచి గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి రాజీనామా చేయాలంటూ నియోజకవర్గం వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించాయి. ఆ క్రమంలో నియోజకవర్గంలోని ఓటర్లు.. కడియం శ్రీహరి రాజీనామా చేయాలంటూ పోస్టు కార్డుల ద్వారా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తున్నారు. మరోవైపు.. నియోజకవర్గంలో ఎక్కడా యూరియా దొరకడం లేదని రైతులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో రాజీనామా చేయాలంటూ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని రైతులు సైతం డిమాండ్ చేస్తున్నారు.

## వేధింపులు తట్టుకోలేక భర్తపై భార్య దాడి

- చికిత్స పొందుతూ మృతి

**హైదరాబాద్, ఆగస్టు 19 (జనంసాక్షి) :** క్షణికావేశంతో భార్యభర్తల మధ్య జరిగిన గొడవలతో దాడులు చేసుకోవడంతో ప్రాణాలు వదులుతున్నారు. ఈనేపథ్యంలో నగరంలోని కోకాపేట్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. భర్తపై భార్య కూరగాయల కత్తితో దాడి చేసి చంపేసింది. బతకుతెరువు కోసం కోసం దంపతులు కృష్ణ జ్యోతి బోరా, భరత్ బోరా అస్సాం నుంచి హైదరాబాద్‌కు వచ్చారు. కొకాపేట్‌లో కార్మికులుగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే కొంతకాలంగా భార్య కృష్ణ జ్యోతిని భర్త వేధింపులకు గురిచేస్తూ ఉన్నాడు. ఇదే క్రమంలో గత అర్ధరాత్రి కూడా చిన్న విషయానికి భార్యాభర్తలు వాగ్వాదానికి దిగారు. చివరకు భర్త వేధింపులు తాళలేక విచక్షణ కోల్పోయిన భార్య.. అతడిపై కత్తితో దాడి చేసింది. దీంతో అతడు అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయాడు. భరత్ కేకలు విన్న స్థానికులు లోపలికి వచ్చి చూడగా భర్త రక్తపుమడుగులో పడి ఉన్నాడు. వెంటనే భరత్‌ను హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా... చికిత్స పొందుతూ మృతిచెందాడు. విషయం తెలిసిన వెంటనే నార్సింగ్ పోలీసులు అక్కడకు చేరుకుని నిందితురాలిని అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

**సూర్యాపేట, ఆగస్టు19 (జనంసాక్షి) :** ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఆత్మహత్యాయత్యానికి పాల్పడిన సంఘటన సూర్యాపేట జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధుసూదన్ అనే వ్యక్తి సూర్యాపేట జిల్లా జనరల్ ఆస్పత్రిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా గత కొన్నేండ్ల పని చేస్తున్నాడు. అయితే వీరికి రేవంత్ సర్కార్ ఐదు నెలల నుంచి జీతాలు చెల్లించడం లేదు. కుటుంబాన్ని పోషించడం భారంగా మారింది. ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందులు తాళలేక మధుసూదన్ పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేశాడు. పరిస్థితి విషమించడంతో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాధితుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తూ, గత 5 నెలలుగా జీతాలు లేవని భిక్షాటన చేస్తూ రోడ్డుపై నిరసన తెలిపారు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు. ఎన్నిసార్లు కలిసి సమస్యలు చెప్పినా తమ ఇబ్బందులు పట్టించుకోవడంలేదని ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికలతో తెలంగాణ భవిష్యత్ ముడిపడి ఉంది

- ఓట్ చోరీ కంటే ఎమ్మెల్యేల చోరి పెద్ద నేరం
- 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు:కేటీఆర్



**హైదరాబాద్(జనంసాక్షి):** వచ్చే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 420 హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి జూబ్లీహిల్స్ జైత్రయాత్రతో ప్రజలు సురుకు పెట్టాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. పొరపాటున మళ్లీ కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపిస్తే సంక్షేమ పథకాలు అమలు కావని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రేపటి తెలంగాణ భవిష్యత్తును జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక డిసైడ్ చేస్తుందన్నారు కేటీఆర్. అరచేతిలో వైకుంఠం చూపించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్‌లో గులాబీ జైత్రయాత్రతోనే సురుకుపెట్టాలన్నారు. పొరపాటున కాంగ్రెస్‌ను గెలిపిస్తే సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిన అవసరం తమకు లేదని ఆ పార్టీ నాయకులు భావిస్తారని చెప్పారు. కారు కావాలో కాంగ్రెస్, బీజేపీ బేకార్ గాల్లు కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. తెలంగాణ రక్షగా, గొంతుగా ఉన్న కేసీఆర్‌ను లేకుండా చేయాలన్నదే బిజెపి, కాంగ్రెస్ ఉమ్మడి లక్ష్యం అన్నారు. బీఆర్ఎస్ పార్టీని ఖతం చేస్తే కాంగ్రెస్‌ను ఈజీగా ఫుట్ బాల్ ఆడుకోవచ్చని బీజేపీ భావిస్తుందన్నారు. రేవంత్ ప్రభుత్వం చేసిన మోసంతో రాష్ట్రంలో ఏ ఒక్క ఆడబిడ్డ సంతోషంగా లేదన్న కేటీఆర్, గీతక్క ,సీతక్క ,సురేఖ అక్క లు మాత్రమే సంతోషంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ బిజెపిల జాయింట్ వెంచర్ రేవంత్ ప్రభుత్వం అని కేటీఆర్ విమర్శించారు. రాహుల్ గాంధీ ఓట్ చోర్ అంటున్న మోడీని, మోసగాడనే అదానీని రేవంత్ వెనుకేసుకొస్తున్నాడని చెప్పారు. రాహుల్ బేకార్ అన్న గుజరాత్ మోడల్ ను ప్రశంసించిన రేవంత్, వేటకుక్క అన్న సిబిఐని కేసీఆర్ మీదకే ప్రయోగించాడని తెలిపారు. దేశంలోని ముస్లింల మనోభావాలకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం చేసిన వక్ఫ్ సవరణలకు వ్యతిరేకంగా రాజ్యసభలో బీఆర్ఎస్ ఓటు వేసిందన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణలను దేశంలో అందరి కంటే ముందు రేవంత్ ప్రభుత్వమే అమలు చేసిందని గుర్తుచేశారు. ఇలా ఎందుకు చేశారో చెప్పాలని ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ మంత్రులు, నేతలను ముస్లీంలు నిలదీయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. చరిత్రలో తొలిసారి ముస్లీం మంత్రి లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని కేటీఆర్ పేర్కొన్నారు.

### ఓట్ చోరీ కంటే ఎమ్మెల్యేల చోరీ పెద్ద నేరం

ఓట్ చోరీపై గొంతు చించుకుంటున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, తెలంగాణలో తమ పార్టీ చేసిన ఎమ్మెల్యేల చోరీపై ఏం సమాధానం చెబుతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారకరామారావు ప్రశ్నించారు. ఓట్ల చోరీ ఒక నేరమైతే, ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలను దొంగిలించడం అంతకంటే పెద్ద నేరమని, అది ప్రజాస్వామ్యాన్ని పట్టపగలు ఖూనీ చేయడమేనని మండిపడ్డారు. బీఆర్ఎస్ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఎమ్మెల్యేలతో వెంటనే రాజీనామా చేయించాలని కేటీఆర్ సవాల్ విసిరారు. అప్పుడే ఆయనకు ఓట్ల చోరీ గురించి మాట్లాడే నైతిక అర్హత ఉంటుందని స్పష్టం చేశారు.ఢిల్లీలో ప్రజాస్వామ్యం గురించి పాఠాలు చెప్పి, గల్లీలో అదే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి వెన్నతో పెట్టిన విద్య అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని దేశమంతా తిరుగుతూ ఈవీఎంల ట్యాంపరింగ్, ఓట్ల దొంగతనం గురించి ఉపన్యాసాలు ఇస్తున్న రాహుల్ గాంధీకి, తెలంగాణలో ఆయన పార్టీ చేస్తున్న ఎమ్మెల్యేల దొంగతనం కనిపించకపోవడం కాంగ్రెస్ పార్టీ డిఎన్‌ఏలో ఉన్న ద్వంద్వ ప్రమాణాలకు , రాహుల్ గాంధీ రెండు నాల్కల ధోరణికి నిదర్శనం అని విమర్శించారు.బీఆర్ఎస్ సిద్ధాంతాలు కేసీఆర్ నాయకత్వాన్ని విశ్వసించి తెలంగాణ ప్రజలు గెలిపించిన పది మంది ఎమ్మెల్యేలను అధికార మదం, డబ్బును ఎరగా చూపించి కాంగ్రెస్ లో చేర్చుకోవడం అనైతికం, సిగ్గుమాలిన చర్య కాదా అని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రజా తీర్పును కాలరాసి కాంగ్రెస్ చేసిన సిగ్గుమాలిన చర్య ఓట్లను దొంగిలించడం కంటే ఘోరమైన నేరం అన్నారు. ఓట్ చోరీ గురించి మాట్లాడే ముందు, తెలంగాణలో కాంగ్రెస్ చేసిన ఎమ్మెల్యేల చోరీపై సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.ప్రజాతీర్పును అపహాస్యం చేసి సంతలో పశువుల్లా తెలంగాణ లో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిన తీరుపై భారత్ జోడో న్యాయ్ యాత్ర చేసిన రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలన్నారు కేటీఆర్. ఫిరాయింపులతో తెలంగాణ ప్రజలకు ఆయన ఏం సందేశం ఇస్తున్నారో చెప్పాలన్నారు. దమ్ము, ధైర్యం ఉంటే, పార్టీ మారిన ఎమ్మెల్యేలందరితో రాజీనామా చేయించి, ఉప ఎన్నికలకు వెళ్లాలని సవాల్ విసిరారు. ఎవరి బలం ఏంటో ప్రజాక్షేత్రంలో తేల్చుకుందామన్నారు. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించకుండా రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు అనిపిస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపు రాజకీయాలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని, సరైన సమయంలో ఆ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని కేటీఆర్ హెచ్చరించారు.

## పులి దాడిలో ముగ్గురు మృతి

### తెలంగాణ సరిహద్దుల్లో ఘటన

**హైదరాబాద్, సెప్టెంబరు19 (జనంసాక్షి) :** తెలంగాణ సరిహద్దుల్లో పులుల దాడులు దడ పుట్టిస్తున్నాయి. మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లాలో జరిగిన ఈ పులుల దాడుల్లో ముగ్గురు మృత్యువాత పడ్డారు. ఒకే రోజు వేర్వేరు చోట్ల ముగ్గురిపై దాడి చేశాయి. మృతుల్లో ఓ మహిళ, ఓ పురుషుడు, ఓ బాలుడు ఉన్నాడు. ఈ మూడు ఘటనలతో చంద్రపూర్ జిల్లాలో జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా బ్రహ్మపురి అటవీ ప్రాంతంలో పులి దాడిలో లాఖపూర్ గ్రామానికి చెందిన సునీల్ రౌత్ (32) అనే పశువుల కాపరి మృతి చెందాడు. గ్రామ సమీపంలో అటవీ ప్రాంతంలో పశువులు మేపడానికి వెళ్లిన సునీల్ పై పొదల్లో దాక్కుని ఉన్న పులి దాడి చేసి చంపేసింది. చిమూర్ తాలూకాలోని మౌజా లావరీ గ్రామానికి చెందిన మహిళ విద్యా కైలాస్ మస్రామ్ (40) తన పొలంలో పనికి వెళ్లినప్పుడు ఆమెపై దాడి చేయడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనతో మౌజా లావరీ గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. సిందేవాహి తాలూకాలోని గడ్బోరి గ్రామంలో గురువారం రాత్రి ప్రశీల్ బాబన్ మంకర్ (9)అనే బాలుడిని ఇంటి ప్రాంగణం నుంచి చిరుత పులి అటవీ ప్రాంతంలోకి లాక్కెళ్లింది. అటవీ ప్రాంతంలో బాలుడి మృత దేహం గుర్తించారు. ఈ ప్రాంతంలో వన్య ప్రాణులతో ముప్పు ఉందని గ్రామస్తులు బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వాడుక భాషను విరివిగా వాడిన మేస్త్రీ తాపీ

తాపీ ధర్మారావు
19.09.1888 – 08.05.1973



తాతాజీ అని పిలిపించుకున్న తాపీ ధర్మారావు హేతువాద భావాలుగల కవి, రచయిత, సంపాదకుడు. దేవాలయాల మీద బూతు బొమ్మలెందుకు, పెళ్లి, దాని పుట్టుపూర్వోత్తరాలు వంటి పుస్తకాలతో హేతువాదులు అభిమానించారు. కొత్తపాళి, పాతపాళి, విజయవిలాసము వంటి సాహిత్య గ్రంథాలు, స్క్రిప్ట్ సంభాషణలు రాశారు.

**సెప్టెంబర్ 19...తాతాజీ తాపీ ధర్మారావు జయంతి**

తాపీ ధర్మారావు నాయుడు తెలుగు రచయిత, తెలుగు భాషా పండితుడు, హేతువాది, నాస్తికుడు. ఆంధ్రులకొక మనవి, దేవాలయాలపై బూతు బొమ్మలు ఎందుకు? పెళ్ళి దాని పుట్టు పూర్వోత్తరాలు, రాలూ రప్పలు, రామదికి సీత ఏమవుతుంది వంటి బహు పాఠక పుస్తకాలు,సాహిత్యం శాలపై సాహిత్య మొర్మొరాలు, పాతపాళీ, కొత్తపాళీ వంటి గ్రంథాలు, విజయవిలాస కావ్యంపై హృదయోల్లాస వ్యాఖ్య వంటి విభిన్న అంశాలపై రచనలు చేసి ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన మాలపిల్ల, రైతుబిడ్డ మొదలైన సినిమాలకు సంభాషణలు రాశారు. తాపీ ధర్మారావు జయంతి సెప్టెంబరు 19 న "తెలుగు మాధ్యమాల దినోత్సవం"గా కూడా జరుపు కుంటున్నారు. తాపీని గౌరవంగా 'తాతాజీ' అని పిలిచేవారు. సాహిత్యం, సినిమా, పత్రికలు, అధ్యాపకత్వం – ఇన్ని రంగాల్లో ఏకకాలంలో కృషి చేసిన అభ్యుదయవాది తాపీ. పత్రికలలో, సినిమాలలో వాడుక తెలుగు భాష ప్రవేశ పెట్టిన ఘనత తాపీ ధర్మారావుకే చెందుతుంది. అభ్యుదయ రచయితల సంఘం తొలి మహాసభలకు ఆయనే అధ్యక్షులు.

తాపీ ధర్మారావు (సెప్టెంబర్ 19, 1887 – మే 8, 1973) ప్రస్తుతం ఒరిస్సాలో ఉన్న బెర్హంపూరు (బరంపురం)లోని ఒక తెలుగు కుటుంబము లో ధర్మారావు నరసమ్మ, అప్పన్న దంపతులకు జన్మించారు. ప్రాథమిక విద్యను శ్రీకాకుళంలో, మెట్రిక్యులేషన్ విజయవాడలో, పర్లాకిమిడిలో ఎఫ్.ఏ. వరకు చదువుకొని మద్రాసులోని పచ్చయప్ప కళాశాలలో చేరారు. చదవే రోజులలో వ్యవహారిక భాషావేత్త అయిన గిడుగు రామమూర్తి ఈయన కు గురువు కావటం విశేషం. వీరి అప్పన్న తాత లక్ష్మయ్య కొంతకాలం మిలిటరీలో పనిచేసి, తరువాత తాపీ పనిలో మంచి పేరు తెచ్చుకొన్నారు. అలా శ్రీకాకుళంలో "తాపీ లక్ష్మయ్య" అన్న పేరు స్థిరపడి పోయిందట. అలా వీరి ఇంటిపేరు తాపీగా మారింది.

చిన్నప్పుడు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడి, ఉపాధ్యాయ వృత్తి చేపట్టి, క్రమంగా ఎదిగిన వ్యక్తి ఆయన. కల్లికోట రాజావారి కళాశాలలో గణిత ఉపాధ్యా యులుగా పని చేశారు. 1910 ప్రాంతంలో కొందరు మిత్రులతో కలిసి బరంపురంలో వేగుచుక్క గ్రంథమాలను స్థాపించారు. ఇతని తొలి రచన 1911లో 'ఆంధ్రులకొక మనవి' అనే పేరుతో వెలువడింది.

పత్రికా నిర్వహణలో ఆయన నేర్పు అనన్య సామాన్యం.1930 జూన్‌లో జస్టిస్ పార్టీ వారి పత్రిక 'సమదర్శిని'లో సంపాదకులుగా, 1935–'36లో గూడవల్లి రామబ్రహ్మం సారథ్యం లోని 'ప్రజామిత్ర' పత్రికలో రచయితగా, 1936లో పిఠాపురం రాజా పీపుల్స్ పార్టీ పక్షాన నెలకొల్పిన 'జనవాణి'కి ఎడిటర్‌గా పత్రికా రంగానికి తాతయ్య చేసిన సేవ, పెట్టిన ఒరవడి నేటికీ గుర్తు చేసు కుంటారు. ముందు వీర గ్రాంథిక వాదైనా, గిడుగు వారి ప్రభావంతో తర్వాత వ్యావహారిక భాషకు పట్టం కట్టారు.


సినీ రచయితగా ఆయన తొలిచిత్రం మోహినీ రుక్మాంగద (1937). ఆ పౌరాణిక చిత్రంలో ఆయన వ్యావహారిక భాషలో సంభాషణలు రాయడం అప్పట్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. 'మాలపిల్ల', 'రోజులు మారాయి' చిత్రాల రచనల్లో ఆయన అభ్యుదయ భావాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తాయి. 1937లో సినీరంగం లో అడుగుపెట్టి మొదట మోహినీ రుక్మాంగద, చివరగా 1962లో భీష్మ సినిమాకు సంభాషణలు రాశారు. వేమకూర వెంకటకవి విజయవిలాస కావ్యానికి సహృదయోల్లాస వ్యాఖ్య రాసి సంప్రదాయ పండితుల ప్రశంసలందు కున్నారు. తాపీ ధర్మారావు మాలపిల్ల (1938) సినిమాకు సంభాషణలు రాయగా, కథ అందించినది గుడిపాటి వెంకటచలం.

ఉమ్మడి రాష్ట్రంగా వున్న రోజుల్లో బొబ్బిలి రాజా ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నప్పుడు... ధర్మారావు ఆయన దగ్గర కార్యదర్శిగా పని చేశారు. ఆంధ్ర రాష్ట్ర పత్రికా రచయితల మహాసభ జరిగినప్పుడు ధర్మారావే తొలి అధ్యక్షులు. శృంగేరి పీఠాధిపతులు జగద్గురు చంద్రశేఖర భారతీ శంకరాచార్యుల వారి నుండి 1926లో 'ఆంధ్ర విశారద' బిరుదు. వేమకూరి వెంకటకవి రచించిన 'విజయ విలాసం' కావ్యానికి చేసిన 'హృదయోల్లాస వ్యాఖ్య'కు 1971లో కేంద్రసాహిత్య అకాడమీ పురస్కారము, మరెన్నో సాహిత్య పురస్కారములు పొందారు.

ఆంధ్రులకొక మనవి, దేవాలయాలపై బూతుబొమ్మలు ఎందుకు? 1936, పెళ్ళి దాని పుట్టుపూర్వోత్తరాలు 1960, ఇనుప కచ్చడాలు, సాహిత్య మొర్మొరాలు, రాలూ రప్పలూ, మబ్బు తెరలు, పాతపాళీ కొత్తపాళీ, అలెండియా అదుక్కు తినేవాళ్ళ మహాసభ, విజయ విలాసం వ్యాఖ్య, అక్షర శారద ప్రశంస, హృదయా ల్లాసము, భావ ప్రకాశిక, నల్లిపై కారుణ్యము, విలాసార్జునీయము, ఘంటా న్యాయము, అనా కెరినినా, ద్యోయానము, భిక్షాపాత్రము, ఆంధ్ర తేజము, తప్తాశ్రుకణము తదితర రచనలు చేశారు. ధర్మా రావు 1973 మే 8న మరణించారు. తెలుగు సినిమా దర్శకులు తాపీ చాణక్య ఆయన కుమారుడు.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

# ఉపాధ్యాయులకు టెట్ ని'బంధనలు'



**"వెంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చినట్లుంది" విద్యా హక్కు చట్టం అమలుపై సుప్రీంకోర్టు తీర్పు.**

విద్యా హక్కు చట్టం–2009 సెక్షన్ 23(1) ఆధారంగా జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి (ఎన్ సి టి ఈ) 23–8–2010 నోటిఫికేషన్ ప్రకారం ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి చేసింది.

టెట్ అంశం పై "అంజుమన్ ఇషాత్–ఎ–తలీమ్ ట్రస్ట్ vs స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర, ఆర్స్." కేసు విషయంలో జస్టిస్ దీపాంకర్ దత్త,జస్టిస్ మన్మోహన్ తో కూడిన సుప్రీంకోర్టు బెంచ్ ఉపాధ్యాయులుగా నియమించబడ్డ వారు ప్రస్తుతం సర్వీస్ కొనసాగించాలన్న, పదోన్నతి పొందాలన్న టెట్ ఉత్తీర్ణత సాధించాల్సిందేనని ఇటీవల తీర్పునిచ్చింది. ఈ తీర్పు నేపథ్యంలో దేశ వ్యాప్తంగా 25 లక్షల మంది ఉపాధ్యాయులు,తెలంగాణలో 70 వేల మంది ఉపాధ్యాయులు,ఆంధ్రప్రదేశ్లో 1 లక్ష మంది ఉపాధ్యాయుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది.దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో సుమారు 1.5లక్షల మంది ఉపాధ్యాయులలో ఆందోళన నెలకొని ఉంది.ఎప్పుడో 20,25 సంవత్సరాల క్రితం పాఠశాల ఉపాధ్యాయులుగా నియమించబడ్డ వారు ప్రస్తుతం సర్వీస్ కొనసాగించాలన్న పదోన్నతి పొందాలన్న ఈ వయస్సులో టెట్ రాసి ఉత్తీర్ణత సాధించడం సాధ్యమౌతుందా?

**ప్రభుత్వ పాఠశాలలపై తీవ్ర ప్రభావం:**

ఐదు సంవత్సరాల కన్న ఎక్కువ సర్వీస్ ఉన్న ఉపాధ్యాయులు ఉద్యోగంలో కొనసాగాలన్న,ఐదు సంవత్సరాలకు తక్కువ సర్వీస్ ఉన్న ఉపాధ్యాయులు పదోన్నతి పొందాలన్న టెట్‌లో తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాలనే సుప్రీం కోర్టు తీర్పు ప్రభుత్వ పాఠశాలలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే సుమారు 15వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నా యి. కేవలం 2012 డి ఎస్ సి,2017 టి ఆర్ టి,2024 టి ఆర్ టి ద్వారా నియామకమైన సుమారు 30వేల మంది ఉపాధ్యాయులకు మాత్రమే టెట్ అర్హత ఉంది.ఇప్పటికే సుమారు 20 వేల మంది ఉపాధ్యాయులు టెట్ పాసై ఉండవచ్చు.మొత్తంగా 50 వేల మంది ఉపాధ్యాయులు మాత్రమే టెట్ లో అర్హత కలిగి ఉన్నారు.సుమారు 70వేల మంది ఉపాధ్యాయులు టెట్ పరీక్ష రాయలేదు.టెట్ అర్హత నేపథ్యంలో రెండు సంవత్సరాల్లో టెట్టు పాస్ కావాలన్నా నిర్ణయం వల్ల,పదోన్నతులకు టెట్ కచ్చితంగా పాస్ కావాలనే షరతు వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రమౌతుంది. దానివల్ల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులు నష్టపోతారు.

విద్యా శాఖ తాసర్యం.

ప్రధానోపాధ్యాయుల మరియు ఇతర శాఖలలో పదోన్నతుల కోసం జీఓటి, ఈఓటి లాంటి శాఖాపరమైన పరీక్షలు ప్రతి సంవత్సరం నిర్వహి స్తారు. అదే మాదిరి విద్యా హక్కు చట్టం అమలు లోకి వచ్చినప్పటి(2010) నుంచే ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు,ఉపాధ్యాయ పదోన్నతులకు కూడా టెట్ తప్పనీసరి చేస్తూ అమలు చేసి ఉంటే ప్రారంభంలోనే ఉపాధ్యాయులు దానిపై దృష్టి పెట్టి పరీక్షలు రాసి పాస్ అయ్యి ఉండేవారు. 2010లోనే ఎన్ సిటిఇఈ నిబంధనలు అమలులోకి తెచ్చింది. 2012,2017,2024 ఉపాధ్యాయ నియామకాల్లో ఈ నిబంధనలు అమలు చేసిన విద్యాశాఖ పదోన్నతిలో కూడా ఎందుకు అమలు చేయలేదు?.విద్యా హక్కు చట్టం ప్రకారం పదోన్నతిలో టెట్ తప్పనిసరి కావడంతో 2015 లోపు ఉత్తీర్ణులు కావాలని ఎన్‌సిటిఈ గడువు ఇచ్చింది. అయినా ఆ దిశగా విద్యాశాఖ చర్యలు ఎందుకు తీసుకోలేదు?. మరొక సారి సుమారు 4 సంవత్సరాల గడువు పెంచుతూ 2019 వరకు ఉత్తీర్ణులు కావాలని ఎన్ సి టి ఉత్తర్వులు జారీ చేసింది.అయిన అప్పుడెందుకు విద్యా శాఖ అమలు చేయలేదు?.

పరిష్కారం ఏమిటి?.

సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తీర్పును పునర్ సమీక్షించమని సెప్టెంబర్ 30 లోపు రివ్యూ పిటిషన్ ను దాఖలు చేయాలి.

**విద్యాహక్కు చట్టం-2009**

సెక్షన్ 23 (2)ప్రకారం టెట్ కు తాత్కాలిక మినహాయింపు ఇవ్వవచ్చు. కాబట్టి 23–8–2010 కంటే ముందు నియామకమైన ఇన్స్ సర్వీస్ టీచర్లకు సర్వీస్ లో కొనసాగడానికి, ప్రమోషన్ పొందడానికి టెట్ నుంచి పూర్తి మినహాయింపు ఇచ్చే విధంగా చట్ట సవరణ చేయాలి. అది సాధ్యం కాకపోతే 44 సంవత్సరాలు దాటిన వారికి టెట్ వ్రాసే అర్హత లేదు,కాబట్టి సుమారు 20,25 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ఉపాధ్యాయులకు వారి బోధన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని,ఈ వయస్సులో వారికి ఉన్న బరువు,బాధ్యతలను దృష్టిలో ఉంచుకొని 45 సంవత్సరాలు దాటిన ఉపాధ్యాయలకు ప్రస్తుతం ఉద్యోగంలో కొనసాగడానికి,50 సంవత్సరాలు దాటిన వారికి పదోన్నతి పొందడానికి టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలి. లేదా ప్రస్తుతం ఉద్యోగంలో కొనసాగుతూ టెట్ పాస్ కావడానికి ఐదు సంవత్సరాలు,పదోన్న తర్వాత టెట్ పాస్ కావడానికి మూడు సంవత్సరాల సమయాన్ని ఇవ్వాలి.

**ప్రత్యేక టెట్ అవసరం.**

ప్రస్తుతం పేపర్ 2 అభ్యర్థులు వ్రాస్తున్న టెట్‌లో ఉపాధ్యాయులు అర్హత సాధించడం కొంత కష్టం.ఎందుకంటే ఉపాధ్యాయులు పదోన్నతి పొందే సబ్జెక్టులో తప్పనిసరిగా డిగ్రీ లేదా తత్సంబంధ అర్హత సాధించి ఉంటారు. కొందరైతే పీజీ అర్హత సాధించి ఉంటారు. టెట్‌లో ఆ సబ్జెక్టులో ఎంత కఠినమైన ప్రశ్నలు అడిగిన సమాధానాలు వ్రాయగలరు.కాబట్టి సులభంగానే టెట్ పాస్ కాగలరు. కానీ పేపర్ 2 అభ్యర్థులు వ్రాస్తున్న టెట్ లో అడుగుతున్న ప్రశ్నలు విచిత్రంగా ఉన్నాయి.సాంఘిక శాస్త్ర పదోన్నతి కోసం అర్హత ఉన్న ఉపాధ్యాయులకు టెట్ లో తెలుగు పరిజ్ఞానాన్ని పరీక్షించే ప్రశ్నలు ఉంటాయి. జీవశాస్త్ర పదోన్నతి కోసం అర్హత ఉన్న ఉపాధ్యాయులు టెట్లో గణిత సంబంధ ప్రశ్నలకు జవాబులు రాయాల్సి ఉంటుంది.గణిత శాస్త్ర పదోన్నతి కోసం అర్హత ఉన్న ఉపాధ్యాయుడు టెట్లో జీవశాస్త్ర సంబంధ ప్రశ్నలకు జవాబులు రాయాల్సి ఉంటుంది.20,25 సంవత్సరాల సర్వీస్ ఉన్న సీనియర్ ఉపాధ్యాయులు ఇప్పుడు తమ సబ్జెక్ట్ కాకుండా ఇతర సబ్జెక్టను ఎలా ప్రిపేర్ కాగలరు.టెట్ అర్హత లేకుండా సర్వీస్ లో కొనసాగి ంచనీ యెడల, పదోన్నతి ఇవ్వని పక్షంలో ఇన్ సర్వీసులో ఉన్న ఉపాధ్యాయు లకు ప్రత్యేక టెట్ నిర్వహించాలి.సాధారణంగా నిర్వహించే టెట్లా కాకుండా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు వారు బోధించబోయే సబ్జెక్టునీ,బోధన అనుభవాన్ని,బోధన మెలకువలను పరీక్షించే విధంగా సులభతరంగా ఉండేటట్లు ప్రత్యేక టెట్ నిర్వహించాలి.ఇంకా అవసరమైతే జీఓటి, ఈఓటి మాదిరి చూసి రాసే పద్ధతిలో టెట్ నిర్వహించాలి.

**ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి:**

సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తమిళనాడు ప్రభుత్వం వలె సెప్టెంబర్ 30 లోపు రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలి.కేంద్ర ప్రభుత్వ పై ఒత్తిడి తెచ్చి విద్యకు హక్కు చట్టం–2009 సెక్షన్ 23 కి సవరణలు చేయాలి.ఎన్ సిటీ ఈ నిబంధనలు మార్చాలి.దేశ వ్యాప్తంగా 25 లక్షల మంది ఉపాధ్యాయులు, తెలంగాణలో 70 వేల మంది ఉపాధ్యాయులు, ఆంధ్రప్రదేశ్లో 1 లక్ష మంది ఉపాధ్యాయుల భవిష్యత్తును ప్రభుత్వాలు కాపాడాలి.

**జుర్రు నారాయణ యాదవ్**
తెలంగాణ టీచర్స్ యూనియన్,
రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,
9494019270.

# తెలంగాణ సంస్కృతి బతుకమ్మ



తెలంగాణ సంస్కృతి బతుకమ్మ తెలంగాణ పేరు చెప్పగానే గుర్తుకు వచ్చే పండుగ బతుకమ్మ. తొమ్మిది రోజులపాటు రోజుకో తీరున బతుకమ్మను పూలతో పేరుస్తూ జరిపే పండుగ వేల ఏళ్ల చరిత్ర ఉన్న ఈ పండుగ వెనుక కూడా అనేక కథలు ఉన్నవి. చోళ రాజు అయిన ధర్మంగదునికి 100 మంది కుమారులు పుడతారు. వారందరూ యుద్ధంలో మరణిస్తారు. వారికి చాలా కాలం తర్వాత లక్ష్మీదేవి అనుగ్రహంతో వారికి ఆడపిల్ల పుడుతుంది. పుట్టక పుట్టక పుట్టిన పిల్లకు బతుకమ్మ అని పేరు పెట్టి నూరేళ్లు బతకాలని ఆశీర్వదిస్తారు. ఆ అమ్మాయే బతుకమ్మ గా పూజలు అందుకున్నది. గునుగు, చామంతి, తంగేడు, తోక చామంతి, ఎర్రగన్నేరు, గడ్డి పువ్వు, బంతి ముద్దబంతి, రకరకాల పువ్వులను సేకరించి బతుకమ్మను పేరుస్తారు. బతుకమ్మ పైన పసుపు ముద్దను నిలిపి గౌరీ దేవిగా పూజలు చేస్తారు. బతుకమ్మ ప్రకృతితో ముడిపడిన పండుగ. పువ్వులను పూజించే సంస్కృతి తెలంగాణకే దక్కింది. తొమ్మిది రోజులు తొమ్మిది పేర్లతో బతుకమ్మను కొలిచేదరు. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ అని పిలుస్తారు. ఆరోజు నువ్వులు బెల్లం చక్కెర నైవేద్యంగా పెడతారు. రెండవ రోజు అటుకుల బతుకమ్మ ఆరోజు పప్పు బెల్లం అటుకులు ప్రసాదం చేస్తారు. మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మ గా పిలుస్తారు. ముద్దపప్పు బెల్లం ప్రసాదంగా చేస్తారు. నాలుగవ రోజు నానే బియ్యం బతుకమ్మ, ఐదవ రోజు అట్ల బతుకమ్మ, ఆరో రోజు అలకల బతుకమ్మ, ఆరో రోజును ( అర్రేమి అంటారు ) ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదవ రోజు వెన్నెముద్దల బతుకమ్మగా పిలుస్తారు. 9వ రోజున సద్దుల బతుకమ్మగా పిలుస్తారు. బతుకమ్మ పండుగ ఏ వాడకు ఆ వాడవాళ్ళు వాళ్ల వాకిళ్లలో గ్రామంలో కీలక ప్రదేశంలోనూ బతుకమ్మలను పెట్టి చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ ఆడుకుంటారు. బతుకమ్మ ఆటలు ఒక ప్రత్యేకత ఉన్నది. ఓ పద్ధతి ప్రకారం అడుగులు వేస్తూ చప్పట్లు కొడుతూ గుండ్రంగా తిరుగుతూ ఆటపాటలతో బతుకమ్మ ఆటలు ఆడుతూ ఉంటారు. బతుకమ్మ పాటలో గొప్ప సాహిత్యం ఇమిడి ఉంటుంది. బతుకమ్మ పాటలు ఎంతో ప్రసిద్ధిగాంచినవి ఆయా ప్రాంతాల ఆచారాలు పేర్లు అలవాట్లు భాషను కలుపుకొని ప్రాంతీయ కథలతో ఉయ్యాలో గౌరమ్మ అని వలలో అని వెన్నెలలో మాటలను చివరన చేరుస్తూ పాటలు పాడుతారు. సద్దుల బతుకమ్మ దసరాకు ఒకటి రెండు రోజుల ముందు సద్దుల బతుకమ్మను జరుపుకుంటారు. సద్దుల బతుకమ్మ రోజు కుటుంబ సభ్యులంతా ఇంట్లోనే ఉంటారు. బతుకమ్మను పెద్దగా పేర్చుకుంటూ పండుగకు ఆడపడుచులు కొత్త బట్టలు ధరిస్తారు. సద్దుల బతుకమ్మ రోజు గ్రామంలో ఉండే ప్రధాన ప్రదేశం దగ్గర బతుకమ్మలను పెట్టి అందరూ ఆడుతారు. బతుకమ్మ ఆడిన తర్వాత బతుకమ్మని ఎత్తుకొని సద్దులు తీసుకొని ఆడుకున్న తర్వాత చెరువుకు దగ్గరికి వెళ్తారు. జొన్న పిండి మక్కా పిండి బెల్లం పెసరపిండి నెయ్యితో చేసిన మలీల సత్తుపిండి దోసకాయ పెసరపప్పు బెల్లం తో సద్దులను తయారు చేస్తారు. చెరువు దగ్గర బతుకమ్మను దించి మరొకసారి ఆడుకొని చెరువులో సాగనంపుతారు. పాటలు పాడుకుంటూ చెరువుల నిమజ్జనం చేస్తారు. తర్వాత తెచ్చిన సద్దులను ఒకరికొకరు పంచుకుంటారు. బతుకమ్మనీళ్ళలో వదలను కూడా ఒక పద్ధతి ప్రకారం చేస్తారు. మోకాలి లోతు నీటి వరకు వెళ్లి నీటిపై బతుకమ్మ నుంచి ఏమాత్రం బతుకమ్మ చెదరకుండా. ఓడుపుగా వదిలి ఇత్తడి తాంబూలాన్ని పక్కకు తప్పిస్తారు. తిరిగి వస్తారు. తెలంగాణ ఉద్యమంలో కూడా బతుకమ్మ ప్రస్తావన ఆటపాటలతో ఉద్యమం జరిగింది. బతుకమ్మ ఆటపాటలతో స్త్రీలను భాగస్వామ్యం చేసింది. అందరినీ ఒకటి చేసే బంగారు బతుకమ్మ పండుగ.

**రచన : దేవులపల్లి రమేశ్**
సిద్దిపేట, నంగునూర్, 9963701294

## భూజవిలాపం

పచ్చని చెట్లు
శిరస్నానం చేసాయి
దుమ్ము ధూళి
ఇంధనపు పొగ
అంతా కడిగేసు కున్నాయి
నిగనిగ లాడే
పచ్చని చీరతో ముస్తాబైన
పడుచుపిల్లలాజి
మురిసి పోతున్నాయి
పైన ఆకానికి
కింద నేలకు కృతజ్ఞత గా
తడిసిన కొమ్మలు వంగి
నమస్కారం చేస్తున్నట్లు...
వాన కాలం కరిగే కొద్ది
మాసిన చీరకట్టు కున్నట్లు
వాడిపోయిన ప్రియురాలి
వదనం లా దిగులుగా
ఉన్నాయి...
వెలుగు చీకట్ల లా
ప్రకృతి నిర్దేశం తో
ప్రతి జీవి జీవించాలి
మళ్ళీ కాల చక్రం
వర్ష శిశిర వసంతాలు
వస్తాయి అన్న ఆశతో
చెట్లు మనుష్యులు...

**రేడియమ్**
**9291527757**

# తెలంగాణ గిరిజన కథలు: పోరాటాలు, సంస్కృతి, చైతన్యం

భారత ఉపఖండం విభిన్న జాతులు, భాషలు, సంప్రదాయాల కల యిక. ఈ విస్తృత పరిసరాల్లో గిరిజన సముదాయాలు శతాబ్దాలుగా నివసిస్తూ, తమ ప్రత్యేక జీవన శైలి, భాషలు, సామాజిక విలువలను కాపాడుకుంటున్నాయి. తెలంగాణలో వీరి ప్రాధాన్యత ప్రత్యేకం. అడవులు, కొండలు, నదుల ప్రాంతాల్లో నివసించే కోయ, గోండు, లంబాడి, ఎరుకల వంటి తెగలు భూకృషి, వృక్షరక్షణ, సంప్రదాయ కళల్లో ప్రసిద్ధి. వారి జీవనం ప్రకృతి ఆధారితం. వ్యవసాయం, వృక్షాల పండ్ల సేకరణ, వన్యప్రాణుల సంరక్షణ, స్థానిక వనరుల వాడకం ద్వారా ఆర్థిక, ఆహార అవసరాలు తీరుస్తారు. కుంట, జాం గ, మాదిగ, రంగారెడ్డి సమూహాలు ఈ శైలిలో ముందుండి, పొలవ రం పండుగ, సింగినేలా వేడుకల వంటి ఉత్సవాలు సమాజాన్ని ఏకం చేస్తూ, నాట్య, పాట, జానపద కళల ద్వారా తరాలకు సంప్రదాయాలు అందిస్తున్నాయి.

గిరిజన మహిళలు కుటుంబ నిర్వహణ, ఆహార తయారీ, కళల సంరక్షణలో కీలకం. వారి కవిత్వం, పాటలు అనుభవాలు, ప్రకృతి అవగాహనను వ్యక్తం చేస్తాయి. స్థానిక భాషలు, పలుకుబడులు, జానపద కథలు నైతిక పాఠాలు, సామాజిక నియమాలు, ప్రకృతి ఆధారిత జీవనాన్ని యువతకు బోధిస్తాయి. ఈ కథలు వినోదం మాత్రమే కాక, సామాజిక, ఆధ్యాత్మిక, ఆర్థిక విషయాలను ప్రతిబిం బిస్తాయి. అయితే, ఆధునికీకరణ, భూసంపత్తి సమస్యలు, విద్య–ఆరోగ్య అవకాశాల లోపం వంటివి వారిని ఇబ్బంది పెడుతున్నాయి. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కార్యక్రమాలు చేపట్టినా, సాంప్రదా య–ఆధునిక జీవన మధ్య సమతౌల్యం అవసరం. గిరిజనులు పట్టణాలకు దూరంగా, ప్రకృతి వనరాల్లో నివసించి, అభివృద్ధి చెంద ని సమూహాలు. వారి జీవనం భౌగోళిక పరిమితులు, సంప్రదాయ, ఆర్థిక, సామాజిక ప్రమాణాలపై ఆధారపడి ఉంది.

ప్రధాన సమస్య భూసంబంధితమే. భూమిని ప్రాణంగా ప్రేమించే గిరిజనుల స్వంత భూములపై ఆక్రమణలు, విధాన పరిమితులు, రైతు హక్కుల అశ్రద్ధ వారిని కలవరపరుస్తున్నాయి. 1970ల తెలుగు కథల్లో శ్రీకాకుళ గిరిజన పోరాటాలు ప్రతిబింబించి, అవగా హన పెంచాయి. 1952 జాతీయ అటవీ విధానం అడవులను సార్వజ నిక ఆస్తిగా ప్రకటించి, వారి సంప్రదాయ జీవనాన్ని ప్రభావితం చేసింది. పోలవరం ప్రాజెక్టు వలసలు, జలాశయాలు జీవనాన్ని హాని చేస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు – వరదలు, పోడి, వానలు వ్యవసాయాన్ని ప్రతికూలం చేస్తున్నాయి. కరువు, ఆకలి తక్కువ సంపత్తి వర్గాన్ని తీవ్రంగా బాధిస్తున్నాయి. మతమార్పిడి దాడులు సంప్రదాయాలను కలుషితం చేస్తున్నాయి. ఆచార వ్యవహారాల్లో వృద్ధుల సూచనలు, సామాజిక నియమాలు కొనసాగ డంలో కష్టాలు. చైతన్యం, విద్యా లోపం, రాజకీయ హక్కుల్లో పాల్గొనడంలో అడ్డంకులు. మహిళల హక్కులు, కుటుంబ–వృత్తి సమస్యలు, విద్యా అవకాశాల లోపం తీవ్రం. వెట్టి, శ్రమదోపిడీ, వనరుల ఆక్రమణలు, మానవ శ్రమ దోపిడీ, పరిరక్షణ లేకపోవడం బాధ. ఆధునిక పరిణామాల్లో భేదభావం, ఆర్థిక అవకాశాల లోపం, పాలనా పరిమితులు కొనసాగుతున్నాయి.

సాహిత్యంలో భూసమస్యలు ఖమ్మం గిరిజన జీవన సంఘర్షణలు, ఆగ్రహాలు, ప్రతిఘటనలుగా చిత్రించబడ్డాయి. శిరంశెట్టి కాంతారావు 'ఊత కర్రలు', 'బిగిసిన పిడికిళ్ళు'లో భూఆక్రమణలు, శ్రమదోపిడీ, సాంప్రదాయ జీవన ప్రభావాలు స్పష్టం. కోదండయ్య,



యోగిరావు

పాత్రల ద్వారా చైతన్యం, హక్కుల పోరాటం వ్యక్తమవుతాయి. మంగలి గూడెం సాగు భూముల అక్రమ పట్టాలు, విద్యావంతులైన గిరిజనులు నిజాలు తెలుసుకుని ఎదురుతిరగడం అవగాహన పెంచుతుంది. పోలవరం ప్రాజెక్టు ప్రభావాలు జీవన్ 'పోటెత్తిన జనసంద్రం'లో గోదావరి ముంపు గూడెంల జీవన స్థితి, భూనష్టాలు, అవాంతరాలుగా చూపబడ్డాయి. దిలావర్ 'అరణ్య రోదన' లో ముంపు బాధితులు, పునర్వ్యవస్థాపన సమస్యలు, ప్రకృతి వైపరీత్యాలు వివరించబడ్డాయి. ఈ కథలు ఆర్థిక–భౌతిక పరిమిత లకు అందు, సామాజిక, సాంస్కృతిక, మానవత్వ మాపకాలుగా ఆత్మగౌరవం, భూహక్కుల చైతన్యం, ప్రకృతి అవగాహనను అందిస్తాయి.

ప్రకృతి వైపరీత్యాలు ఉదయమిత్ర 'దాడి'లో ఆదిలాబాద్ గిరిజనులపై వరదలు, వర్షాలు, పోడి ప్రభావాలు కచ్చితంగా చిత్రించబడ్డాయి. నీటి నిల్వ, భూనష్టాలు, పంటల ప్రభావం, ఆత్మగౌరవం, పోరాట ధైర్యం స్పష్టం. ఈ కథ భౌతిక–ఆర్థిక పరిమితులకు అందు, మానవ, సామాజిక, ఆధ్యాత్మిక ప్రభావాలను గ్రహింపజేస్తుంది. కరువు, ఆకలి తుమ్మేటి రఘోత్తమ రెడ్డి 'పనిపిల్ల'లో ఉన్నత–పేద వర్గాల విభేదాలు, రెండేళ్ల కరువు మానసిక–ఆర్థిక–సామాజిక మార్పులు విశ్లేషణాత్మకంగా వర్ణించబడ్డాయి. మహేంద్ర మానసిక సంఘర్షణ, నాయకపోళ్ల తెగ సామాజిక నిర్మాణం అర్థం చేస్తాయి. బోయ జంగయ్య 'అడవి పూలు'లో రాంలాల్, మోతి పాత్రల ద్వారా పేదరికం, కూలీ శ్రమ, ఆహార లోపం వల్ల ఆకలి చావులు ఆర్ద్రంగా చిత్రించబడ్డాయి. మానవ హక్కుల కమిషన్ పరిశీలన వాస్తవికత, అవగాహన అందిస్తుంది. ఈ కథలు మానవ హక్కులు, చైతన్యం, న్యాయ పరిరక్షణ అవసరాన్ని ప్రతిబింబిస్తాయి.

మతమార్పిడి పెద్దం అనసూయ 'మూగబోయిన శబ్దం'లో తీతుగుంపు యువతి చదువు, ఉద్యోగం, నాగరిక జీవనంతో మూల గూడెం సంప్రదాయాల కట్టుబాటు చూపబడింది. మతమార్పిడి ప్రభావాలు, చైతన్య అభివృద్ధి, డోలోళ్ళు కర్మకాండలు విభిన్న దృక్పథాలు అందిస్తాయి. మత–సంప్రదాయ ప్రాధాన్యత, నాగరికత ఆవాంతరాలు, హక్కుల పరిరక్షణ సాహిత్యంలో వ్యక్తమవుతాయి. ఆచార వ్యవహారాలు సమ్మెట ఉమాదేవి 'అమ్మ కథలు', 'రేల పూలు' (17 కథలు)లో దైనందిన జీవనం, సంప్రదాయ పాటింపు, వ్యక్తిగత–సామాజిక సమస్యలు నిక్షిప్తంగా చూపబడ్డాయి. అల్లం రాజయ్య 'మలుపు నాగరికత'లో గోండు జీవన సానుకూల మలుపు, సాంస్కృతిక మార్పు, నైపుణ్యాలు ప్రతిబింబిస్తాయి. ఈ కథలు ఆచార ముఖ్యత, చైతన్యం, పరిరక్షణ అవసరాన్ని అందిస్తాయి.

చైతన్యం బి.ఎస్. రాములు 'అడవి'లో వెన్నెల గిరిజనుల పోరాటం, యువతుల మోసాలు, ధైర్యం, అవగాహన వ్యక్తమవుతాయి. జనపరెడ్డి సత్యనారాయణ 'అడవి మల్లెలు' (1961, భారతి)లో అక్రమార్కులకు సమాధానం, ఆత్మస్థైర్యం, యువశక్తి ప్రతిబింబిస్తా యి. ఈ కథలు ఎదుగుతున్న చైతన్యం, సానుకూల మలుపుల అవసరాన్ని తెలియజేస్తాయి. స్త్రీ సమస్యలు మయూరి 'మా బడి' (1988, అరుణ తార)లో ఆదివాసి సుక్కు మహిళల మానసికత, ఉద్యమ ఏకాంతం, ధైర్యం సవివరం. అల్లం రాజయ్య 'బురద'లో ప్రపంచీకరణ కృత్రిమ కరువు, వలసలు, శరీర వ్యాపారం, బిడ్డల రక్షణ సవాళ్లు, సమూహ బాధ్యత పరిష్కారాలు చూపబడ్డాయి. ఈ కథలు మానసిక–సామాజిక సమస్యలు, సమిష్టి సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తాయి.

వెట్టి, శ్రమదోపిడీ పి. చంద్ 'రాధాబాయి'లో పోఘు కుటుంబం, నరసింహ–ఇస్తు చంపబడడం, రాధాబాయి కాయకష్టం, ఇసుక వ్యాపార దోపిడీ స్పష్టం. వర్తమాన సమస్యలు గోపీ భాగ్యలక్ష్మి 'జంగు బాయి', 'నాగమణి', 'గంగ పొంగు', 'బాల్యాన్ని రక్షించు', 'బతుకు పయనం', 'దేవేంద్రీ', 'భాగీరథీ'లో ఆచారాలు, స్త్రీ స్వేచ్ఛ, బాల్య అనుభవాలు ప్రతిబింబించాయి. 'జంగు బాయి'లో గోండు జీవనం, చిన్నప్పుడు పెళ్లి, స్వతంత్ర నిర్ణయాలు మహిళల స్వేచ్ఛ చూపిస్తాయి. శ్రీలత 'రెల్లు పూల జల్లు', 'పచ్చిక గూళ్ళు', 'కెరటం'లో ఎత్తుపల్లాలు, సమస్యలు వర్ణించబడ్డాయి. బోయ జంగయ్య 'ఇప్ప పూలు'లో చిన్న తండా జీవనం, ఆర్థిక సమస్యలు, సారా పరిరక్షణ చూపబడ్డాయి. మోస్రాం మనోహర్ (2008) 'ఇప్ప పూలు'లో ఆదిమ వాసులు, వైద్య విజ్ఞానం, సమస్యలు వివరణ. సాహూ 'నిర్ణయం', 'రక్తపింజర', 'మరట్ తడుం పాయెనా', 'గంగిజిమ్మ'లో జీవన పరిస్థితులు ప్రతిబింబిస్తాయి. కథల విభజన పరిశోధన సౌలభ్యం కోసం, చాలా కథలు అనేక అంశాలను స్పృశిస్తాయి.

తెలంగాణ గిరిజన కథా సాహిత్యం జీవనం, సంస్కృతి, పోరాటాలు, సమస్యలు, మతమార్పిడి, వైపరీత్యాలు, కరువు, శ్రమదోపిడీ, స్త్రీ–చైతన్య అంశాలను ప్రతిబింబిస్తుంది. పరిశోధనలు జి.శైలమ్మ (2010, ఎం.ఫిల్, పద్మావతి), ఎ.నరసింహ నాయక్ (ఉస్మానియా), సంధ్యా తివారి, డీ.డీ.సురేష్, పి.శ్రీలత, జి.కమలాకర్‌లు ముఖ్యం. వ్యాసాలు సంధ్యా తివారి, జయధీర్ తిరుమలరావు, పి.చంద్ వంటివి విలువైనవి. ఈ సాహిత్యం చారిత్రక–సమకాలీన కథల ద్వారా సవాళ్లు, బాధలు, సామాజిక సమస్యలను ప్రదర్శిస్తుంది. గతంలో పౌరాణిక–ఊహాజనితంగా కనిపించిన గిరిజనులు ఆధునికంగా పట్టణ జీవనానికి సరిపోయే, సమాన భాగస్వాము లుగా మారారు. సమస్యలు, సంక్షోభాలు, ఆచారాలు, చైతన్యం కథల ద్వారా పాఠకుడికి చేరి, సాధారణ జీవనాన్ని విశ్లేషిస్తాయి. తక్కువగా వచ్చినా, సాంఘిక, రాజకీయ, మానవ హక్కుల, పరిసర అంశాల్లో ముఖ్య పాత్ర. గిరిజన జీవితానికి వెలుగులు పెట్టి, సమాజానికి గుర్తింపు కల్పిస్తాయి.

**ఐ. చిదానందం,**
తెలుగు ఉపన్యాసకుడు,
వెల్దండ ప్రభుత్వ జూనియర్ కాలేజీ,
నాగర్‌కర్నూల్ జిల్లా.
చరవాణి: 8801444335)

## వర్గపోరాటం!

వదిలేస్తామన్నా
మీరువదలరు!
వాళ్లు వదిలేది
ఆయుధాలు!
మీరు వదలనిది
వారిప్రాణాలు!
వాళ్లు ఎవరు?
ఉగ్రవాదులు కాదు
జల్ జంగిల్ జమీన్
సమన్యాయం
సమసమాజం
కోరుతున్నవారు!
ప్రజలకోసం వాళ్లు
తమప్రాణాలనుజి
తృణ ప్రాయంగా
వదులుకొనేవారు!
భగత్ సింగ్ కు
అనుంగుసోదరులు!
మీరు ఎవరు?
ప్రజల అజ్ఞానాన్ని
అమాయకత్వాన్ని
మూఢ విశ్వాసాల్ని
కొనసాగించేవారు!
పరాన్నభుక్కులు!
ధనిక వర్గం కోసం
పేదవర్గాన్ని పీడించి
తాడించి శాశ్వతంగా
వారికష్టం కొల్లగొట్టే
'మేధో'సంపన్నులు!
'లీగల్ 'దొంగలు!
పీడిత పీడక వర్గాల
మధ్య సాగుతున్న
తరతరాలపోరాటం!
దీనికి ప్రజల చైతన్యమే
పరిష్కారమార్గం!
దీనిపేరే వర్గపోరాటం!

**-తమ్మినేని అక్కిరాజు**
హైదరాబాద్

# నకిలీ అల్లంవెల్లుల్లి పేస్ట్ స్వాధీనం

- ఇద్దరు వ్యాపారస్తుల అరెస్ట్
- వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి



**వికారాబాద్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :** నకిలీ అల్లం-వెల్లుల్లి పేస్ట్ జిల్లా టాస్క్ ఫోర్స్ పట్టుకున్నట్లు జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అన్వార్ పాషా టీమ్ అధికారులు తాండూరు పట్టణంలో నకిలీ అల్లం-వెల్లుల్లి పేస్ట్ విక్రయిస్తున్న దుకాణాలపై మెరుపు దాడులు నిర్వహించారు. భారీగా నకిలీ సరుకును స్వాధీనం చేసుకో కోవడం జరిగిందని తెలియజేశారు. ఈ దాడుల్లో నకిలీ అల్లం-వెల్లుల్లి పేస్ట్ తయారీ, విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యాపారులను అధికారులు గుర్తించినట్లు వివరించారు.తాండూర్ పట్టణం లో మణికంఠ కిరాణా షాప్ యజమాని వీరన్న షాప్ లో మొదట టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించగా కల్తీ అల్లం వెల్లుల్లి లభించగా అతనిని అదుపులోకి తీసుకోని విచారించగ హైదరాబాద్ అసిఫ్ నగర్ కు చెందిన ఇమ్రాన్ సలీమ్ దెగ్గర తీసుకుంటున్నట్లు చెప్పగా అతనిని కూడా అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు . హైదరాబాద్‌లోని ఆసిఫ్ నగర్ కు చెందిన ఇమ్రాన్ సలీం అనే వ్యక్తి వద్ద సుమారు 166 కిలోల నకిలీ అల్లం-వెల్లుల్లి పేస్ట్ ను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 5 కిలోల బాటిళ్లు 32, 1 కిలో బాటిళ్లు 6 ఉన్నాయి. అదనంగా 30 కిలోల కల్తీ అల్లం రెండు బస్తాలను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు.వీరన్న వ్యాపారి దగ్గర ఎస్‌బిఐ సమీపంలో మణికంఠ కిరాణం యజమాని వీరన్న వద్ద 30 కిలోల నకిలీ అల్లం-వెల్లుల్లి పేస్ట్ లభించిందని తెలియజ్జేశరు.ఇందులో 500 గ్రాముల బాటిళ్లు 38, 200 గ్రాముల బాటిళ్లు 48, మరియు 100 గ్రాముల బాటిళ్లు 25 ఉన్నాయి. దాదాపు 196 కిలోల నకిలీ అల్లం-వెల్లుల్లి పేస్ట్ తో పాటు, 60 కిలోల పాడైన అల్లం ముడిసరుకును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నకిలీ పేస్ట్ లో హానికరమైన రసాయనాలు, కృత్రిమ రంగులు వాడినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ నకిలీ పేస్ట్ ను ఆహార పదార్థాల్లో వాడడం వల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని అధికారులు తెలిపారు.పట్టుబడిన నిందితులను, స్వాధీనం చేసుకున్న సరుకును తదుపరి విచారణ నిమిత్తం తాండూరు పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ నకిలీ సరుకు ఎక్కడ తయారు అవుతుంది, దీని వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇటువంటి నకిలీ ఉత్పత్తులను నివారించడానికి భవిష్యత్తులో కూడా దాడులు కొనసాగుతాయని జిల్లా ఎస్పీ. నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది.

## కలెక్టర్‌ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



**ఉప్పల్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** మిక్కిలినేని మను చౌదరీ, ఐ.ఎ.ఎస్ గారిని మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డితో కలిసి మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నేహ్రూనగర్ కాలనీకీ ఎదురుగా, ఎన్ ఎఫ్ సి కంపెనీ ప్రహరీగోడను అనుకోని ఉన్న టి ఎస్ ఐ ఐ సి సంబంధించిన మల్లాపూర్ గ్రామ సర్వే నెం 44, 45 లోని ఎన్ ఎఫ్ సి వారు వదిలినటువంటి నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలము కబ్జాలకు గురవుతున్నది, ఇట్టి స్థలాన్ని అప్పట్లో టి ఎస్ ఐ ఐ సి మౌలాలి వారికీ ప్రభుత్వం అప్పగించాడము జరిగింది అని ఆయన అన్నారు. ఇట్టి నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలాన్ని ప్రభుత్వం వారు స్వాధీనం చేసుకొని స్థానిక కాలనీ వాసులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాలు మరియు పార్కును అభివృధి చేస్తే స్థానిక ప్రజలకు చాల ఉపయోగకరంగా ఉంటుందని, స్థానిక ప్రజల కోరిక మేరకు తమరిని కోరడమైనది అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఎన్‌ఎఫ్‌సి అనుకోని కడుతున్న ప్రవారీ గోడను ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోదాసు లక్ష్మి నారాయణ, నాగారం బాబు, దుర్గయ్య, నాగారం చంద్ర శేఖర్ రాపోల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

- మంత్రి సీతక్క



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** కూకట్పల్లి ఆల్విన్ కాలనీ డివిజన్‌లోని దుర్గాబాయ్ మహిళా శిశు వికాస కేంద్రంలో మహిళా ట్రైనింగ్ సెంటర్ను రాష్ట్ర మహిళా-శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి, మహిళా సంక్షేమ శాఖ సెక్రటరీ సీతారామచంద్రన్, ఉమెన్ కార్పొరేషన్ ఎండి చంద్రకాంత్ రెడ్డి, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ, "మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది. పాఠశాల యూనిఫాం కుట్టే పనులు కూడా మహిళా ప్రాంగణం ద్వారా అప్పగిస్తాం" అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, "ప్రతి మహిళ ఆర్థికంగా బలపడితేనే గౌరవం, స్వేచ్ఛ లభిస్తుంది. ఉచిత నైపుణ్య శిక్షణతో పాటు రవాణా సౌకర్యం కల్పిస్తున్నాం. ఈ సందర్భంగా డ్రైవింగ్ శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేసి, గ్రీన్ ఆటోలను జెండా ఊపి ప్రారంభించారు. మహిళల కోసం సోలార్ విద్యుత్ కేంద్రాలు, మహిళా శక్తి క్యాంటీన్లు, ఆర్టీసీ సేవలు వంటి అవకాశాలను కల్పిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు.

## సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అభివృద్ధి పనులు

- మణికొండలో రూ.6.48 కోట్లతో అభివృద్ధి పనుల శంకుస్థాపన



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :** మణికొండ మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారం వేగవంతంగా జరిగేలా అభివృద్ధి పనులు చేపడుతున్నామని మున్సిపల్ ప్రత్యేక అధికారి జె. శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ డి. ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన శంకుస్థాపన అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. మున్సిపాలిటీ మొత్తం రూ. 6.48 కోట్ల తో వార్డు ఎచ్ఐజి చిత్రపురి కాలనీ యందు రూ. 67.00 లక్షలతో ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్ ని చిత్రపురి కాలనీ యందు రూ. 15.00 లక్షలతో ఏర్పాటుచేసిన పార్కు వార్డు 1, 2 యందు చిత్రపురి కాలనీ యందు రూ.140 లక్షలతో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ హాల్ ,వార్డు 8 ఆల్కపూర్ రోడ్డు నెంబర్ -30 లో రూ.33.00 లక్షలతో ఏర్పాటు చేసిన బిటి రోడ్డుని, వార్డు 8 ఆల్కపూర్ రోడ్డు నెంబర్ -24 రాయల్ క్యాస్టిల్ యందు రూ. 60 లక్షలతో ఏర్పాటు చేసిన యుజిసి పైప్లైన్ సిసి రోడ్డుని, వార్డు 8లో స్పోర్ట్స్ పార్కు వివిధ రోడ్డులలో డెవలప్మెంట్ పనులకు 150 లక్షలు, ఆల్కపూర్ రోడ్ నెంబర్ 7, 27 యందు రూ. 43.00 లక్షలతో ఏర్పాటు చేసిన సిసి రోడ్డు. వార్డు 9 యందు పార్క్-2 లో 40.00 లక్ష్యాలతో అభివృద్ధి, గోల్డెన్ టెంపుల్ నుండి గౌతమ్ మోడల్ స్కూల్ వరకు ఆర్సిసి సెంట్రల్ మీడియన్ , వైస్సార్ కాలనీ, హుడా కాలనీ, అల్కాపూర్ 1లో అభివృద్ధి పనులకు రూ. 50.00 లక్షలతో శంకుస్థాపన, వార్డు 7 లో వెంకటేశ్వర కాలనీ లో రోడ్డు పనులకు రూ.50 లక్షలతో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి ,మేనేజర్ శ్రీధర్ డిఈఈ శివ సాయి ,సంజయ్, అధ్యక్షుడు.ఎం.జితేంద్ర,మాజీ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## టీటీఎఫ్ హైదరాబాద్ ప్రారంభం

- ప్రీ-ఫెస్టివ్ ట్రావెల్ ట్రేడ్ చర్చలకు వేదిక సిద్ధం



**ఖైరతాబాద్, సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :** హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్‌ఐసిసి)లో శుక్రవారం రెండు రోజుల టిటిఎఫ్ హైదరాబాద్-25 ప్రారంభమైంది. ఇది నెట్‌వర్కింగ్, వ్యాపార అవకాశాలకు సకాలంలో వేదికను సృష్టి స్తుందని ఫెయిర్‌ఫెస్ట్ మీడియా ఛైర్మన్, సీఈఓ సం జీవ్ అగర్వాల్ తెలిపారు. భారతదేశపు సాంకేతిక కేంద్రంగా వెలుగొందుతున్న హైదరాబాద్, దేశీయ, అంతర్జాతీయ ప్రయాణాలకు కీలకమైన మార్కెట్, దాని విస్తృత స్థాయి మౌలిక సదుపాయాలు, శక్తి వంతమైన సంస్కృతి, తమ ఉనికిని విస్తృతం చేసుకోవాలనే లక్ష్యంతో ఉన్న పర్యాటక వ్యాపారా లకు ప్రధాన గమ్యస్థానంగా నిలుస్తుందన్నారు. ముఖ్య అతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు, గౌర వ అతిథిగా తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ వల్లూరు క్రాంతి ఐఎ ఎస్ హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ పండుగ వేడుకలను టిటిఎఫ్ హైదరాబాద్ 2025 లో తెలంగాణ పర్యాటక శాఖ లాంఛనంగా ప్రారంభించింది.

## భర్తను కత్తితో దాడి చేసి హతమార్చిన భార్య

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :** భార్యను వేధిస్తున్న భర్తను హత్య చేసిన సంఘటన నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.ఈ ఘటన నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోకాపేటలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం గురువారం రాత్రి కృష్ణజ్యోతి బోరా, భారాకా బోరా దంపతుల మధ్య చిన్నచిన్న మనస్పర్దాలతో గొడవ తారా స్థాయికి జరిగింది ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈక్రమంలో భార్య కత్తితో భర్తపై విచక్షణ రహితంగా దాడి చేసింది. దీంతో బాధితుడు కేకలు వేయగా, స్థానికులు అక్కడికి వెళ్లారు. రక్తపు మడుగులో పడి ఉన్న బాధితుడు కృష్ణజ్యోతి బోరాను ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మృతి చెందాడు. భార్యాభర్తలను అస్సాంకు చెందిన వారిగా గుర్తించారు. ఘటనాస్థలానికి చేరుకున్న నార్సింగి పోలీసులు భార్యను అరెస్టు చేశారు. ఘటనపై కేసు నమోదు చేసిన నార్సింగి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మనోహరబాద్ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

- తప్పుడు రిజిస్టేషన్ చేశారు అంటూ ఆందోళన
- పెట్రోల్ పోసుకుని చనిపోతా అంటూ బెదిరింపు



**తూప్రాన్, సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :** మనోహరబాద్ తహసిల్దార్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత అన్యాయంగా లంచం తీసుకొని దొంగ రిజిస్టేషన్ చేసి తల్లిని రోడ్డుపాలు చేశారంటూ బాధితుల ఆందోళన చేశారు పోలీసు రంగ ప్రవేశం చేసి ఆందోళనకారుల ను శాంతింప చేశారు. మనోహరబాద్ మండల పరిధిలోనీ వెంకటాపూర్ అగ్రహారం గ్రామానికి చెందిన గంగా మాధవి భర్త రాములు అనారోగ్యంతో చనిపోగా ఆమెకు ఇద్దరు కుమారులు ఉండగా పెద్ద కుమారుడు గౌరీ శంకర్ గతంలో చనిపోగా చిన్న కుమారుడు కుమార్ పని చేస్తున్న వద్ద గోడకులి చనిపోవడంతో కుమార్ పేరుమీద ఉన్న తల్లి మాధవి ప్రమేయం లేకుండా కోడలు పేరు మీద చేసాడని ఆందోళనకు దిగారు.తహసిల్దార్ వద్దకు వెళ్ళి ఆందోళన చేశారు.భర్త ఇద్దరు కుమారులు చనిపోగా ఒక్కదాన్ని అనాథగా మారాను అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనితో తహసిల్దార్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది ఈ విషయంపై తాసిల్దార్ ఆంజనేయులు వివరణ కోరగా చట్ట ప్రకారం భర్త పేరు మీద ఉన్న ఆస్తిని అతను చనిపోతే భార్యకి చెందడం చట్టం కాబట్టి దీనికి ఎలాంటి వ్యతిరేకత రాలేదు. కాబట్టి నోటీసులు జారీ చేసి తీసిన ఆక్షేపణ రాకపోవడంతో చట్టం ప్రకారం చేశానని తెలిపారు.

## భారత ఫార్మా అమెరికా తయారీ వైపు అడుగులు

- అమెరికా ఆధారిత కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఐకాన్, సీఐఐ తెలంగాణ



**ఖైరతాబాద్, సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :** అమెరికా ఆధారిత కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఐకాన్, సీఐఐ తెలంగా ణ సంయుక్తంగా భారత దేశంలో తమ తొలి కార్య క్రమం 'ఫార్మికాన్'ను విజయవంతంగా నిర్వహిం చాయి. అమెరికా ఆధారిత తయారీ దిశలో ముం దుకు సాగే మార్గం అనే ప్రధాన థీమ్‌తో నిర్వహిం చిన ఈ కార్యక్రమంలో సీఐఐ తెలంగాణ మాజీ ఛైర్మన్ సంజయ్ సింగ్, ఎవిపిఎస్ కన్వీనర్ చక్రవర్తి మాట్లాడుతూ భారత ఫార్మా రంగం గ్లోబల్ పోటీ దారుల్లో నిలదొక్కుకోవడానికి సహనశీలత, వ్యూ హాత్మక అనుసరణ ఎంత ముఖ్యమో వివరించా రు. ఐకాన్ సీఈఓ, ఫౌండర్ భూపేంద్ర పటేల్ మాట్లాడుతూ ఐకాన్ వద్ద 30 ఏళ్లకు పైగా అనుభవం ఉందని, ఇప్పటి వరకు 300 మిలియన్ డాలర్ల విలువైన ప్రాజెక్టులు, 200 సైట్లు, 1 మిలియ న్ చదరపు అడుగులకుపైగా సదుపాయాలు పూర్తి చేశాం అన్నారు. మెడికల్ డివైసెస్, పాలసీ, ఇన్వెస్ట్ మెంట్స్, తెలంగాణ లైఫ్‌సైన్సెస్ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రావు సంకినేని మాట్లాడుతూ తెలం గాణను గ్లోబల్ స్థాయి ఫార్మా, మెడ్‌టెక్ ఇన్నోవేషన్ హబ్‌గా నిలబెట్టే ప్రభుత్వ కృషిని వివరించారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కూల్చివేత తప్పదు

- సెక్షన్ అధికారికి మెమో జారీ..
- జనం సాక్షి వార్తకు స్పందన...
- డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా...



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** నిర్మాణ అనుమతులను ఉల్లంఘించి అక్రమంగా భవనాలు నిర్మిస్తే కఠిన చర్యలు తప్పవని మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగే నిర్మాణాలను కూల్చివేస్తామని ఆమె స్పష్టం చేశారు.యాప్రాల్ నుండి జవహర్ నగర్ వెళ్లే ప్రధాన రహదారిపై ఒక వ్యక్తి నివాస భవనానికి అనుమతి తీసుకుని, వాణిజ్య భవనాన్ని నిర్మించినట్లు 'జనం సాక్షి' పత్రికలో వచ్చిన కథనంపై డిప్యూటీ కమిషనర్ స్పందించారు. టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారి సంగీత ప్రైవేట్ వ్యక్తిని పర్సనల్ అసిస్టెంట్ గా నియమించుకొని మున్సిపల్ కార్యాలయంలోనీ రికార్డు రూములో కంప్యూటర్ ముందు కూర్చోబెట్టి పనులు చేయిస్తున్నందుకు ఆమెకు మెమో జారీ చేసినట్లు తెలిపారు. రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ భవనం నిర్మించిన వ్యక్తికి టౌన్ ప్లానింగ్ అధికారులు ఆ భవనానికి నోటీసులు జారీ చేశారని, అక్రమ నిర్మాణాలను




ఉపేక్షించేది లేదని, వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే ఆ భవనాన్ని సీజ్ చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

## మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి



**బొంరాస్‌పేట, సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :** విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని మండల విద్యాధికారి హరిలాల్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని దుప్చర్ల ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేశారు. తరగతి గది పరిశీలనలో భాగంగా స్లాబ్ పై పెచ్చులు ఊడిపోవడానికి సిద్ధంగా ఉన్న తరగతి గదిని పరిశీలించి పిల్లలను తరగతి గదిలో కూర్చోబెట్టరాదని ప్రధానోపాధ్యాయుడికి సూచించారు. ఒకటవ తరగతి నుండి రెండవ తరగతి విద్యార్థులతో అక్షరమాల,సరళ పదాలు బోర్డుపై రాయించి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ సిఆర్పి సోమ్లా నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘునాథ్ అంగన్వాడీ టీచర్ అనూష తదితరులు పాల్గొన్నారు.

## వారసత్వ కట్టడాల పునరుద్ధరణలో ఇంజనీర్లే కీలకం

- అదనపు కమిషనర్ అనురాగ్ జయంతి



**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** వారసత్వ కట్టడాల పునరుద్ధరణ, సంరక్షణకు శిక్షణ దోహదం చేస్తుందనీ జీహెచ్‌ఎంసీ అదనపు కమిషనర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ఆధ్వర్యంలో కులీ కుతుబ్ షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (క్యూక్యూఎస్‌యూడిఏ), జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండిఏ, ఆర్ అండ్ బీ ఇంజనీర్లకు రెండు రోజులపాటు వారసత్వ సంరక్షణ ప్రాజెక్టుల శిక్షణ కార్యక్రమంను ఆగా ఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ (ఏకేటీసీ) సహకారంతో జీహెచ్‌ఎంసీ సమావేశ మందిరంలో నిర్వహించారు. హైదరాబాద్ ఐఎన్ టీఏసీహెచ్ కో కన్వీనర్ సజ్జాద్ షాహిద్ హైదరాబాద్ వారసత్వ నిర్మాణాలు, సంరక్షణ సూత్రాలు, నిర్మాణాల మరమ్మత్తులు, ప్రత్యేక పదార్థాల వినియోగం వంటి అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అదనపు కమిషనర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ ఇంజనీర్లకు వారసత్వ సంరక్షణపై ప్రత్యేక శిక్షణ అవసరమని, ఆన్ గ్రౌండ్ లో వారసత్వ కట్టడాల పునరుద్ధరణ పనులను అమలు చేసే కీలక పాత్ర ఇంజనీర్లదేనని, ఈ నైపుణ్యాలను పెంపొందించేందుకు శిక్షణ దోహదం చేస్తుందనీ అన్నారు. క్యూక్యూఎస్‌యూడిఏ వారసత్వ ప్రాజెక్టులకు నోడల్ ఏజెన్సీగా పనిచేస్తూ క్రియాశీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. హైదరాబాద్ లో పురాతన కట్టడాల పునరుద్ధరణ, పరిరక్షణకు ఆగాఖాన్ ట్రస్ట్ సహకారం ఎనలేనిదని కొనియాడారు. అనంతరం ఇంజనీర్లకు తెలంగాణ శాసనసభ భవనం, కుతుబ్ షాహీ టూమ్స్ వద్ద పురాతన కట్టడాల పునరుద్ధరణ, పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రాక్టికల్ ప్రదర్శనలను నిర్వహించారు. శిక్షణలో నిపుణులు ఏకేటీసీ ఇండియా సీఈఓ రతీష్ నందా, కన్సర్వేషన్ కన్సల్టెంట్ డా. బెన్నీ కురియకోస్, కన్సర్వేషన్ ఆర్కిటెక్ట్ ఉజ్వల మీనన్ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో క్యూక్యూఎస్ యుడి చీఫ్ ఇంజనీర్ బి గోపాల్, ఈఈ మహమ్మద్ వాహజుద్దిన్ పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
20 సెప్టెంబర్ 2025

# అందని ద్రాక్షగా పశువైద్యం

- డాక్టర్ అండదండలతో ప్రవేట్ వ్యక్తుల దందా
- ప్రైవేట్ వ్యక్తుల చికిత్సలతో పాడి గేదెకు ప్రాణగండం
- చికిత్సలు అందక పక్షం రోజుల క్రితం 20 మేక పిల్లలు మృతి
- దప్పుర్‌లో పాడి రైతులకు తీరని కష్టాలు



**న్యాల్‌కల్, సెప్టెంబర్ 18 (జనం సాక్షి) :** అందరూ ఉన్న.. అల్లుని నోట్లో శని అన్న చందంగా మారింది మండలంలోని పశు వైద్య సేవలు. ఓ వైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం పాడి పరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపడుతుంది. పశుపోషకులకు రాయితీ ద్వారా రుణాలు అందించి ప్రోత్సాహాన్ని అందిస్తోంది. పశుపోషణను ఆధారంగా చేసుకుని పాడి రైతులు జీవనం సాగిస్తున్నారు. పశువులు రోగాలను బారిన పడకుండా అవసరమైన వైద్య చికిత్సలు అందించాలని ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపడుతూనే ఉంది. అందుకు భిన్నంగా న్యాల్ కల్ పశు వైద్యాధికారి చర్యలతో సరైన సమయంలో అవసరమైన ఆరోగ్య చికిత్సలు అందక మూగజీవాల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది.

దప్పుర్‌లో ప్రవేట్ వ్యక్తి చికిత్సతో పాడిగేదేకు ప్రాణగండం

మండలంలోని దప్పుర్ గ్రామం, మమ్మద్ ఇర్ఫాన్ కు చెందిన పాడి గేదె పక్షం రోజులుగా తీవ్ర అనారోగ్యానికి గురైంది. గ్రామానికి చెందిన రమేష్,పాండుగౌడ్,గొల్ల విట్టల్ లకు చెందిన పలు పాడిగేదెలు, మేకలు, గొర్రెలు అనారోగ్యానికి గురయ్యాయి. స్థానికంగా పశువైద్య ఉపకేంద్రం ఉన్నప్పటికిని సేవలు అందించేందుకు వైద్యా సిబ్బంది లేకపోవడంతో ఉప కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న స్వీపర్ చేత చికిత్సలు చేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొందని బాధిత పాడి రైతులు వాపోయారు. పలుమార్లు స్థానిక వైద్యాధికారి దృష్టికి తీసుకు వెళ్లిన సకాలంలో వైద్య సేవలు అందించకపోవడంతో మండలంలోని గుంజేటి గ్రామానికి చెందిన ఓ ప్రైవేట్ వ్యక్తి, పశు వైద్యాధికారి అండదండలతో మమ్మద్ ఫరీద్ చేత రూ:500,1000,1500 చెల్లించి పలుమార్లు చికిత్సలు చేసుకున్నామని వాపోయారు, కొంతమేర నగదు చెల్లించి చికిత్సలు చేయించుకున్న ఫలితం లేకపోవడంతో స్థానిక వైద్యాధికారి సూచనల మేరకు కర్ణాటకలోని కంటాన్ ప్రాంతానికి వెళ్లి చికిత్సలు చేయించిన ఫలితం లేకుండా పోయింది. పాడిగేదే చన్నుకు మరింతగా ఇన్ఫెక్షన్ తోకడంతో మంగళవారం సాయంత్రం ఉన్నట్టుండి "చన్ను" ఉరీడి నేలవారింది. వైద్యాధికారుల నిర్లక్ష్యం, ప్రైవేట్ వ్యక్తి నిర్వహించిన చికిత్సల కారణంగానే పాడిగేదే మనుగడ ప్రాణ సంకటంగా మారిందని బాధిత రైతు మమ్మద్ ఇర్ఫాన్ వాపోయాడు. రూ:70 / 80 విలువగల గేదె.. పూటకు 4-5 లీటర్ల మేర పాలు ఇచ్చే గేదె గత వారం రోజులుగా పూటకు కనీసం 2 లీటర్ల పాలు సైతం ఇవ్వడంలేదని రైతు వాపోయాడు. స్థానిక పశు వైద్య ఉపకేంద్రానికి ప్రత్యేకంగా పశువుల డాక్టర్, సిబ్బందిని నియమించాలని బాధిత రైతుతో పాటు,పలువురు పాడిరైతులు ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగానికి విన్నవిస్తున్నారు. మూగజీవాలకు సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వహించే పశు వైద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

### పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తాం

స్థానిక పశు వైద్యాధికారితో చర్చించి దప్పుర్ గ్రామంలో పాడి పరిశ్రమ, పాడి రైతుల సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలను వెంటనే చేపడతాం. పాడి రైతులకు నష్టం కలిగించే విధంగా సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకుంటాం.

**వసంతకుమారి, జిల్లా పశు వైద్యాధికారి**

## విద్యార్థులు వారి లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి



**శివ్వంపేట, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** విద్యార్థులు వారి లక్ష్యాన్ని నిర్దేశించుకోని, ఉన్నత శికారాలకు ఎదిగి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని రైతు రక్షణ సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమొల్ల మైసయ్య యాదవ్ పేర్కొన్నారు. 2018 సంవత్సరం లో దాత లక్ష్మీ మైసయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సరస్వతి దేవి విగ్రహా వార్షికోత్సవ వేడుకల శుక్రవారం పాంబండ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉన్న సరస్వతి దేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులందరికి విగ్రహాదాత లక్ష్మీ మైసయ్య యాదవ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆ తర్వాత పాఠశాల విద్యార్థులకు పెన్నులు, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మైసయ్య యాదవ్ మాట్లాడుతూ గురువులు సూచించిన మార్గంలో పయనించినప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకోవడం జరుగుతుందని, తల్లిదండ్రుల కష్టాలను, ఆశలను వమ్ము చేయకుండా కష్టపడి చదివి గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సదన్ కుమార్, శ్రీధర్ రావు, వామన శర్మ, చెన్నానాయక్, వేణుగోపాల్ రెడ్డి, జగదీశ్వర్, శ్రీవాణి లతోపాటు విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కల్లు దుకాణాలపై చర్యకు తీసుకోండి

- అధికారులకు ముప్పిరెడ్డిపల్లి గ్రామస్థుల వినతి



**తూప్రాన్, సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :** అక్రమంగా పరిమితిని మించి మత్తు పదార్థాలతో కల్తీకల్లు తో పాటు మద్యం విక్రయిస్తున్న దుకాణాలపై చర్యలు తీసుకోవాలని మనోహరబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామస్థులు వినతిపత్రం గురువారం నాడు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నాగేష్, ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ సీఐ ముస్తఫా, తూప్రాన్ సీఐ రంగా కృష్ణ, ఎస్ ఐ సుభాష్ గౌడ్ లకు పిర్యాదు అందజేశారు.గ్రామంలో పోటాపోటీగా కల్లులో మత్తు పదార్థం కలుపుతూ మత్తు ఎక్కువ కలుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కళ్ళు దుకాణాలపై కటినంగా చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామస్థులు అందరూ కలిసికట్టుగా గ్రామ పంచాయతీ దగ్గర మత్తు పదార్థం తక్కువ కలపాలని కోరిన వేయడం లేదని తిట్టారని మాకు అధికారులు తెలుసు అంటూ ప్రజల భయాందోళనకు గురి చేస్తున్న దుకాణ దారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదే కాకుండా పర్మిషన్ తీసుకున్న చోట కాకుండా వారి ఇష్టానుసారంగా రోడ్డుపై దుకాణాలు పెడుతూ రోడ్డుకు అడ్డుగా వాహనాలు పెడుతూ రాకపోకలకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సీఎంఆర్ అందించడంలో విఫలమైన డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై చర్యలు

- రెవెన్యూ రికవరీ యాక్ట్‌ను కఠినంగా అమలు
- డిఫాల్ట్ మిల్లర్ల ఆస్తులు జప్తు చేస్తాం
- అదనపు కలెక్టర్ మాధురి




**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :** సీఎంఆర్ అందించడంలో విఫలమైన డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై చర్యలు చేసుకుంటామని అదనపు కలెక్టర్ మాధురి హెచ్చరించారు. శుక్రవారం పౌర సరఫరాల శాఖ అధికారులు, డిప్యూటీ తాసిల్దారుల, రైస్ మిల్లలతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ 2024-25, రబీ సీజన్ సిఎంఆర్ పూర్తి చేయని మిల్లర్లపై రెవెన్యూ రికవరీ చట్టం అమలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో సీఎంఆర్ అందించడంలో విఫలమైన డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ను అమలుచేసి ఆస్తులు జప్తు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడారు. జిల్లాలో సీఎంఆర్ అందించడంలో విఫలమైన డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ను కఠినంగా అమలు చేయాలని పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసిల్దార్లకు అదనపు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు డిఫాల్ట్ మిల్లర్ల పై తీసుకున్న చర్యలు వాటికి సంబంధించిన బకాయిల మొత్తం ఇప్పటికీ రికవరీ చేసిన వివరాలను ఒక్కో మిల్లు వారిగా అదనపు కలెక్టర్ సమీక్ష జరిపారు. డిఫాల్ట్ మిల్లర్ల ఆస్తులను జప్తు చేయడంతో పాటు అవసరమైతే వాటిని వేలం చేసి సీఎంఆర్ ధాన్యం నిధులు రాబట్టేలా చర్యలు చేపట్టాలని ఆమె అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సీఎంఆర్ నిధులు పూర్తిస్థాయిలో రికవరీ కావడం తప్పనిసరి అని ఈ ప్రక్రియలో ఇటువంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదన్నారు. ఇకపై ప్రతి వారం ప్రతి డిప్యూటీ తహసిల్దార్ తమ పరిధిలోని రైసుమిల్లర్ల నుండి సీఎంఆర్ రికవరీ పై సమీక్ష నిర్వహించి ప్రగతి నివేదికను అందజేయాలని ఆదేశించారు. రానున్న ఖరీఫ్ సీజన్ 2025 – 26 కు సంబంధించి రైస్ మిల్లర్లు తప్పనిసరిగా బ్యాంకు గ్యారంటీలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. సమయానికి సీఎంఆర్ డెలివరీలో పూర్తిచేసి ప్రభుత్వ నిధులను రక్షించే విధంగా కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్ , డి సి ఎస్ ఓ బాలసరోజ , పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తాసిల్దారులు జిల్లాలోని రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## నష్టపరిహారం అందజేసి రైతులను ఆదుకోవాలి

- దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలి
- మెదక్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి



**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :** జిల్లాలో గత నెలలో కురిసిన భారీ వర్షాలకు పంట పొలాల్లో ఇసుక మేటలతో పొలాలు పంట పండించుకోలేకుండా ఉన్నాయి, కాబట్టి నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం కింద ఎకరాకు రూ. 10 వేల చొప్పున ఇవ్వాలని మెదక్ మాజీ ఏం ఎల్ ఏ పద్మా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాయినిపల్లి ప్రాజెక్టు కింద కొట్టుకపోయిన కాలువల మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీరు అందించి ఆదుకోవాలనీ శుక్రవారం నాయకులు, రైతులతో కలసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ నుండి మక్త భూపతిపూర్ వెళ్లే దారిలో పుష్పల వాగు వంతెన పరిసరాలు కోతకు గురై 23 రోజులుగా 7 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయనీ పేర్కొన్నారు. ఆ గ్రామల ప్రజలు మెదక్ కు రావాలంటే మూడు రెట్లు ఎక్కువ ప్రయాణం చేయాల్సి వస్తుంది. అదే కాకుండా ఈ గ్రామాల నుండి కూరగాయలు రైతులు, కూలీలు, ప్రైవేట్ ఉద్యోగులు, ప్రజలు అను నిత్యం వస్తుంటారు కాబట్టి వీరికి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించి త్వరితగతిన మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పార్టీ తరుపున ధర్నా కార్యక్రమం నిర్వహిస్థామని హెచ్చరించారు.రాయినిపల్లి ప్రాజెక్టు వద్ద నాలుగు పది హెచ్పి మోటర్లు ఏర్పాటు చేసి డిస్టిబ్యూషన్ కెనాల్ కాల్వ ద్వారా రైతులకు సాగునీరు అందించాలని అన్నారు. లేకుంటే 2500 ఎకరాల పంటకు నష్టము వాటిల్లుతుందని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ లు మల్లికార్జున్ గౌడ్,బట్టి జగపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు,మాజీ కౌన్సిలర్లు ఆర్కే శ్రీనివాస్, భీమరి,కిషోర్, కో కన్వీనర్లు.కృష్ణ గౌడ్,లింగారెడ్డి, నాయకులు కిష్టయ్య,గట్టయ్య, ప్రభు రెడ్డి, సిద్దయ్య, షాకీర్, మోహన్ నాయక్, రవీందర్,బాలేష్, నాగమల్లు, శంకరయ్య, నాగరాజు, కండెల రవి, ఎంబిపూర్.మహేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ వ్యక్తి జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకం




**చేర్యాల, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** ప్రతి వ్యక్తి జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమని హుస్నాబాద్ ఏసీపీ ఎస్.సదానందం అన్నారు. సమాజంలో రోజురోజుకు పెరిగిపోతున్న నేరాలకు అడ్డుకట్ట వేయాలంటే అది విద్యార్థి దశలోనే క్రమశిక్షణ, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, మహిళల రక్షణకు ఉన్న చట్టాల, సైబర్ నేరాల అవగాహన, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్, నూతన చట్టాలపై అవగాహన ఉండాలని అన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకం అని అలాంటి సమయాన్ని సద్వినియోగం చేసుకున్న వారు ఉన్నత స్థాయిలో ఉంటారు, ప్రతి విద్యార్థికి ఏకాగ్రత, క్రమశిక్షణ, సెల్ఫ్ కాన్ఫిడెన్స్ చాలా ముఖ్యం అని,సమాజంలో జరిగే ప్రతి విషయం గమనించాలని ముఖ్యంగా విద్యార్థి దశలో జరిగే చెడు పరిణామాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ జీవితంలో ముందుకెళ్లాలని తెలిపారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల సిఐ శ్రీను, హుస్నాబాద్ షీటీమ్ బృందం, స్కూల్ ప్రిన్సిపల్ నరసింహాచారి, ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, బాబు తదితరులు పాల్గొన్నారు.

## 9వ రోజుకు చేరిన మహేంద్ర షోరూం ముందు నిరసన



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :** మహేంద్ర యాజమాన్యం వల్ల వికలాంగుడైన బీచుపల్లి కుటుంబానికి న్యాయం జరిగేదాకా పోరాడుతామని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మహేంద్ర కార్యాలయం ముందు హెూలీయ దాసరి బీచుపల్లి కుటుంబం చేస్తున్న ఆందోళన శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రవల్లికి చెందిన హెూలియ దాసరి బీచుపల్లి మహేంద్ర కంపెనీ నుండి వాయిదా పద్ధతుల్లో ఫోర్ వీలర్ వెహికల్ ని తీసుకోవడం జరిగిందన్నారు.వాహన స్టీరింగ్ సరిగా పనిచేయడం లేదని, వాహనం రిపేర్లకు వస్తున్నదని వాహనం తీసుకున్న రెండవ నెల నుండే బాధితుడు బీచుపల్లి యాజమాన్యం దృష్టికి తీసుకురాగా అప్పుడు,ఇప్పుడు అంటూ కాలయాపన చేస్తూ మోసం చేశారని అన్నారు. యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల,చివరికి వాహనం సరిగా పనిచేయక ప్రమాదానికి గురై బీచుపల్లి కి కుడి చేతికి ఉన్న వేళ్ళ పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. ప్రమాదం జరిగి వికలాంగుడిగా మారిన తర్వాత నైన యాజమాన్యం బాధిత కుటుంబానికి న్యాయం చేయకపోగా నీ ఇష్టం వచ్చినది చేసుకో మేము వాహనాన్ని మార్చము అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం మహేంద్ర యాజమాన్య నిర్లక్ష్యానికి దౌర్జన్యానికి నిదర్శనం అన్నారు.తనపైనే ఆధారపడ్డ కుటుంబానికి న్యాయం చేయాలని 9 రోజులుగా నిరవధిక ఆందోళన చేస్తున్నా, యాజమాన్యం చర్చలకు పిలిచి కనీసం సమస్య పరిష్కారానికి చొరవ చూపకపోవడం బాధాకరమన్నారు. యాజమాన్యంతో రాజకీయ పార్టీలు, సామాజిక, ప్రజా సంఘాల మాట్లాడగ మీ ఇష్టం వచ్చినది చేసుకోండి వినియోగదారుల పోరానికి వెళ్ళండి అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని విమర్శించారు. వినియోగదారుల నుండి లబ్ధి పొంది వారి కష్టార్జితలపై మేడలు కట్టి వినియోగదారులని ఏమాత్రం లెక్క చేయకుండా వ్యవహరిస్తున్న మహేంద్ర యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మహేంద్ర యాజమాన్యంపై తీసుకుబోయే చర్యల ద్వారా పేదలు, నిరక్షరాస్యలను చూసి మోసం చేస్తున్న అన్ని ప్రైవేటు కంపెనీలకు, యాజమాన్యాలకు ఇది ఒక గుణపాఠం కావాలన్నారు.జిల్లా కలెక్టర్,ఎస్పీ సైతం స్పందించాలని, బాధితులు చేస్తున్న పోరాటంలో న్యాయం ఉందని న్యాయం అందరికీ సమానంగా దక్కాలని అగ్రకులాలకు ఒకరకమైన న్యాయం, అట్టడుగు కులాలకు ఇంకో న్యాయం ఉందంటే అందులో అర్థం లేదన్నారు. తక్షణమే మహేంద్ర యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, పీచుపల్లి కి కొత్త వాహనాన్ని అందించాలని, నష్టపరిహారం కింద 5 లక్షలు అందించాలని డిమాండ్ చేశారు.బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు చేస్తున్న ఆందోళనకు తాము సంపూర్ణ మద్దతు ప్రకటించి వారు చేసే కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతామని తెలిపారు. ఈ ఉద్యమంలో అన్ని కులసంఘాలు, సామాజిక, ప్రజాసంఘాలు,రాజకీయ పార్టీలను భాగస్వామ్యం చేయాలని కుటుంబ సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ ఫోరం నాయకులు మోహన్ రావు,తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కోశాధికారి సంకర ప్రభాకర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ, టిఆర్ఎస్వి జిల్లా కన్వీనర్ కుర్వ పల్లయ్య,పివైఎల్ జిల్లా అధ్యక్షుడు దానయ్య,డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ఉప్పేర్ అంజి, హెూలీయ దాసరి సంఘం జిల్లా అధ్యక్షుడు ఉప్పు అంజి, ప్రధాన కార్యదర్శి కొండల్, గద్వాల టౌన్ కోశాధికారి అంజి, ఎర్రవల్లి అధ్యక్షుడు ఎస్.రాజు,ఎర్రవల్లి ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, గద్వాల టౌన్ ప్రచార కార్యదర్శి కొండల్, ఎర్రవల్లి ప్రధాన కార్యదర్శి ఏ కొండయ్య, నడిగడ్డ యూత్ గద్వాల మండలం కన్వీనర్ షరీఫ్, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు తోపాటు కార్యకర్తలు, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు యూనివర్సిటీలో ఎంబీఏ డ్యూయల్ స్పెషలైజేషన్ కల్పించాలి



**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పాలమూరు యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో ఎం.బీ.ఏ విభాగంలో డ్యూయల్ స్పెషలైజేషన్ కి అవకాశం కల్పించాలని యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ. పి. రమేష్ బాబు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ.బీ.వీ.పీ యూనివర్సిటీ కార్యదర్శి రవితేజ మాట్లాడుతూ, "ప్రస్తుతం ఎంబీఏ విద్యార్థులకు ఒకే స్పెషలైజేషన్ అవకాశం మాత్రమే ఉంది. పోటీ ప్రధానమైన ఈ కాలంలో ఒకేసారి రెండు స్పెషలైజేషన్‌లు చేయగలగడం ద్వారా విద్యార్థులు మల్టీ స్కిల్స్ సాధించగలరు. దీని ద్వారా ఉద్యోగ అవకాశాలు పెరిగి ఎడ్యుకేషనల్ అన్‌ఎంప్లాయిమెంట్ సమస్య తగ్గుతుంది" అని పేర్కొన్నారు. అదే విధంగా విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు డ్యూయల్ స్పెషలైజేషన్ సువర్ణావకాశం అవుతుందనీ, యూనివర్సిటీ విద్యార్థుల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ యూనివర్సిటీ జాయింట్ సెక్రటరీ భాను, నాయకులు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అవసరాల కోసం భూమి తీసుకున్నారు..
# డబ్బులు ఇవ్వడం మరిచారు..

- ప్రభుత్వ ఆస్తులను జప్తు చేసుకోవచ్చని తీర్పునిచ్చిన కోర్టు..
- భూపాలపల్లి ఆర్డీవో ఆఫీసు సొమ్మును జప్తు చేసుకున్న బాధితులు..





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రభుత్వ అవసరాల కోసం భూమి తీసుకున్నారు. కానీ బాధితులకు డబ్బులు ఇవ్వడం మరిచారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న బాధితులు కోర్టును ఆశ్రయించగా, కోర్టు ప్రభుత్వ ఆస్తులను స్వాధీనం చేసుకునే అవకాశం కల్పిస్తూ తీర్పునిచ్చింది. ఈ మేరకు లాయర్ సహాయంతో బాధితులు శుక్రవారం భూపాలపల్లి ఆర్డీవో ఆఫీస్ లోని సొమ్మును జప్తు చేసుకున్నారు. స్థానికంగా సంచలనాత్మకంగా మారిన ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి.

గోరికొత్తపల్లి మండలం చిన్నకోడెపాకకు చెందిన కుంటపల్లి విజయలక్ష్మి , కుసుంబ నప్పిన్న, పెండ్యాల వసంతల వారసత్వ భూమి 11ఎకరాల 22 గుంటలను ప్రభుత్వ అవసరాల కోసం 1988 కు ముందు తీసుకున్నారు. ఇప్పటివరకు డబ్బులు ఇవ్వకపోవడంతో బాధితులు కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు విచారణ చేపట్టిన కోర్టు సానుకూలంగా స్పందిస్తూ ప్రతి సంవత్సరం 12 శాతం వడ్డీతో కలిపి మొత్తం సుమారుగా 22 లక్షలు ప్రభుత్వ సొమ్మును జప్తు చేసుకోవచ్చని తీర్పు ఇచ్చింది. దీంతో బాధితులు లాయర్ల సహకారంతో రావాల్సిన సొమ్మును జప్తు చేయడానికి ఆర్డీఓ రవిని గత నెలలో సంప్రదించారు. సానుకూలంగా స్పందించిన ఆర్డీఓ, కలెక్టర్ తో మాట్లాడి పరిష్కరిస్తామని చెప్పారు. నెల రోజులు గడిచినా అధికారులు పట్టించుకోకపోవడంతో శుక్రవారం బాధితులు భూపాలపల్లి ఆర్డీఓ కార్యాలయానికి లాయర్ల సహాయంతో చేరుకుని ఆఫీసులో ఉన్న సొమ్మును జప్తు చేసుకున్నట్లు పోస్టర్లు అంటించారు. ఏది ఏమైనా కోర్టు తీర్పుతో భూబాధితులు ప్రభుత్వ కార్యాలయంలో ఆస్తులను జప్తు చేసుకోవడం స్థానికంగా సంచలనం రేకెత్తిస్తుంది. ఆఫీసులో సొమ్మును జప్తు చేసుకుంటే శనివారం ఆర్డీఓ కార్యాలయం పని చేస్తుందా, లేదా అనే ఊహాగానాలకు తెరలేచింది.

# అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ

- జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని.. బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో అట్రాసిటీ కేసుల పెండింగ్, పురోగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్వి వివిధ అంశాలపై చర్చించి కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.సమావేశంలో భాగంగా జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, గత సమావేశంలో చర్చించి తీసుకొన్న చర్యల గురించి వివరిస్తూ, ప్రస్తుతం 26 కేసు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పెండింగ్ ట్రయల్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అట్రాసిటీ అంశాలతో ముడిపడి ఉన్న సంఘటనల గురించి ఎప్పటికప్పుడు తమ దృష్టికి తేవాలని అన్నారు. ప్రతీ నెల తప్పనిసరిగా గ్రామాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించే సమావేశానికి తహసీల్దార్, ఎస్హెచ్ఓలు సంబంధిత శాఖల అధికారులు హాజరవ్వాలని కలెక్టర్ అన్నారు. గ్రామల్లో గుడుంబా, గంజాయి అరికట్టుటకు ఎక్సైజ్ అధికారులు శ్రద్ధ పెట్టాలని అన్నారు. కళాజాత బృందాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలను పరిగణలోకి తీసుకుని సమస్యలు పరిష్కార దిశగా కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. ఏసీపీ శుభం ప్రకాష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన ఘటనలు చోటుచేసుకున్నప్పుడు పోలీస్ శాఖ తరపున బాధితులకు తప్పనిసరిగా పూర్తి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు బిర్రు మహేందర్ మాట్లాడుతూ ప్రతినెలా సివిల్ రైట్స్ డే అధికారులు అందరు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని, నల్లబెల్లిలో ఎమ్మార్వో, ఆర్ ఐ ల మధ్య నెలకొన్న అంశంపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, అలాగే ఎస్సీ ఎస్టీలకు మానిటరీ బెనిఫిట్స్ త్వరగా వచ్చేలా చూడాలని కోరారు. అందుకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమీక్ష లో జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీ సీఈవో రాం రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య , సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మురళి , డీఈఓ రంగయ్య నాయుడు, డిడబ్ల్యుఓ రాజమణి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, ఏసీపీ లు రవీందర్, వెంకటేష్ ఎస్హెచ్వోలు విజిలెన్సు, మానిటరింగ్ కమిటీ సభ్యులు బిర్రు మహేందర్, చిన్న స్వామి, యాదగిరి, మహేందర్, విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లు వేగవంతంగా పూర్తి చేయించాలి

- జనగామ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ ఆదేశం



**జనగామ ప్రతినిధి, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిని గూగుల్ మీట్ ద్వారా సంబంధిత అధికారులతో కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు ప్రగతి సాధించాలన్నారు. జిల్లాలో 28,975 ఇందిరమ్మ ఇండ్లు చేపట్టడం జరిగిందన్నారు. ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేసేందుకు లబ్ధి దారులకు కావాల్సిన సామగ్రి ఇసుక, కంకర, సిమెంట్ ధరలను లబ్దిదారులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయిస్తూ 100% ప్రగతి సాధించాలని, ఈనెల 30వ తేదీ లోపు పూర్తి చేయాలని, సంబంధిత అధికారులు ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా చేపట్టేందుకు అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిరుపేదలకు నీడ కల్పించాలని గొప్ప ఉద్దేశంతో, పారదర్శకత తో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద చేపట్టిన ఇళ్లను పూర్తి చేయించడంలో లబ్ధిదారుల వెంట ఉండి ప్రోత్సహిస్తూ గృహ నిర్మాణాలను వేగవంతం చేయించాలన్నారు. ఇండ్ల నిర్మాణాలలో జాప్యం తగదని సాంకేతిక సమస్యలుంటే తక్షణం పరిష్కరిస్తూ లబ్ధిదారులకు ఖర్చు తగ్గించే విధంగా కృషి చేయాలన్నారు.ఈ గూగుల్ మీట్ లో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ మాతృ నాయక్, మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# నిరాధార బాలలకు విద్య అందించటమే అందరి లక్ష్యం

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**వరంగల్ బ్యూరో, సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :** వరంగల్లోని ఎనుమాముల ఎన్టీఆర్ నగర్ నందు మండల ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఇతర రాష్ట్రాల నుంచి వరంగల్ కు వలస వచ్చి తల్లిదండ్రులతోపాటు విద్యా వసతులు లేకుండా ఉండి ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా గుర్తించిన బాలలకు శుక్రవారం ఎడ్యుకేషనల్ కిట్ పంపిణీ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్రి నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఆంటీ హ్యూమన్ ట్రాఫిక్కింగ్ యూనిట్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ ఆపరేషన్ ముష్కాన్ కార్యక్రమంలో భాగంగా పోలీసు మరియు ఇతర శాఖల సహకారంతో బడి బయట ఉన్న పిల్లల్ని, బాల కార్మికులు మరియు నిరాదరణ కలిగిన పిల్లల్ని గుర్తించడం మరియు రెస్క్యూ చేయడం జరిగింది అనంతరం వారి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు అయితే పూర్తిస్థాయి పునరావాసం పిల్లలకు జరగాలంటే వారికి విద్య అందించడమే ప్రాథమిక లక్ష్యం అని దానిలో భాగంగానే ఈరోజు ఈ యొక్క పాఠశాలలో బీహార్ మరియు ఒరిస్సా ప్రాంతం నుంచి వచ్చిన సుమారు 62 మంది పిల్లల్ని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో అడ్మిట్ చేసి వారికి కావలసిన పూర్తి సహకారాలను అందించడం జరుగుతుంది తెలిపారు.ఈ సందర్భంగా హాజరైన బాలలతోటి మాట్లాడుతూ జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను పెట్టుకొని దాన్ని సాధించడానికి ప్రయత్నం చేయాలని దాన్ని సాధించడానికి చదువు అనేది ముఖ్య భూమిక పోషిస్తుందని తెలిపారు పిల్లలందరూ ఒక లక్ష్యం తో చదువుకోవాలని సూచించారు. అదేవిధంగా పిల్లల్ని ఎవరైనా తల్లిదండ్రులు గాని ,వ్యాపారస్తులు గాని పనిలో పెట్టినట్టయితే చట్టరీత్యా వారి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు .ఈ యొక్క కార్యక్రమంలో వరంగల్ ఈస్టు జోన్ డిప్యూటీ కమిషనర్ పోలీస్ అంకిత్ కుమార్ హాజరై మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటువంటి చొరవ తీసుకోవడం అనేది తెలంగాణ రాష్ట్రంలో ప్రథమం అని దీని కొనసాగింపుగా ఇతర వర్క్ సైట్లల్లో కూడా పిల్లలకందరికీ చదువుకునే లాగున పాఠశాలల్లో ఏర్పాటు చేయాలని దీనికి దిశగా ప్రయత్నం చేస్తామని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో సాంఘిక సేవా సంస్థ వరంగల్ సహాయంతో పిల్లలకు ఉచితంగా బ్యాగులు పుస్తకాలు మరియు ఇతర సామాగ్రిని అందజేశారు. ఈ వలస వచ్చిన బాలుల కొరకు ప్రత్యేకంగా డాన్ బాస్కో సహకారంతో ఇద్దరు టీచర్లను ఏర్పాటు చేశారు వారికి చదువు నేర్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమం నందు మామునూర్ ఏసీపీ వెంకటేష్ ,ఏనుమాముల ఎస్హెచ్ఓ సురేష్ కుమార్, ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఇన్స్పెక్టర్ జె శ్యాంసుందర్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ వి వసుధ ,ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ, డాన్ బాస్కో ఎన్జీవో ఫాదర్ కోసి ,సంస్థ కోఆర్డినేటర్లు ఎర్ర శ్రీకాంత్, బత్తుల కరుణ ,ఎం అజయ్ కుమార్ యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ సిబ్బంది ఎస్ ఐ సుధాకర్, శ్రీనివాస్ ,రామారావు, భాగ్యలక్ష్మి సమయుద్దీన్, పాషా మరియు ఏనుమాముల పి స్ ఎస్ ఐ లు రాజు, రాజు, సిబ్బంది, తదితరులతోపాటు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు రక్షణ కిట్లు దోహదం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** గౌడన్నలు తాటి చెట్టు ఎక్కి కల్లు తీసే సమయంలో వారికి ప్రమాదాలు జరుగకుండా ఉండటానికి కాటమయ్య రక్షణ కిట్లను తప్పనిసరిగా వినియోగించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి మండలం ఎస్.ఎం కొత్తపల్లి గ్రామ శివారు సోలిపేట తాటి వనంలో జిల్లా బీసీ సంక్షేమ, ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకున్న కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్లుగీత కార్మికులకు పూర్తి స్థాయిలో కాటమయ్య రక్షణ కిట్లను అందించే దిశగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని పేర్కొన్నారు. అనంతరం వివిధ గ్రామాల గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, గాజర్ల అశోక్ గౌడ్, కంకటి రాజవీరు గౌడ్, పెరుమాండ్ల తిరుపతి గౌడ్, ఆయా శాఖల అధికారులు, గీతాకార్మికులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో నలుగురు అరెస్టు




**మల్హర్, సెప్టెంబర్ 19(జనం సాక్షి) :** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కొత్త చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కాటారం డిఎస్పి సూర్యనారాయణ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని గట్టుపల్లి లో 1-230కేజి గంజాయితో పట్టుబడిన నలుగురు నిందితుల వివరాలను కాటారం డిఎస్పి సూర్యనారాయణ, సిఐ నాగార్జున రావు వివరాలు వెల్లడించారు. మండలంలోని గట్టుపల్లి లోని మూసివేసిన ప్రభుత్వ స్కూల్ లో నిషేధిత గంజాయి రవాణా చేసి విక్రయిస్తున్నట్లు అందిన పక్క సమాచారం మేరకు కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్, తమ సిబ్బంది తో నలుగురు యువకులను పట్టుకుని విచారించగా 1.230 కేజీల గంజాయి దొరికినట్టు తెలిపారు. నిందితుల్లో ఇద్దరు గంజాయిని ఒడిశా లోని మారుమూల ప్రాంతం నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి కొంత సేవించి మిగిలిన దాన్ని చిన్న ప్యాకెట్లుగా చేసి మరో ఇద్దరి ద్వారా విక్రయిస్తున్నట్లు తెలిపారు. నిందితుల వద్ద గంజాయి విలువ రూ 61,500/- ఉంటుందని గంజాయితో పాటు ఒక మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నిషేధిత గంజాయి రవాణా చేసి విక్రయిస్తున్న నిందితులను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహారించిన కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్, ఎస్ఐ 2రాజన్ కుమార్, పోలీస్ సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

# 35 శాతం లాభాల వాటా ప్రకటించాలి

- టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సింగరేణి భవన్ ముట్టడి



**భూపాలపల్లి, సెప్టెంబర్ 19 (జనం సాక్షి):** హైదరాబాద్ లోని సింగరేణి భవన్ ముట్టడికి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం చేస్తూ ఈ ఆర్థిక సంవత్సరం లాభాల వాటా ప్రకటించకుండా జాప్యం చేస్తున్న నేపథ్యంలో టీబీజీకేఎస్ భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బడితల సమ్మయ్య ఆధ్వర్యంలో హైదరాబాదులోని సింగరేణి భవన్ ముట్టడి చేసి దాని ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేని విధంగా లాభాలు ప్రకటించడంలో జాప్యం ఎందుకు చేస్తున్నారు దీనికి వెనుక ఉద్దేశం ఏమిటి వాస్తవ లాభాలను దాస్తున్నారా అనే సందేహాలు వెలువడుతున్నాయన్నారు. గత సంవత్సరం కూడా వచ్చిన లాభాలను తక్కువ చూపి కార్మికులను మోసం చేశారని , ఈసారి అదే పరిస్థితి కనుక జరిగితే కార్మికులకు యజమాన్యానికి తగిన బుద్ధి చెప్తారని ఘాటుగా స్పందించారు. వెంటనే సింగరేణి యాజమాన్యం లాభాలను ప్రకటించి 35% ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో రాజకీయ జోక్యం రోజురోజుకు పెరుగుతుందని వెంటనే లాభాల వాటా ప్రకటించి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేస్ నాయకులు రత్నం అవినాష్ , బి కుమార , గోవర్ధన్ , స్వామి , మల్లారెడ్డి , సురేష్ , వెంకటరజం, ప్రవీణ్ , కిషన్ , నలిగేటి రమేష్ ,మున్వార్, సరోత్తం రెడ్డి , దాదాపు 40 మంది టీబీజీకేస్ కార్యకర్తల ముట్టడించారు.

## రెవెన్యూ సదస్సు దరఖాస్తులపై విచారణ చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులపై విచారణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తహసీల్దార్లను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు, అసైన్డ్ భూముల విచారణ, భూ భారతి, 22-ఏ తదితర కీలక అంశాలపై కలెక్టర్ విస్తృతంగా సమీక్ష నిర్వహించారు.

మండలాల వారీగా దరఖాస్తుల స్థితిని తెలుసుకున్న కలెక్టర్ దరఖాస్తుల విచారణను వేగవంతం చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావాలంటే, అధికారులు స్వీకరించిన దరఖాస్తుల ఆదారంగా క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. భూ రికార్డుల ప్రామాణికతను నిర్ధారిస్తూ పారదర్శకంగా వ్యవహరించాలని, అవసరమైన సందర్భాల్లో సంబంధిత అభ్యంతరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కరించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**వరంగల్ బ్యూరో ,సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో భూభారతి దరఖాస్తులు, ప్రభుత్వ భూములపై ఆర్డీవోలు, తహసీల్దార్లతో సమీక్షా సమావేశం భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులను నిర్వహించగా నిబంధనలను అనుసరించి ఆమోదయోగ్య మైన అన్ని దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కారానికి చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూభారతి దరఖాస్తులు, ఇప్పటివరకు పరిష్కరించిన వాటి సంఖ్య, ఇంకా పరిష్కారమయ్యే దరఖాస్తులు, 22( ఏ) కిందకు వచ్చే భూములు, సాదా బైనామా, ఫారెస్ట్ భూములు, శిఖం, అసైన్డ్ భూములు, తదితర రెవెన్యూ అంశాలపై హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో మండలాల వారీగా భూభారతి దరఖాస్తులు, పరిష్కరించిన దరఖాస్తులు, ప్రభుత్వ భూములకు సంబంధించిన వివరాలను, సాదా బైనామా దరఖాస్తుల గురించి తహసీల్దార్లు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహబరీష్ మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు. జిల్లాలోని మండలాల పరిధిలో ఉన్న ప్రభుత్వ, చెరువు శిఖం, అసైన్డ్, తదితర ప్రభుత్వ భూముల వివరాలను అందజేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, తహసీల్దారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## హాస్టల్ వర్కర్ల రాస్తారోకో

- హాస్టల్ వర్కర్లతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలి
- సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి దావూద్, రత్నం రాజేందర్ డిమాండ్



**ఏటూరునాగారం, సెప్టెంబర్ 19(జనంసాక్షి) :** హాస్టల్ వర్కర్ల 6 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, జిఓ నెంబర్ 64 రద్దు చేయాలని, టైమ్ స్కేల్ అమలు చేయాలని, 8వ రోజు జాతీయ రహదారి పై రాస్తారోకో చేశారు. పోలీస్ లు నిరసనకారులను లాగి వేశారు. ఆ తర్వాత ఐటిడిఏ లోపలి గేటు వద్ద బైటాయించి పిఓ రావాలి అని నినాదాలు చేశారు. పిఓ చిత్రమిశ్ర స్పందించి ఆందోళన కారుల వద్దకు వచ్చి వినతిపత్రం తీసుకొని మీ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ దావూద్, రత్నం రాజేందర్ మాట్లాడుతూ, గత 40 సంవత్సరాలుగా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో వసతి గృహాలలో డైలీ వేజ్ ఔట్సోర్సింగ్ కాంటినిజెంట్ పేర్లతో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వాలు వెట్టి చాకిరీ చేయించుకుంటున్నాయని అన్నారు. కనీస వేతనాలు చెల్లించకుండా ఇచ్చే అరకొర వేతనాలను నెలల తరబడి చెల్లించకుండా కార్మికులను పస్తులు ఉంచుతున్నదని అన్నారు. గత ఆరు నెలలుగా వేతనాలను చెల్లించకపోతే కార్మికులు కుటుంబాలను ఏ విధంగా పోషించుకోవాలని ప్రభుత్వాన్ని గిరిజన శాఖ అధికారులను ప్రశ్నిస్తున్నాము. వెంటనే పెండింగ్ లో ఉన్న వేతనాలను కార్మికుల ఖాతాలో జమ చేయాలి. కార్మికులు ఇదివరకే తీసుకుంటున్న వేతనాలను తగ్గిస్తూ తీసుకొచ్చిన జీవో నెంబర్ 64 ను వెంటనే రద్దు చేయాలి. కనీస వేతనాలు జీవోను జిల్లా కలెక్టర్ ద్వారా గెజిట్ ప్రకారం ప్రతినెల 1వ తేదీన కార్మికుల ఖాతాలో వేతనాలు జమ చేయాలి. కార్మికులందరికీ పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్, ఇన్సూరెన్స్ ప్రమాద భీమా సౌకర్యాలను కల్పించాలి. చనిపోయిన కార్మికుల స్థానం లో పని చేస్తున్న వారికి వేతనాలు చెల్లించాలి. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ అధికారులు వెంటనే రాష్ట్ర జేఏసీతో చర్చలు జరిపి కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం కార్యచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
20 సెప్టెంబర్ 2025

# మహిళా ఆరోగ్య రక్షణకు కృషి చేయాలి

- చిన్నారులకు గర్భిణీ స్త్రీలకు పోషకాహారం అందించాలి
- సాధారణ ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించాలి
- సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** మహిళల ఆరోగ్య రక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు.శుక్రవారం చివ్వెంల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ కేంద్రం,మినీ గురుకుల పాఠశాలలను సందర్శించారు.పోషణ మాసం 2025 కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు నిర్వహిస్తున్న మెన్స్ ట్రీమింగ్ కార్యక్రమంలో భాగంగా రెండవ అంగన్వాడి కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు.అధిక పోషక విలువలున్న ఆహారాన్ని ఇంట్లో ఉన్న పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు ప్రతిరోజు ఇచ్చే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.5 ఏళ్లలోపు పిల్లలకు మెదడు అభివృద్ధి చెందే దశలో ఉంటుంది కాబట్టి మూడు నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు ఏమి నేర్పిస్తే భవిష్యత్తు అంతా అదే గుర్తుంటుందని, నిర్లక్ష్యం చేయకుండా వారికి మంచి



పోషక ఆహారం ఇస్తూ మంచి విషయాలు నేర్పించాలని సూచించారు.ఆర్ బిఎస్ కె డాక్టర్లు పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారా,ఎంత మంది గర్భిణీలు, బాలింతలు ఉన్నారనిఅడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి పిల్లలతో వారి పేర్లు, శరీర భాగాల పేర్లు, గ్రామం, జిల్లా పేర్ల గురించి పిల్లలను అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న స్వస్త్ నారీ సుశక్త్ పరిహార్ అభియన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. వైద్యాధికారులు క్షేత్రస్థాయి పర్యటన చేసినప్పుడు ఎనిమియా సమస్యతో బాధపడుతున్న వారిని గుర్తించి అంగన్వాడీల ద్వారా ప్రత్యేక పోషక ఆహారం అందే విధంగా చూడాలని సూచించారు. స్టాఫ్ హాజరు వివరాలు, ఏఎన్ సీ రిజిస్టర్, మెడిసిన్స్ అదే విధంగా హైరిస్క్ కేసెస్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈడిడి క్యాలెండరు పరిశీలించి ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు జరిగేలా క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించాలని ఆదేశించారు.అనంతరం ట్రైబల్ వెల్ఫేర్ మినీ గురుకుల బాలికల పాఠశాల సందర్శించారు.ఈ సందర్భంగా రెండో తరగతి విద్యార్థులనవతెలుగు సబ్జెక్టు చదివించగా చక్కగా చదవడంతో పాటు, రైమ్స్ వచ్చా అని అడగగా అభినయంతో సహా రైమ్స్ పాడడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.స్టోర్ రూమ్ పరిశీలించారు.కిచెన్ షెడ్ పనులను దసరా సెలవులలోపు పూర్తి చేయాలని, అలాగే ప్రాంగణంలో నిర్మిస్తున్న హాస్టల్ భవనాలను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని, తరగతి గదులలో సీలింగ్ ఫ్యాన్లు, లైట్లు మరమ్మత్తులు చేయించాలని ఇంజనీరింగ్ అధికారిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రకాష్ రావు, ఎంపీడీవో సంతోష్ కుమార్, మెడికల్ అధికారి భవాని, సిడిపిఓ శ్రీవాణి, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత, ఆర్ఐలు స్రవంతి, శ్రీను, పంచాయతీ కార్యదర్శి విక్రమ్,సూపర్వైజర్ సునీత,అంగన్వాడీ టీచర్లు ఇందిర, యమున తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ల రాంపూర్ గౌడ కులస్తులకు న్యాయం చేయాలి

- ఆర్మూర్ పోలీస్ స్టేషన్ వినతిపత్రం అందించిన జై గౌడ ఉద్యమ రాష్ట్ర కమిటీ



**ఆర్మూర్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** ఆర్మూర్ డివిజన్ ప్రాంతంలో వికృత చేష్టలకు పాల్పడుతున్న విడిసి కమిటీలను వెంటనే రద్దు చేయాలని, గౌడ కుటుంబాలకు న్యాయం చేయాలని జై గౌడ ఉద్యమ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు గుండ్రాతి నారాయణ గౌడ్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు దేగం యాదగౌడ్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలో జై గౌడ ఉద్యమ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పట్టణ పోలీస్ స్టేషన్ లో సిఐ సత్యనారాయణ గౌడ్ కి వినతి పత్రం అందించారు. చలో తాళ్లరాంపూర్ కు పిలుపునిచ్చిన తెలంగాణ, ఆంధ్ర,మహారాష్ట్ర గౌడ రాష్ట్ర కమిటీలను ఆర్మూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాళ్ల రాంపూర్ గౌడ కులస్తులకు రక్షణ కల్పించాలని,లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమ మహారాష్ట్ర కమిటీ అధ్యక్షుడు సిలివేరి నారాయణ గౌడ్, జిల్లా గౌడ యువసేన అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్,ఆర్మూర్ మండల గౌడ సంఘం అధ్యక్షుడు చేపూర్ లింగం గౌడ్, జై గౌడ ఉద్యమ రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## న్యాయవాదులపై దాడి చేసినవారిని శిక్షించాలి

- ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి



**రామన్నపేట, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** న్యాయవాద విధులను నిర్వర్తించుచున్న భోగ అనిల్ కుమార్, హనుమాన్ నాయక్ న్యాయవాదులపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో న్యాయవాదులపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని అన్నారు. ఇలాంటి దాడులను ఆపాలంటే రక్షణ చట్టం అవసరమని వెంటనే రక్షణ చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. న్యాయవాదులపై దాడులకు పాల్పడ్డ దుండగులను కఠినంగా శిక్షించాలని, న్యాయవాద రక్షణ చట్టం వచ్చేవరకు పోరాటం చేసే విధంగా న్యాయవాదులు సిద్ధం కావాలని ఆయన న్యాయవాదుల కు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షుడు పాల్వంచ జగతయ్య, జిల్లా కమిటీ సభ్యుడు యాదాసు యాదయ్య, గడ్డం నరసింహ, జితేందర్,నరేష్ తదితరులు ఉన్నారు.

## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం




**సూర్యాపేట ప్రతినిధి, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భూభారతి చట్టం- 2025 ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో భాగంగా సాదా దస్తావేజు భూములను రెగ్యులరైజేషన్ చేసి అర్హులైన రైతులకు డిజిటల్ పాస్ పుస్తకాలు జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం నుండి జిల్లాలోని నూతనకల్, మద్దిరాల మండలాల్లో పైలెట్ పద్ధతిన దీర్ఘకాల భూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామాల వారీగా షెడ్యూల్ జారీ చేస్తామని తెలిపారు.జిల్లాలో అనేక మంది రైతులు సాదా దస్తావేజులు,కాగితాల ద్వారా భూములను కొనుగోలు చేశారని, అలాగే సీలింగ్ పట్టాదారుల నుండి భూములు కొనుగోలు చేసి అప్పటి నుండి అలాంటి భూములను నిరంతరం సాగు చేస్తూ సంబంధిత రెవెన్యూ రికార్డులలో అనుభవదారులుగా నమోదవుతూ వస్తున్నారని అన్నారు.అలాంటి వారికి శాశ్వతంగా సమస్యను పరిష్కరించి సాగు హక్కులను, చట్టబద్ధత కల్పించేందుకు భూ రికార్డులను సమగ్రంగా డిజిటలైజేషన్ చేసేందుకు భూ భారతి చట్టం- 2025 ప్రకారం సాదా దస్తావేజు భూములను రెగ్యులరైజేషన్ చేసి అర్హులైన రైతులకు డిజిటల్ పాస్ పుస్తకాలు జారీచేయాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు.భూ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో భూమిని సర్వే చేసే సమయంలో రైతులు సహకరించాలని కోరారు.ప్రజలు భూమికి సంబంధించి ఏ సమస్యలు ఉన్నా సంబంధిత తహసిల్దార్ కార్యాలయంలో సరైన దస్తావేజులతో సంప్రదించాలని తెలిపారు.

# ఇసుక అక్రమంపై అధికారులు కన్నెర్ర

- జనంసాక్షి కథనంతో కదిలిన యంత్రాంగం
- పరారీలో పలువురు


చిన్నమండవలో జోరుగా అక్రమ ఇసుక రవాణా..



**చింతకాని, సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :** చింతకాని మండలంలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై ఎట్టకేలకు జిల్లా అధికారులు చర్యలు ప్రారంభించారు. డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క జోక్యం చేసుకోవడంతో స్పందించిన జిల్లా యంత్రాంగం, నిర్లక్ష్యం వహించిన తహసీల్దార్ కరుణాకర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ నాగుల్ మీరాలను గురువారం రాత్రి బదిలీ చేసింది. వారి స్థానంలో కొత్త తహసీల్దార్ బాబ్జి ప్రసాద్, ఎస్ఐ వీరేందర్ నియమితులయ్యారు. శుక్రవారం "జనం సాక్షి" లో వచ్చిన ప్రత్యేక కథనం తర్వాత అక్రమార్కుల గుండెల్లో గుబులు మొదలైంది. ఆ కథనం చూసిన అధికారులు వెంటనే చిన్న మండవ మున్నేరు వద్ద ఎంక్వైరీకి చేరుకున్నారు. ఆర్డీవో నరసింహారావుతో పాటు కొత్త తహసీల్దార్ బాబ్జి ప్రసాద్, సీఐ సాగర్, సంఘటన స్థలానికి వెళ్లి అక్కడ జరుగుతున్న ఇసుక రవాణాపై విచారణ చేపట్టారు. ప్రాథమిక దర్యాప్తులో 15 మంది ఒక ముఠాగా ఏర్పడి ఇసుక దందా సాగిస్తున్నట్టు తేలింది.

### నలుగురిపై కేసు నమోదు

ఇందిరమ్మ ఇళ్ల కోసం కూపన్ల ద్వారా ఇసుక తెచ్చుకున్న లబ్ధిదారుల వద్ద నుండి డబ్బులు వసూల్ చేస్తున్న నలుగురిపై ఇప్పటికే పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంకా కొంతమంది వసూల్ రాజాలపై కూడా పోలీసులు దృష్టి సారించినట్టు సమాచారం. ఈ కేసులో ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నారని తెలుస్తోంది.

### కొత్త అధికారులకు సవాల్

"జనం సాక్షి" కథనం వెలుగులోకి రావడంతో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్, ఎస్ఐలకు ఈ ఇసుక దందా పెద్ద సవాలుగా మారింది. నిజమైన లబ్ధిదారులకు ఇసుక అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్టు సమాచారం.

## నిమ్స్ ఆస్పత్రిలో అత్యవసర సర్జరీలకు ఎల్వోసీలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో అశ్వారావుపేట మండలం నారాయణపురం గ్రామానికి చెందిన సత్యావతి మందలపల్లి గ్రామానికి చెందిన అడప విజయలక్ష్మికి అత్యవసర సర్జరీల నిమిత్తం ఐదు లక్షల రూపాయల అవసరమవగా పరామర్శించడానికి వెళ్లిన ఎమ్మెల్యే లిజారె ఆదినారాయణలి వారి పరిస్థితిని గమనించి రెండు గంటలలో ఎల్ఓసి మంజూరు చేపించి ఆసుపత్రికి వెళ్లి వెంటనే బాధితులకు చెక్కులు అందజేశారు.

## కబేలకు తరలిస్తున్న ఆవుల కంటైనర్ స్వాధీనం



**ఉర్కొండ, సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :** గోవులను కబేలకు తరలిస్తున్న కంటైనర్ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు కల్వకుర్తి సీఐ నాగార్జున తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా కోరుకొండ మండలంలోని ఇప్పపాడు గ్రామం సమీపంలో శుక్రవారం రోజు 12 గంటల సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పార్వతీపురం నుండి హైదరాబాద్ వైపు అక్రమ గోవులను తరలిస్తున్న కంటెనర్ నంబర్ ఆర్ జె 11జి బి 8560 ని అదుపులోకి తీసుకొని చూడగా అందులో 25ఆవులు, 46దూడలు వున్నాయి. వీటికి ఎటువంటి రసీదులు లేవు.హైదరాబాద్ కీ వధించడం కొరకు కీ తీసుకొని వెళ్తున్నారు. వీటిని పట్టుకొని డ్రైవర్ షకీల్, హర్యానా ఆంధ్రప్రదేశ్కు చెందిన అసిస్టెంట్స్ దుర్గయ్య, లవరాజు నక్కపల్లి లను అరెస్ట్ చేయడం జరిగిందని ,వీటిని కొనుగోలు చేసిన వ్యక్తి రహీముద్దీన్ హైదరాబాద్ లో దిగుమతి చేసుకునే వ్యక్తి మదార్ ఇద్దరు మధ్యవర్తి కృష్ణ వీరు పరారిలో వున్నారనీ ఊర్కొండ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నాగార్జున తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి, ఏఎస్ఐ,స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి అవార్డులు గెలుచుకున్న పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్

- త్వరలో మరో 7 బ్రాంచ్‌లు ప్రారంభించనున్నాం
- జాతీయ బ్యాంకులకు సాటిగా అధునాతన సేవలు అందిస్తున్నాం
- ఖాతాదారులు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, సీఈవో సీత శ్రీనివాస్




**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :** బ్యాంకింగ్ ఫ్రాంటియర్స్, ముంబై వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జాతీయ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుల సమ్మేళనంలో పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రెండు జాతీయ అవార్డులు గెలుపొందింది. అవి బెస్ట్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఇన్ ఇండియా, బెస్ట్ కంప్లైంట్స్ ట్రాన్స్ఫర్మేషన్. గురువారం గోవాలో నిర్వహించిన సమ్మేళనంలో గోవా రాష్ట్ర సహకార శాఖ మంత్రి సుభాష్ శిరోద్కర్, నేషనల్ అర్బన్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జ్యోతింద్ర బహు మెహత చేతుల మీదుగా ఈ అవార్డులను బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, సీఈవో సీత శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు స్వీకరించారు. ఈ సందర్భంగా బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ మాట్లాడుతూ పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ రోజురోజుకి అభివృద్ధి చెందుతూ ప్రస్తుతం 15 బ్రాంచ్‌లకు విస్తరించగా, త్వరలో మరో 7 బ్రాంచ్‌లు ప్రారంభించనున్నాం అని తెలిపారు. సీఈవో సీత శ్రీనివాస్ మాట్లాడుతూ.. జాతీయ స్థాయి బ్యాంకులకు సాటిగా అధునాతన సేవలు ఖాతాదారులకు అందిస్తున్నామని, ఖాతాదారులు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. బ్యాంక్ జాతీయ అవార్డులు గెలుచుకోవడం పట్ల ఖాతాదారులు, వాటాదారులు, సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రమణ్యం, ఏలే హరిశంకర్, సురపల్లి రమేష్, రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి, కొండమడుగు ఎల్ల స్వామి, బిట్టు భాస్కర్, మక్తాల నరసింహ తదితరులు పాల్గొన్నారు. బ్యాంక్ జాతీయ అవార్డులు గెలుచుకోవడం పట్ల ఖాతాదారులు, వాటాదారులు, సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు.

# కేంద్ర ప్రభుత్వం వెంటనే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

- భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ కోటం రాజు

**చౌటుప్పల్, సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :** కేంద్రంలో ఉన్న మోడీ సర్కార్ లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆర్ కోటం రాజు అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం 4వ మహాసభలు నిర్వహించారు. ముందుగా పట్టణ కేంద్రంలోని చిన్న కొండూరు రోడ్డులో గల భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేసి ర్యాలీ ద్వారా ఫంక్షన్ హాల్ నందు మహాసభ నిర్వహించుకోవడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆర్ కోటం రాజు పాల్గొని మాట్లాడుతూ.. సిఐటియు సహకారంతో దశాబ్దాల పోరాటాల ఫలితంగా 1996 లో భవన నిర్మాణ కార్మిక చట్టం, ఐక్యత పోరాటాల పట్టిమ వలన దేశవ్యాప్తంగా వెల్ఫేర్ బోర్డు తద్వారా సంక్షేమ పథకాలను సాధించుకోగలిగామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన లేబర్ కోడ్ ల పేరుతో తొలగించేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. లేబర్ కోడ్ రద్దుకు భవన నిర్మాణ కార్మిక సంఘం. కార్మికులను ఐక్యం చేసి



నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. కార్మికులు పని సమయాలలో కార్మికులు మరణించిన, సహజ అంగవైకల్యం వంటి సంక్షేమ పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం కార్మికులకు నష్టం కలిగిస్తుందని అన్నారు. నిర్మాణంలో వాడే ముడి సరుకుల ధరలు భారీగా పెరగడంతో మధ్యతరగతి ప్రజలు, చిన్నస్థాయి బిల్డర్లు నిర్మాణాలు చేపట్టడమే మానేశారు, దీంతో నిర్మాణరంగా కార్మికులు పనులు కోల్పోయి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. తద్వారా భవన నిర్మాణరంగం సంక్షోభంలోకి నెట్టబడుతుందని అన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ క్లైమూలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 55 సంవత్సరాలు దాటిన కార్మికులకు 9000/- రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, పనిముట్లు కొనుగోలుకు ఆర్థిక సహాయం, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, అడ్డాల నిర్మాణం, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ. సంక్షేమ పథకాలు అమలులో అవినీతిని అరికట్టాలని, జిల్లా వ్యాప్తంగా కార్మికులను ఐక్యం చేసి పోరాడుతామని అన్నారు. గత పోరాటాలను సమీక్షించి, భవిష్యత్ కర్తవ్యాలను నిర్వహించేందుకు ఈ మహాసభలు ఉపయోగపడ్డాయని అన్నారు. ఈ మహాసభలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగే స్వాములు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా, ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు గోశిక కరుణాకర్, సిఐటియు జిల్లా నాయకులు ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, కూరెళ్ళ నరసింహ, చీమకండ్ల శ్రీరాములు, గుణముని రాములు, కల్వకుంట్ల శివ, కోట సంధ్యారాణి, ఆర్ మల్లేశం, రామచంద్రం, గాదె కృష్ణ, మారయ్య, జాంగిర్, నెలికంటి నరసింహ, సైదులు, బిక్షపతి, అధిక సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల రక్షణచట్టం ఏర్పాటు చేయాలి



**కోదాడ, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** న్యాయవాదుల రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని కోదాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఉయ్యాల నర్సయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా వివిధ కోర్టులో న్యాయవాదులపై జరుగుతున్న వరుస దాడులకు నిరసనగా కోదాడ కోర్టులో న్యాయవాదులు తమ విధులు బహిష్కరించారు. అనంతరం జరిగిన నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఉయ్యాల నర్సయ్య మాట్లాడుతూ.. నిన్న రంగారెడ్డి జిల్లా మంచాల పోలీస్ స్టేషన్ వద్ద న్యాయవాదులు బి. అనిల్, హనుమ నాయక్ లు ఒక 498ఏ కేసు విషయంలో మంచాల పోలీసు స్టేషన్ కు వెళ్లి వస్తుంటే కంప్లైంట్ తరపువారు న్యాయవాదులపై జరిపిన దాడిని అందరూ ఖండించాలన్నారు. సంగారెడ్డి జిల్లా కోర్టులో అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను ఏర్పాటు చేయాలని నిరాహారదీక్ష చేస్తున్న న్యాయవాదులను పోలీసులు అక్రమ అరెస్టు చేయడాని వ్యతిరేఖించాలన్నారు. న్యాయవాదులు కేవలం చట్టపరంగా కక్షిదారులు కోసం వృత్తిపరంగా పనిచేస్తారు తప్ప వారికి ఎలాంటి వ్యక్తిగత అభిష్టాలు ఉండవని వాటిని అర్థం చేసుకోకుండా దాడి చేయడం దారుణమన్నారు. న్యాయవాదులపై దాడులు అంటే అది న్యాయ వ్యవస్థ ప్రతిష్టకు, ప్రజాస్వామ్యానికి అవమానకరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి న్యాయవాదుల రక్షణ కోసం వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టం వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు నాగుబండి కృష్ణమూర్తి, యడ్లపల్లి వెంకటేశ్వర్లు, కోడూరువెంకటేశ్వరరావు, నయిమ్, రమేష్, హుస్సేన్,చలం,కె.మురళి సీనియర్ న్యాయవాదులు పాలేటి నాగేశ్వరరావు, తమ్మినేని హనుమంతరావు, రంజాన్ పాషా, సిలివేరు వెంకటేశ్వర్లు, గట్ల నర్సింహారావు, ఈదుల కృష్ణయ్య, రాజారాం, యశ్వంత్, రహీం, గోవర్ధన్, దొడ్డ శ్రీధర్, బాలయ్య, హేమలత,నాగుల్ మీరా,నాగరాజు,కోదండ పాణి,శరత్, శిల్ప తదితరులు పాల్గొన్నారు.




# ఆఖరులో నష్టాలు

### చివరి ట్రేడింగ్ సెషన్‌లో సూచీలు డౌన్



**జనంసాక్షి:**భారత స్టాక్ మార్కెట్లు వారం చివరి ట్రేడింగ్ సెషన్‌ను నష్టాలతో ముగించాయి. దీంతో మూడు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. అధిక స్థాయిలో లాభాల బుకింగ్, ఐటీ, ఎఫ్ఎంసీజీ, ప్రైవేట్ బ్యాంకింగ్ వంటి కీలక రంగాలలో బలహీనత ఈ క్షీణతకు కారణం. బీఎస్ఈ సెన్సెక్స్ 387.73 పాయింట్లు లేదా 0.47 శాతం నష్టపోయి 82,626.23 వద్ద ముగిసింది. నిఫ్టీ 50 96.55 పాయింట్లు లేదా 0.38 శాతం తగ్గి 25,327.05 వద్ద ముగిసింది. సెన్సెక్స్ కాంపోనెంట్ లలో, అదానీ పోర్ట్స్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ), భారతీ ఎయిర్ టెల్, ఎన్‌టిపిసి, ఏషియన్ పెయింట్స్ 1.13 శాతం లాభాలను నమోదు చేశాయి. మరోవైపు హెచ్‌సీఎల్ టెక్, ఐసీఐసీఐ బ్యాంక్, ట్రెంట్, టైటాన్ కంపెనీ, మహీంద్రా అండ్ మహీంద్రా 1.52 శాతం నష్టపోయాయి. విస్తృత మార్కెట్లలో నిఫ్టీ మిడ్ క్యాప్ 100, నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 సూచీలు వరుసగా 0.04 శాతం, 0.15 శాతం స్వల్ప లాభాలతో ముగిశాయి. రంగాలపరంగా, నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 1.28 శాతం లాభంతో ముగిసింది. నిఫ్టీ మెటల్, ఫార్మా, రియల్టీ సూచీలు లాభాలు పొందాయి. ఎఫ్ఎంసిజి, ఐటి, ఆటో, ప్రైవేట్ బ్యాంక్ సూచీలు 0.65 శాతం వరకు క్షీణించాయి. మొత్తంగా మార్కెట్ విస్తృతి సానుకూలంగా ఉంది. ఎన్ఎస్ఈలో లిస్ట్ అయిన 3,133 స్టాక్స్ లో 1,601 లాభాలను అందుకోగా 1,427 క్షీణించాయి. 105 మారలేదు. శుక్రవారం సెషన్ ముగిసే సమయానికి, ఎన్ఎస్ఈ-లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ 5.24 ట్రిలియన్ డాలర్లుగా ఉంది.

## ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో సకల సదుపాయాలు

**హైదరాబాద్:**హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ భారతదేశపు అత్యంత డైనమిక్ పట్టణ పర్యావరణ వ్యవస్థగా రూపాంతరం చెందుతున్నట్లు ఏఎస్‌బీఎల్ వ్యవస్థాపక సీఈఓ అజితేష్ కోరుపోల్ అన్నారు. వాణిజ్య వృద్ధికి మించి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ పట్టణ జీవనాన్ని పునర్నిర్వచిస్తోందన్నారు. ఇక్కడ 1,700 చదరపు అడుగుల 3బీహెచ్‌కే 2,000 చదరపు అడుగుల యూనిట్‌కు సమానమైన అద్దె ఆదాయాన్ని అందిస్తుందని చెప్పారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని కార్పొరేట్ కార్యాలయాల సమీపంలో నివసిస్తూ వాక్-టు-వర్క్ జీవనశైలి పెరుగుతోందని చెప్పారు. అభివృద్ధి చెందుతున్న అద్దె మార్కెట్, సాంకేతికతతో ఈ ప్రాంతం అందరి దృష్టిని ఆకర్షిస్తున్నట్లు పేర్కొన్నారు. కనెక్టివిటీ, సమీప కార్యాలయాలు, సామాజిక మౌలిక సదుపాయాలు, అద్దె రాబడి, రియల్ ఎస్టేట్ మార్కెట్‌కు ఈ ప్రాంతం కీలకంగా మారిందని చెప్పారు. కేపీహెచ్‌బీ-ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌ను అనుసంధానించే మెట్రో రాబోయే రెండో దశతో ప్రయాణికులకు మరింత మెరుగైన సర్వీసులు అందుతాయని అంచనా వేశారు. హైదరాబాద్ ఓవైపు కోకాపేట్, తెల్లాపూర్, నార్సింగి వంటి అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలతోపాటు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మౌలిక సదుపాయాలు, జీవనశైలి ప్రయోజనాలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నట్లు చెప్పారు. ఏఎస్‌బీఎల్ లాఫ్ట్ ప్రాజెక్ట్ గురించి అజితేష్ మాట్లాడుతూ ఎమర్జింగ్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మైక్రో మార్కెట్‌కు సరిపోయేలా అన్ని మౌలిక సదుపాయాలతో 5 ఎకరాల పరిధిలో ఇది విస్తరించి ఉందన్నారు. ఏఎస్‌బీఎల్ లోఫ్ట్‌లో 45 అంతస్తులతో రెండు టవర్లు ఉన్నాయని చెప్పారు. మొత్తం 894 యూనిట్లతో 1700 చదరపు అడుగుల నుంచి 1900 చదరపు అడుగుల చొప్పున ఉన్నాయని తెలిపారు.

## ఇక షాంపూ, సబ్బులు చౌక!

- బేబీ డైపర్లు, టూత్‌పేస్ట్‌లు సైతం
- రేట్ల కోతను ప్రకటించిన ఎఫ్ఎంసీజీలు

జీఎస్‌టీ తగ్గింపు ప్రయోజనాన్ని వినియోగదారులకు బదలాయిస్తూ ఎఫ్ఎంసీజీ కంపెనీలు తమ ఉత్పత్తులపై కొత్త రేట్లను తగ్గించాయి. షాంపూలు, సబ్బులు, టూత్‌పేస్ట్‌లు, టూత్‌బ్రష్‌లు, రేజర్లు, బేబీ డైపర్లు తదితర ఉత్పత్తులకు సంబంధించి కొత్త రేట్లను ప్రకటించాయి. సెప్టెంబర్ 22 నుంచి కొత్త రేట్లు అమల్లోకి రానుండడం తెలిసిందే. దీంతో ప్రోక్టర్ అండ్ గ్యాంబుల్, ఇమామీ, హెచ్‌యూఎల్ కొత్త ధరలను తమ పోర్టల్‌పై ప్రకటించాయి. పీఅండ్‌జీ విక్స్ యాక్షన్ 500 అడ్వాన్స్‌డ్ స్ట్రిప్ ధర రూ.5 తగ్గింది. ఇన్‌హేలర్ ధర సైతం ఇదే స్థాయిలో దిగొచ్చింది. వీటిపై 12 శాతం జీఎస్‌టీ 5 శాతానికి తగ్గింది. షాంపూలపై జీఎస్‌టీ 18% నుంచి 5 శాతానికి దిగొచ్చింది. డైపర్లపై జీఎస్‌టీ 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గగా, బేబీ వైప్స్‌పై 18% నుంచి 5 శాతానికి తగ్గింది. దీంతో పీఅండ్‌జీ తన ఉత్పత్తులపై ఇంతే మేర రేట్లు తగ్గించింది.

## కెరీర్ గ్యాప్ మహిళలకు శుభవార్త..

**హైదరాబాద్:**కెరీర్‌లో గ్యాప్ మహిళలకు దేశీయ ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ చక్కని అవకాశం కల్పిస్తోంది. వృత్తి జీవితానికి విరామం ఇచ్చి మళ్లీ ఉద్యోగ ప్రపంచంలో అడుగు పెట్టాలనుకుంటున్న మహిళల కోసం రీస్టార్ట్ విత్ ఇన్ఫోసిస్ అనే కొత్త రిఫరల్ ప్రోగ్రామ్ ను ప్రారంభించింది. విజయవంతమైన రిఫరల్స్‌కు రూ .50,000 వరకు రివార్డులను కూడా అందించనున్నట్లు కంపెనీ ఉద్యోగులకు అంతర్గత ఈమెయిల్ పంపింది. ఈ ప్రోగ్రామ్ కు అర్హత పొందడానికి, అభ్యర్థులు కనీసం రెండు సంవత్సరాల పని అనుభవం కలిగి ఉండాలి. కనీసం ఆరు నెలల పాటు నిరంతర కెరీర్ గ్యాప్ ఉండాలి. అర్హులైనవారిని వివిధ టెక్నాలజీల్లో డెవలపర్లు, టెక్ లీడ్‌లు, మేనేజర్లుగా నియమించుకునేందుకు ప్రయత్నిస్తోందని, దీని గురించి తెలిసిన వర్గాలను ఉటంకిస్తూ ఒక నివేదిక పేర్కొంది. ఈఎస్‌జీ విజన్ 2030లో భాగంగా 2030 నాటికి 45 శాతం మహిళా ప్రాతినిధ్యాన్ని సాధించాలని ఇన్ఫోసిస్ లక్ష్యంగా పెట్టుకుంది. తాజా ఈఎస్‌జీ నివేదిక ప్రకారం.. కంపెనీలో ప్రస్తుతం సుమారు 3,23,000 మంది ఉద్యోగులలో మహిళలు 39% ఉన్నారు. దీంతో మహిళా ఉద్యోగుల సంఖ్యను పెంచుకోవడంలో భాగంగా కంపెనీ ఈ రిఫరల్ ప్రోత్సాహకాలను అందిస్తోంది. జాబ్ లెవల్ 3 (%జీ%3) లో విజయవంతమైన నియామకాలకు రూ .10,000, జాబ్ లెవల్ 4కు రూ .25,000, జాబ్ లెవల్ 5కు రూ .35,000, జాబ్ లెవల్ 6 రెఫరల్స్‌కు రూ .50,000 రివార్డులను ఇన్ఫోసిస్ అందించనుంది.



## మారుతీ కార్ల ధరలు తగ్గాయ్!

**జనంసాక్షి:**వస్తు, సేవల పన్నుల్లో (జీఎస్‌టీ) మార్పుల నేపథ్యంలో ఆటోమొబైల్ దిగ్గజం మారుతీ సుజుకీ ఇండియా తమ వాహనాల రేట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. మోడల్‌ను బట్టి ధర తగ్గింపు రూ.1,29,600 వరకు ఉంటుంది. సెప్టెంబర్ 22 నుంచి ఈ ధరలు అమల్లోకి వస్తాయి. జీఎస్‌టీ రేట్ల తగ్గింపు ప్రయోజనాలను కస్టమర్లకు బదలాయించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ తెలిపింది. ద్విచక్ర వాహనాల యూజర్లు .. కార్లకు అప్‌గ్రేడ్ కావడంలో సహాయకరంగా ఉండేలా, జీఎస్‌టీపరంగా 8.5% తగ్గింపునకు అదనంగా, చిన్న కార్ల ధరలను మరింతగా తగ్గించినట్లు సంస్థ వివరించింది. దేశీయంగా కార్ల వినియోగం చాలా తక్కువగా ఉన్నందున మార్కెట్ దిగ్గజం హోదాలో కార్లను మరింత అందుబాటులో స్థాయిలోకి తెచ్చేందుకు తాము చొరవ తీసుకుంటున్నట్లు వర్చువల్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సందర్భంగా కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ తెలిపారు. గత కొన్నాళ్లుగా నెమ్మదిస్తున్న ఎంట్రీ లెవెల్ కార్ల సెగ్మెంట్ పుంజుకోవడానికి ధరల తగ్గింపు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.42 | ₹ 5.47 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹ 1,02,050 (22 క్యారెట్లు) | ₹ 1,11,330 (24 క్యారెట్లు) |
|---|---|

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,43,000

## హైదరాబాద్‌కు గోదావరి నీరు..

**రూ.2,085 కోట్ల కాంట్రాక్టు దక్కించుకున్న రాంకీ**



**హైదరాబాద్:** దేశంలో ప్రముఖ ఇన్‌ఫ్రా సంస్థలలో ఒకటైన రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ) నుండి రూ.2,085 కోట్ల విలువైన కాంట్రాక్ట్‌ను దక్కించుకుంది. ఈ ఒప్పందం గోదావరి తాగునీటి సరఫరా పథకం - ఫేజ్ 2 & ఫేజ్ 3 కి సంబంధించినది. ఇందులో భాగంగా మూసీ నది పునరుజ్జీవనానికి సహాయపడటానికి ఉస్మాన్సాగర్, హిమాయత్‌సాగర్ రిజర్వాయర్లను గోదావరి నీటితో నింపనున్నారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం) కింద రాంకీ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అనుబంధ సంస్థ అయిన మల్లన్నసాగర్ వాటర్ సప్లై లిమిటెడ్ ద్వారా ఈ ప్రాజెక్టును అమలు చేయనున్నారు. ఒప్పందంలో భాగంగా, రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రెండేళ్లలో నిర్మాణాన్ని చేపడుతుంది. పూర్తయిన తరువాత 10 సంవత్సరాల పాటు నిర్వహణను చూసుకుంటుంది. "ఈ ప్రాజెక్ట్ పెరుగుతున్న తాగునీటి అవసరాలను తీర్చడమే కాకుండా స్థిరమైన నీటి మౌలిక సదుపాయాలను నిర్మించాలనే మా నిబద్ధతను బలోపేతం చేస్తుంది. హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీతో భాగస్వామ్యం కావడం మాకు గర్వంగా ఉంది" అని రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ యంచర్ల రత్నాకర నాగరాజా పేర్కొన్నారు.

# ఇరకాటంలో పాక్!

### దయాది స్థావరాలు ధ్వంసమయ్యాయంటూ ఒప్పుకున్న లష్కరే తాయిబా



**జనంసాక్షి:**అబ్బే.. ఆపరేషన్ సిందూర్‌తో మా భూభాగంలో వేటికి డ్యామేజ్ కాలేదు. పైగా ఆపరేషన్ బనియన్ ఉల్ మర్సూస్‌తో కౌంటర్ ఆపరేషన్ చేసి భారత యుద్ధ విమానాలను నేలకూల్చాం..ఇదీ ఇప్పటికీ పాకిస్థాన్ చెబుతున్న మాట. కళ్లెదుట ఉగ్రస్థావరాలు, సైనిక శిబిరాలు నేలమట్టం అయిన ఆధారాలు కనిపిస్తున్నా కూడా పాక్ ఈ వాదన నుంచి పక్కకు పోవడం లేదు. ఈ క్రమంలో పాక్‌ను ఇరకాటంలో పడేస్తున్నాయి ఉగ్రవాద సంస్థలు. భారత్ జరిపిన ఆపరేషన్ సిందూర్‌లో తమ స్థావరం ధ్వంసమైందంటూ ఇటీవల జేషే కమాండర్ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఇది చర్చలో ఉండగానే.. తాజాగా లష్కరే తాయిబా అలాంటి ప్రకటనే చేసింది. మురిద్కే‌లో తమ స్థావరం భారత దాడుల్లో నాశనమైందంటూ ఎల్ఈటీ కమాండర్ ఖాసిమ్ అంగీకరించాడు. ఈ మేరకు ఓ వీడియో సైతం అతను పోస్ట్ చేశాడు. ఇది మళ్లీ నిర్మాణంలో ఉంది. అల్లా కృపతో ఇది ముందుకన్నా పెద్దదిగా నిర్మించబడుతుంది. ఈ శిబిరంలో ముజాహిదీన్, తాలిబులు శిక్షణ పొందారని కూడా వెల్లడించాడు. అయితే.. పాకిస్తాన్ ప్రభుత్వం ఈ భవనం ఉగ్రవాద కార్యకలాపాలకు ఉపయోగించడంలేదని చెబుతున్నప్పటికీ.. డిప్యూటీ చీఫ్ సైఫుల్లా కసూరీ మరో వీడియోలో పాక్ ప్రభుత్వం, ఆర్మీ ఈ కేంద్రాన్ని పునర్నిర్మించేందుకు నిధులు అందించాయని చెప్పడం కొసమెరుపు. దీంతో.. తమ భూభాగంలో ఉగ్ర స్థావరాలే లేవంటూ అసత్యాలు వల్లెవేస్తోన్న పాక్ ముసుగు తొలగిందని, ఉగ్ర సంస్థల బహిరంగ ప్రకటన చెంపపెట్టుగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ 2025 మే 7న భారత సాయుధ దళాలు చేపట్టిన మెరుపు దాడి. ఇది పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై జరిపారు. త్రివిధ దళాలు సంయుక్తంగా ఈ దాడిలో పాల్గొన్నాయి. ఈ దాడితో లష్కరే తోయిబా, జైష్-ఏ-మొహమ్మద్ వంటి సంస్థల మౌలిక సదుపాయాలు ధ్వంసమయ్యాయి.

## రాజకీయాల్లో జోక్యం చేసుకోను

- కేథలిక్ చర్చి, వలసలపై మాత్రం మాట్లాడుతా
- మొట్టమొదటి ఇంటర్వ్యూలో పోప్ లియో వెల్లడి




**రోమ్:** అగ్రరాజ్యం అమెరికా రాజకీయాల్లో జోక్యం చేసుకునే ఉద్దేశం తనకు లేదని పోప్ లియో స్పష్టం చేశారు. అయితే, ఆ దేశంలో కేథలిక్ చర్చి, వలసలకు సంబంధించిన అంశాలపై మాత్రం మాట్లాడుతానన్నారు. అమెరికాకు చెందిన మొట్టమొదటి పోప్‌గా చరిత్ర సృష్టించిన లియో మొదటిసారిగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మతబోధకులపై లైంగిక వేధింపుల ఆరోపణలు, ఎల్జీబీటీక్యూ ప్లస్ కేథలిక్కులు, వాటికన్-చైనా సంబంధాలు సహా పలు అంశాలపై మాట్లాడారు. వాటికన్ కరస్పాండెంట్ ఎలిస్ అన్ అల్లెన్‌కు ఇచ్చిన ఈ ఇంటర్వ్యూ గురువారం ప్రచురితమైంది. 'కేథలిక్ చర్చిలోకి అందరూ ఆహ్వానితులే'అంటూ ఎల్జీబీటీక్యూ ప్లస్ కేథలిక్కులను ఉద్దేశించి దివంగత పోప్ ఫ్రాన్సిస్ ఇచ్చిన సందేశాన్ని తానూ స్వీకరిస్తున్నానన్నారు. లైంగిక సంబంధ అంశాల్లో చర్చి వైఖరి మారడానికి దాదాపుగా అవకాశమేలేదని స్పష్టం చేశారు. హోమోసెక్సువల్ వ్యక్తులను కూడా గౌరవించాలని కేథలిక్ చర్చి చెబుతోందన్నారు. అయితే, స్వలింగ వివాహాన్ని చర్చి వ్యతిరేకిస్తుందన్నారు. వివాహం ఆడ, మగ జరగాల్సిందని స్పష్టంగా చెబుతోందని పోప్ లియో అన్నారు. చైనాతో సంబంధాలపై ఆయన..బిషప్పుల నియామకంపై 2018లో చైనాతో చేసుకున్న వివాదాస్పద ఒప్పందంలో సమీప భవిష్యత్తులో మార్పులు జరిగే అవకాశం లేదని భావిస్తున్నానన్నారు. చైనాలో వివిధ చర్చిల పరిధిలో ఉన్న కోటికి పైగా కేథలిక్కులను ఏకం చేసే లక్ష్యంతో పోప్ ఫ్రాన్సిస్ హయాంలో వాటికన్ ఈ ఒప్పందం కుదుర్చుకుంది. చర్చిల్లో లైంగిక వేధింపుల కుంభకోణాలను ప్రస్తావించిన పోప్ లియో..నిజంగా ఇదో సంక్షోభమన్నారు. బాధితుల్లో 90 శాంత వరకు ముందుకొచ్చి తన ఆరోపణలు చేస్తున్నారని, వీరి సాంత్వన కలిగించే విషయంలో చర్చి వ్యవస్థ ఒక పరిష్కారాన్ని కనుగొనలేకపోయిందని చెప్పారు. అదే సమయంలో మతబోధకుల హక్కులను కూడా గౌరవించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రపంచ వ్యవహారాలపై అమెరికా పలుకుబడి గణనీయంగా ఉందన్న లియో..కేథలిక్ చర్చి వలసలను కూడా ఒక ముఖ్యమైన అంశంగానే భావిస్తోందని స్పష్టం చేశారు. ట్రంప్ ప్రభుత్వ వలసదారుల వ్యతిరేక చర్యలను పోప్ ఫ్రాన్సిస్ ఇచ్చిన పిలుపు మేరకు అమెరికా బిషప్పులు బహిరంగంగానే వ్యతిరేకించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తోటి మనిషిని తగు రీతిలో గౌరవించాలన్నదే తమ అభిమతమని చెప్పారు.

## విజయ్ ఇంట్లోకి చొరబడ్డ అగంతకుడు

**చెన్నై:** కోలీవుడ్ ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ ఇంట్లోకి అగంతకుడు చొరబడడం కలకలం రేపుతోంది. ఈస్ట్ కోస్ట్ రోడ్‌లోని నీలంకరైలో విజయ్ ఇంటి అగంతకుడు టెర్రస్‌పై తిరుగుతుండగా భద్రతా సిబ్బంది గుర్తించారు. అప్రమత్తమైన సిబ్బంది ఆయన నివాసంలో బాంబ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టింది. ఓ యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, 24 ఏళ్ల మానసిక సమస్యలతో బాధపడుతున్న వ్యక్తిగా పోలీసులు నిర్ధారించారు. ఈ ఘటనను సంబంధించి ఓ పోలీసు సీనియర్ అధికారి మీడియాతో మాట్లాడుతూ.. ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకుని మానసిక ఆసుపత్రికి తరలించామని పేర్కొన్నారు. గట్టి భద్రతా ఏర్పాట్లను దాటి ఆ వ్యక్తి విజయ్ ఇంట్లోకి ఎలా ప్రవేశించగలిగాడన్న దానిపై విచారణ కొనసాగుతోందని తెలిపారు. విజయ్‌కు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ భద్రతను మంజూరు చేసింది. కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్ తో ఆయనకు రక్షణ కల్పిస్తున్నారు. విజయ్.. గత శనివారం తిరుచ్చిలో రాష్ట్రవ్యాప్తంగా తన రాజకీయ పర్యటనను ప్రారంభించిన కొన్ని రోజులకే ఈ ఘటన జరగడంతో ఆయన భదత్రా విషయంలో అభిమానులు పలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.



## రష్యాలో భారీ భూకంపం.. సునామీ హెచ్చరికలు జారీ




**జనంసాక్షి:**రష్యాలో భారీ భూకంపం సంభవించింది. భవనాలు తీవ్రంగా ఊగిపోయాయి. ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. రిక్టర్‌స్కేల్‌పై భూకంపం తీవ్రత 7.8గా నమోదు అయింది. దీంతో యూఎస్ జాతీయ ఆరోగ్య సర్వీస్ విభాగం సునామీ హెచ్చరికలు జారీ చేసింది. ప్రాణ, ఆస్తి నష్టంపై స్పష్టత రావాల్సి ఉంది. పెట్రోపావ్లోవ్స్-కామ్చాట్స్కీ రీజియన్‌లో గురువారం అర్ధరాత్రి దాటాక ప్రకంపనలు సంభవించాయి. భూకంపం కేంద్రం 10 కి.మీ దూరంలో ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. అనంతరం స్వల్ప వ్యవధిలో మరో ఐదుసార్లు స్వల్ప ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. రష్యాలో తరచూ భూకంపాలు సంభవించడానికి ప్రధాన కారణం-అది పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్ లో భాగంగా ఉండటం. ఇది భూమి మీద అత్యంత చురుకైన భూకంప, అగ్నిపర్వత ప్రాంతం. ప్రధానంగా కమ్చట్కా ద్వీపకల్పం ప్రాంతం పసిఫిక్ ప్లేట్-యూరేషియన్ ప్లేట్ మధ్య ఉంది. ఇవి ఒకదానిని మరొకటి గుద్దుతూ కదలడం వల్ల భూకంపాలు ఏర్పడతాయి. ఇదిలా ఉంటే.. ఇటు ఇండోనేషియాలోనూ 6.1 తీవ్రతతో భూకంపం సంభవించింది. సెంట్రల్ పపువా ప్రావిన్స్‌లో శుక్రవారం వేకువ జాము సమయంలో ప్రకంపనలు వచ్చినట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. 28 కి.మీ దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు వెల్లడించింది. అయితే ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లలేదని సమాచారం.

## ఏపీ మద్యం కుంభకోణం కేసులో 'ఈడీ' సోదాలు

**న్యూఢిల్లీ:** ఏపీ మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ సోదాలు చేపట్టింది. దేశవ్యాప్తంగా 20 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించింది. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, తంజావూరు, సూరత్, రాయ్‌పుర్, దిల్లీ, ఆంధ్రప్రదేశ్‌లలో ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. ప్రభుత్వ ఖజానాకు రూ.4000 కోట్ల నష్టం వాటిల్లిందని సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు చేపట్టింది. సోదాల్లో పలు కీలకమైన దస్త్రాలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

## మరోసారి యూకే కోర్టుకు నీరవ్ మోదీ

**లండన్(జనంసాక్షి):**భారతీయ బ్యాంకులను రూ.వేల కోట్ల మేర మోసం చేసిన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ దేశం నుంచి పారిపోయి బ్రిటన్‌లో తలదాచుకుంటున్న విషయం తెలిసిందే. అతడిని స్వదేశానికి రప్పించేందుకు భారత్ తీవ్రంగా ప్రయత్నిస్తున్న క్రమంలో.. తన అప్పగింతకు సంబంధించిన కేసును తిరిగి ప్రారంభించాలని కోరుతూ నీరవ్ మరోసారి యూకే కోర్టును ఆశ్రయించారు అతడి అభ్యర్థనను అంగీక రించిన లండన్ న్యాయస్థానం కేసుపై విచారణ జరపనుంది. నీరవ్ తన పిటిషన్‌లో తనను భారత్‌కు అప్పగిస్తే దేశంలోని బహుళ విచారణ సంస్థలు విచారణ పేరుతో చిత్రహింసలకు గురిచేస్తాయని పేర్కొంటూ పలు ఆధారాలు సమర్పించినట్లు తెలుస్తోంది. నీరవ్ మోదీ తన న్యాయబృందం ద్వారా.. తనను భారత్‌కు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ అప్పీల్‌ను తిరిగి ప్రారంభించాలని కోరుతూ యూకేలోని వెస్ట్‌మినిస్టర్ కోర్టులో దరఖాస్తు చేసినట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. దీనిపై విచారణ జరపడానికి కోర్టు అంగీకరించిందని..అయితే విచారణ తేదీని కోర్టు ఇంకా నిర్ణయించాల్సి ఉందన్నాయి. నీరవ్ అప్పగింత ఉత్తర్వులు ఇప్పటికే తుదిదశకు చేరుకున్నం దున అతడి దరఖాస్తును తోసిపుచ్చాలని లండన్ కోర్టును కోరడానికి దౌత్య మార్గాల ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడించాయి.

## సుప్రీంకోర్టులో వరవరరావుకు చుక్కెదురు

**హైదరాబాద్‌లో చికిత్స తీసుకునేందుకు అనుమతి నిరాకరణ**



న్యూఢిల్లీ: విరసం నేత వరవరరావు(84)కు సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. చికిత్స విషయంలో ఆయన వేసిన ఓ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం కొట్టేసింది. భీమా కోరేగావ్ కేసులో ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద అరెస్టైన ఆయన.. కోర్టు షరతులతో ముంబైలో ఉండిపోవాల్సి వచ్చిన సంగతి తెలిసిందే. అయితే..వయోభారం, అనారోగ్య కారణాల నేపథ్యంలో హైదరాబాద్‌లో చికిత్స తీసుకునేందుకు అనుమతి కోరుతూ ఆయన పిటిషన్ దాఖలు చేశారు. ముంబైలో చికిత్సకు అధిక ఖర్చు అవుతోందని.. హైదరాబాదులో తమ బంధువులు డాక్టర్లైన నేపథ్యంలో అక్కడ చికిత్స పొందేందుకు అనుమతించాలని ఆయన పిటిషన్‌లో అభ్యర్థించారు. కానీ కోర్టు ఆ అభ్యర్థను తిరస్కరిస్తూ పిటిషన్ కొట్టేసింది. భీమా కోరేగావ్ హింస కేసులో పూణే పోలీసులు వరవరరావును ఉపా చట్టం కింద 2018 ఆగస్టు 28వ తేదీన అరెస్ట్ చేసి తలోజా జైలు(మహారాష్ట్ర)కు తరలించారు. ఆపై నెలలోపే సుప్రీం కోర్టు ఆదేశాలతో హైదరాబాద్‌లోని నివాసానికి తరలించి గృహనిర్బంధం చేశారు. మరో రెండు నెలల తర్వాత కోర్టు అనుమతితో తిరిగి తలోజా జైలుకు తరలించారు. అయితే..2020 జులైలో ఆయనకు జైలు కరోనా సోకడంతో వరవరరావుకు ఆరోగ్య సమస్యలు తీవ్రతరం అయ్యాయి. ఈ తరుణంలో.. మహారాష్ట్ర హైకోర్టు 2021 ఫిబవరిలో మెడికల్ బెయిల్ మంజూరు చేసింది. దీంతో షరతుల మీద ఆయన ముంబైలో అద్దె నివాసంలో ఉన్నారు. అటుపై 2022లో సుప్రీం కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేస్తూ.. ముంబై విడిచి వెళ్లకూడదని ఆదేశించింది. అప్పటి నుంచి ఆయన అక్కడే చికిత్స పొందుతున్నారు.

# జిల్లాను విద్యారంగంలో ఉన్నత స్థాయిలో నిలపాలి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :** జిల్లాను విద్యారంగంలో ఉన్నత స్థాయిలో నిలపాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఉపాధ్యాయులను సూచించారు.జిల్లా కలెక్టర్ శుక్రవారం విద్యా శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో నిర్వహించిన ఎఫ్ఎల్ఎన్ బోధనాభ్యాసన సామాగ్రి మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మేళాను ప్రారంభించారు. జిల్లాలోని అన్ని మండలాల నుండి 250 మంది ఉపాధ్యాయులు బోధనాభ్యాసన సామాగ్రిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతకు తగ్గట్టుగా విద్యార్థులలో విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని అన్నారు. ప్రాథమిక స్థాయిలో పునాది బలంగా ఉంటేనే ఉన్నత విద్యలో రాణించగలుగుతారని అన్నారు. పిల్లలకు తరగతి గదిలో అభ్యసన సామగ్రి తప్పనిసరిగా వినియోగించి విద్యా పట్ల ఆకర్షితులను చేయాలని అన్నారు. విద్యార్థులు వినడం కంటే నమూనాలను ప్రత్యక్షంగా చూడడం ద్వారా అధికంగా నేర్చుకోగలుగుతారని అన్నారు. చక్కటి ప్రదర్శనలను చేసిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందిస్తు పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్తలు వేణుగోపాల్,నాగవేందర్, రమణరావు, పరీక్షల కమీషనర్ బలరాం, డీసీఈబీ కార్యదర్శి లింగం,ఎంఈవో లు ఎల్లయ్య, ఆనందరావు, రాజులు, యూసఫ్, రామస్వామి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గోనారు.

# టికెట్ చార్జీలు పెరిగాయనే ప్రచారంలో వాస్తవం లేదు

- దసరా స్పెషల్ సర్వీసుల్లోనే జీవో ప్రకారం చార్జీల సవరణ : టీజీఎస్ఆర్టీసీ



**హైదరాబాద్, (జనంసాక్షి) :** పండుగుల నేపథ్యంలో బస్సు టికెట్ చార్జీలను పెంచినట్లు జరుగుతున్న ప్రచారాన్ని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఖండించింది. టికెట్ చార్జీలు పెరిగాయనే ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేసింది. ప్రధాన పండుగల సమయాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 16 ప్రకారం తిరుగు ప్రయాణంలో ఖాళీగా వచ్చే సర్వీసులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరలను సంస్థ సవరిస్తుందని పేర్కొంది. స్పెషల్ బస్సుల్లో మాత్రమే సాధారణ చార్జిలో 50 శాతం వరకు సవరణ అమల్లో ఉంటుందని వివరించింది. టీజీఎస్ఆర్టీసీలో 2003 నుంచి ఈ పద్దతి ఆనవాయితీగా వస్తోందని, ఇప్పుడే స్పెషల్ బస్సుల్లో కొత్తగా చార్జీలను సవరణ చేస్తున్నట్లు కొందరు దుష్ప్రచారం చేయడం మానుకోవా లని హితవు పలికింది.

ప్రధాన పండుగులైన సంక్రాంతి, దసరా, రాఖీ పౌర్ణమి, వినాయక చవితి, ఉగాది, తదితర సమయాల్లో హైదరాబాద్ నుంచి ప్రయాణికులు ఎక్కువగా సొంతూళ్లకు వెళ్తుంటారు. ఈ సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం నడుపుతుంది. రద్దీ మేరకు హైదరాబాద్ సిటీ బస్సులను కూడా జిల్లాలకు తిప్పుతుంది. తిరుగు ప్రయాణంలో ప్రయాణికుల రద్దీ ఉండకపోవడంతో ఖాళీగా ఆ బస్సులు వెళుతుంటాయి. ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. పండుగల సమయాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 50 శాతం వరకు టికెట్ ధరను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చింది. టీజీఎస్ఆర్టీసీలో ప్రస్తుతం 10 వేల వరకు బస్సులు సేవలందిస్తున్నాయి. పండుగ సమయాల్లో రద్దీకి అనుగుణంగా ప్రతి రోజు సగటున 500 నుంచి 1000 వరకు స్పెషల్ బస్సులను మాత్రమే సంస్థ నడుపుతుంది. ఆ స్పెషల్ బస్సుల్లో మాత్రమే జీవో ప్రకారం చార్జీల సవరణ ఉంటుంది. మిగతా రెగ్యులర్ సర్వీసుల చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు. బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో ఇప్పుడు కూడా స్పెషల్ బస్సులను సంస్థ నడుపుతోంది. రద్దీ ఎక్కువగా ఉండే ఈ నెల 20తో పాటు 27 నుంచి 30 తేదివరకు వరకు, అలాగే అక్టోబర్ 1, 5, 6 వ తేదిల్లో నడిచే స్పెషల్ బస్సుల్లోనే చార్జీల సవరణను సంస్థ చేయనుంది. ఆయా రోజుల్లో తిరిగే రెగ్యూలర్ సర్వీసుల చార్జీల్లో ఎలాంటి మార్పు చేయలేదు. పండుగల సమయాల్లో నడిచే అన్ని బస్సుల్లోనూ చార్జీలను సవరించారని కొందరు ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేస్తోంది.

# రాయికల్‌లో ఉచిత క్యాన్సర్ పరీక్షలు

### స్వచ్ఛంద సంస్థల సేవలు, ఆరోగ్యంపై అవగాహన

### మహిళల ఆరోగ్యం కీలకం.. రోటరీ క్లబ్ కృషి

**రాయికల్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** ప్రభుత్వం పెద్దన్నలా వ్యవహరిస్తూ ప్రజల ఆరోగ్య సంరక్షణకు కృషి చేస్తుండగా, రోటరీ, ఆపి వంటి స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో ఒమేగా సుశ్రుత హాస్పిటల్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్, ఆపి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో శుక్రవారం ఉదయం 11:30 గంటలకు ఉచిత మెగా క్యాన్సర్ పరీక్ష శిబిరం ప్రారంభమైంది. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రారంభించి, పరీక్షల సరళిని పరిశీలించారు. ఈ శిబిరంలో 100 మందికిపైగా మహిళలు వైద్య పరీక్షలు చేయించుకోగా, 9 మందికి మామోగ్రఫీ, నలుగురికి ఎక్స్-రే, ఇద్దరు మహిళలకు పాప్ స్మెర్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ, రోగం వచ్చాక చికిత్స కంటే ముందస్తు జాగ్రత్తలు, పరీక్షలు ఉత్తమమని తెలిపారు. రోజువారీ జీవన విధానంలో వ్యాయామం, వాకింగ్‌తో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. మూఢనమ్మకాలను నమ్మవద్దని, సైన్స్‌ను నమ్మి ముందస్తు చికిత్స ద్వారా క్యాన్సర్ నివారణ సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఒమేగా హాస్పిటల్ వైద్యులు డా. అమర్ నాథ్, డా. సుప్రీత్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, మాజీ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, అచ్యుత రావు, రోటరీ క్లబ్ అధ్యక్షులు చారి, పూర్వ అధ్యక్షులు మంచాల కృష్ణ, సిరిసిల్ల శ్రీనివాస్, టివి సూర్యం, ఎంపీడీఓ చిరంజీవి, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ నాగార్జున, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, రాయికల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. శశికాంత్ రెడ్డి, డా. ఒడ్నాల రజిత, డా. రంగనాథ్, కోల శ్రీనివాస్, రవీందర్ రావు, మాజీ ఏఎంసి చైర్మన్ గన్నె రాజిరెడ్డి, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# కజకిస్తాన్ రాయబారి హైదరాబాద్ పర్యటన



**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :** భారత్‌లోని కజకస్తాన్ రాయబారి అజమత్ యెస్కరాయేవ్ రెండు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా హైదరాబాద్‌ను సందర్శి ంచారు. ఈ పర్యటన కజకస్తాన్, తెలంగాణ మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఆరోగ్యం, విద్య, పునరుత్పాదక ఇంధనం, కనెక్టివిటీ రంగాలలో ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడే మైలురాయిగా నిలిచింది. ఈ పర్యటనలో భాగంగా అజమత్ రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో తెలంగాణ, కజకస్తాన్ మధ్య కొనసాగుతున్న వాణిజ్య, పెట్టుబడి సంబంధాలపై చర్చించారు. కీలక రంగాలలో సహకారం కోసం ఉన్న అవకాశాలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ లో ఉన్న కజకస్తాన్ రిపబ్లిక్ గౌరవ కాన్సులేట్‌ను సందర్శించారు. ఈ సందర్శనలో నగరంలోని ప్రముఖ సంస్థలు, విద్యాసంస్థలు, కార్పొరేట్ సంస్థలతో కీలక సమావేశాలు నిర్వహించారు. ఆయన సందర్శించిన ముఖ్య సంస్థల్లో కొన్ని.. ఎంఎస్ఎన్ లాబొరేటరీస్ కజకస్తాన్‌లో ఏపీఐ తయారీ యూనిట్ స్థాపనపై చర్చలు జరిపారు. అపోలో హాస్పిటల్స్ కజకస్తాన్‌లో మెడికల్ కాలేజ్ స్థాపన, వైద్య విద్య, శిక్షణ రంగాలను బలోపేతం చేయడంపై మాట్లాడారు. కిమ్స్ హాస్పిటల్స్ అధునాతన వైద్య సహకారం, శిక్షణ, ఆరోగ్య సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి కోసం భాగస్వామ్యం, నెఫ్రోప్లస్ కజకస్తాన్‌లో డయాలిసిస్ కేర్ సెంటర్లు, ప్రత్యేక వైద్య కేంద్రాలను విస్తరించడం, జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ – విమానయాన, కనెక్టివిటీ రంగాలలో భాగస్వామ్య అవకాశాలపై చర్చలు జరిపారు. వ్యాపారం, పర్యాటకం, సాంస్కృతిక మార్పిడి రంగాలను ప్రోత్సహించేందుకు చర్చలు జరిగాయి. పవర్ మెక్ – కజకస్తాన్‌లో హైబ్రిడ్ సౌర విద్యుత్ ప్రాజెక్ట్ అభివృద్ధి కోసం చర్చలు జరిగాయి. ఇది పునరుత్పాదక, స్థిరమైన ఇంధనంపై రెండు దేశాల నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

# ప్రణాళికాబద్ధంగా స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్



**జగిత్యాల, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్.ఐ.ఆర్‌పై సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఈ దూరదృష్టి సమావేశంలో పాల్గొన్నా రు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్.ఐ.ఆర్ నిర్వహణకు ముందు ప్రతి పోలింగ్ బూత్‌లో 2002 ఎస్.ఐ.ఆర్ డేటాను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటాతో పోల్చుకోవాలని సూచించారు. రెండు జాబితాల్లో సాధారణంగా ఉన్న పేర్లను మినహాయించి, 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాలని పేర్కొన్నారు. మాస్టర్ ట్రైనర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు. బీహార్, మహారాష్ట్రల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేపట్టినట్లు ప్రస్తావించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసీల్దారులు, బీఎల్ఓ సూపర్‌వైజర్లతో రెగ్యులర్ సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలు నిర్దేశించుకుని ఎస్.ఐ.ఆర్ కార్యాచరణ తయారు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జగిత్యాల, కోరుట్ల, మెట్టుపల్లి ఆర్డీఓలు మధుసూదన్, జీవాకర్, శ్రీనివాస్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్‌మోహన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా

# బతుకమ్మ సంబరాలు

- ముఖ్యఅతిథిగా హాజరైన శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొ.ఉమేష్ కుమార్ - శారద ఉమేష్
- అల్ఫోర్స్ డిగ్రీ , పీజీ కళాశాల కరస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి



**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** స్థానిక ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో కళాశాలకు చెందిన జాతీయ సేవా పథకం, కల్చరల్ క్లబ్ సంయుక్తంగా బతుకమ్మ సంబరాలను శుభం గార్డెన్స్‌లో చాలా ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలకు కళాశాల కరస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి, శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొ. యూ. ఉమేష్ కుమార్ వారి సతీమణి శారద ఉమేష్ ని ముఖ్య అతిథులుగా సాదరంగా ఆహ్వానించి, బతుకమ్మ సంబరాలను జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ముఖ్యఅతిథి ప్రొ. యూ. ఉమేష్ కుమార్ మాట్లాడుతూ... పువ్వులను పూజించే సాంస్కృతి తెలంగాణలోనే ఉందని దేశంలోని మట్టిని, నీళ్లను, గురువులను పూజించే పురాతనమైన సంస్కారం మనదని దానిని కాపాడుకోవాల్సిన అవసరం చాలా ఉందన్నారు. బతుకును గురించి, జీవన విధానాన్ని తెలియజేసే పండగే ఈ బతుకమ్మ పండగ అన్నారు. కళాశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకమైన బతుకమ్మ పండగ విశిష్టతను యావత్ ప్రపంచానికి తెలంగాణ ప్రజలు చాటాలన్నారు. విద్యార్థినులలో మన పండగల గురించి అవగాహన కల్పించి వారిలో మన సంస్కృతి స్ఫూర్తిని నింపడం కోసం ఈ బతుకమ్మ సంబరాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసినామన్నారు. విద్యార్థినులు తమ సృజనాత్మకతతో రోబోతో బతుకమ్మని నడిపించి ఆశ్చర్యపరిచారు. ముగింపు సందర్భంలో పరస్పరం వాయినాలు ఇచ్చుకొని ఆత్మీయతను, అనురాగాలను పంచుకున్నారు. తరువాత కొత్తపల్లి గ్రామంలోని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేసి సాగనంపారు. ఈ ఉత్సవాలకు శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ యు. ఉమేష్ కుమార్, శారద ఉమేష్, కళాశాల కరస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి, ప్రిన్సిపల్ గోలి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్స్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎన్.రజిత, జె. ఆంజనేయులు, సంతోష్, రమేష్ , అధ్యాపక బృందం, కల్చరల్ క్లబ్ సభ్యురాళ్ళు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

### దసరా ఉత్సవాలు గతం కంటే మరింత వైభవంగా..

# నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలి





**రామగుండం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్**

**గోదావరిఖని, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** రామగుండం నగరంలో దసరా, బతుకమ్మ ఉత్సవాలను గతంలో కంటే మరింత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ ఆదేశించారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన దసరా సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలు ఉత్సాహంగా, ఉల్లాసంగా పండుగలు జరుపుకునేలా అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు, విభాగాలు సహకరించాలని కోరారు. గత ఏడాది సింగరేణి సౌజన్యంతో జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఏడాది కూడా సింగరేణి మరింత మెరుగైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్టీపీసీ నిధులతో రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గతంలో పనులు చేపట్టినట్లు, ఈసారి కూడా ఎక్కువ నిధులు మంజూరు చేయాలని కోరారు. ఆర్ఎఫ్‌సిఎల్ కూడా ఉత్సవాల్లో భాగస్వామ్యం కావాలని సూచించారు. అవాంఛనీయ సంఘటనల నివారణకు అదనపు విద్యుత్ దీపాలు, శాంతి భద్రతల కోసం బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. స్టేడియంలో రావణ వధతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, అమ్మవారి విగ్రహాల స్థాపనలో రోడ్డుపై అంబులెన్స్‌కు దారి ఉండేలా చూడాలని సూచించారు. మండపాల కోసం రోడ్లు తవ్వడం మాని, ప్రత్యామ్నాయ మార్గాలు అనుసరించాలని, ప్రభుత్వ ఆస్తుల ధ్వంసానికి జరిమానా విధిస్తామని హెచ్చరించారు. సమ్మక్క సారలమ్మ జాతరకు శాశ్వత ఏర్పాట్లు, వేగవంతమైన సన్నాహాలు చేయాలని సింగరేణి అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జె. అరుణ శ్రీ మాట్లాడుతూ, సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సిఎల్, జెన్‌కో, ఎన్‌పిడిసిఎల్, పోలీసు విభాగాల సహకారంతో బతుకమ్మ, దసరా ఉత్సవాలను విజయవంతం చేస్తామని తెలిపారు. బతుకమ్మ ఆడే, నిమజ్జనం చేసే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం, కీలక ప్రాంతాల్లో లైటింగ్, గోదావరి నది వద్ద నిమజ్జన ఏర్పాట్లు చేస్తామన్నారు. సమావేశంలో ఎసిపి ఎం. రమేష్, సింగరేణి ఆర్‌జివన్ జిఎం లలిత్‌కుమార్, సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, డిజిఎం వరప్రసాద్, ఆర్ఎఫ్‌సిఎల్ మేనేజర్ శుక్లా, టిజిఎన్‌పిడిసిఎల్ డిఇ ప్రభాకర్, జిల్లా మత్స్య శాఖాధికారి నరేష్‌కుమార్, నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతిప్రసాద్, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు. అదే రోజు, నగర పరిశుభ్రత కోసం ఏడు స్వచ్ఛ ఆటోలను ఎంఎల్ఏ రాజ్ ఠాకూర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు రెసిడెన్సియల్ వెల్ఫేర్ సొసైటీలు ఏర్పాటు చేసుకొని, చెత్తను ఇంటి డబ్బాల్లో వేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు. అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ తెలిపిన వివరాల ప్రకారం, పదిహేనవ ఆర్థిక సంఘం నిధులతో రూ.58 లక్షలు వెచ్చించి ఈ ఆటోలను కొనుగోలు చేశారు. ప్రతి డివిజన్‌కు ఒక ఆటో కేటాయించి, చెత్తను సకాలంలో తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా, టి-జంక్షన్ వద్ద అంబేద్కర్ కూడలిలో మానవ హారం నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధుకర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శంకర్‌రావు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సంపత్, వార్డు అధికారులు, మెప్మా సిఓలు, జవాన్లు పాల్గొన్నారు.

## విశ్వశాంతి పాఠశాలలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం

**రాయికల్ సెప్టెంబర్19( జనం సాక్షి):** రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ... స్వచ్ఛతా హి సేవ” అనేది పరిశుభ్రత, పర్యావరణ బాధ్యత మరియు పౌరుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే ఒక జాతీయ ఉద్యమం, ఇది స్వచ్ఛ భారత్ అభియాన్ లో భాగంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతుంది.ఈ ప్రచారం కమ్యూనిటీలలో పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది మరియు స్వచ్ఛమైన, పరిశుభ్రమైన భారతదేశాన్ని నిర్మించడానికి ప్రజలను భాగస్వాములను చేస్తుంది. ప్రతి ప్రధానోపాధ్యాయుడు, విద్యార్థి పరిశుభ్రతపై అవగాహన కల్పించడానికి, వ్యర్థాలను సరిగ్గా వేరు చేయడానికి మరియు పరిశుభ్రమైన దేశాన్ని సృష్టించడానికి శ్రమదానం చేయడానికి ప్రతిజ్ఞ చేస్తారు.స్వచ్ఛ భారత్ మిషన్ యొక్క చొరవ అయిన 'స్వచ్ఛతా హీ సేవ', ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం, “పరిశుభ్రత అందరి పని” అనే భావనను బలోపేతం చేయడం మరియు మహాత్మా గాంధీ 150వ జయంతి వేడుకలను దేశవ్యాప్త ప్రచారంతో ముగించడం లక్ష్యంగా పెట్టుకుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ మరియు ఉపాధ్యాయులు మహేష్, రంజిత్, అప్సర్, షారూ, రజిత, సంజన, ఇందుజ, మంజుల, శ్రీజ, సౌజన్య, నిహారిక, కవిత, స్రవంతి, సాయి హర్ష, మమత,అనూష తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ డిఏలను విడుదల చేసి, పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలి

- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని టిపిటిఎఫ్ డిమాండ్



**మేడిపల్లి, సెప్టెంబర్19 (జనంసాక్షి):** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఫ్) సభ్యత నమోదులో భాగంగా మేడిపల్లి మండలంలోని పలు పాఠశాలలను సందర్శిస్తూ, సమస్యలను సేకరించడం జరిగింది. జగిత్యాల జిల్లా అధ్యక్షులు కొక్కులరామచంద్రంమాట్లాడుతూ... ఇటీవల ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెరగడం మంచి పరిణామంగా భావిస్తూ దానికి తగ్గట్టుగా మౌళిక వసతులు కల్పించాలని, అవసరమైన చోట విద్యార్థు లు ఉపాధ్యాయ నిష్పత్తికి అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డిఏలను విడుదల చేస్తూ, పిఆర్సిని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రమోషన్లలో ఖాళీలు ఏర్పడిన పాఠశాలలో విద్యా వాలంటీర్లను నియమించి విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని కోరారు

జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల గోవర్ధన్, మండలబాధ్యులు గండి రాజయ్య, మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ప్రాథమిక పాఠశాలకు,తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని ప్రాథమిక పాఠశాలలకు పిఎస్‌హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేసి, డీఈడీతో పాటు బీఈడీ అర్హత కలిగిన ఎస్జీటీ ఉపాధ్యాయులకు కూడా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానం రద్దు చేసి వెంటనే ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మాడల్ స్కూల్ ఉపాధ్యాయులకు. 010 ద్వారా వేతనాలు చెల్లించాలి, కేజీబీవీ, యూఆర్ఎస్ ఉపాధ్యాయులు మరియు సిబ్బందికి కనీసం మూలవేతనం చెల్లించాలని,మహిళా ఉపాధ్యాయుల మాదిరిగా 27 సెలవులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను అందరిని రెగ్యులర్ చేసి అందరికీ మినిమం టైం స్కేల్స్ ను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎయిడెడ్ పాఠశాల లను స్వాధీనం చేసుకొని జీరో వన్ జీరో ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. 317 జీవోలో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు, పెండింగ్‌లో ఉన్న స్పౌజ్ కేటగిరి ఉపాధ్యాయులకు వెంటనే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలో పనిచేయుచున్న స్కావెంజర్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నారాయణ మండల కార్యవర్గ సభ్యులు సంతోషమరియు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో నిర్లక్ష్యమేలా?

- పక్క నియోజకవర్గాల్లో 3,500 మంజూరు చేస్తే ఇక్కడ చేసింది 1,500 లోపే..!
- మిగిలిన ఇండ్లకు దసరాలోపు ప్రెసిడెంట్ పత్రాలు ఇచ్చి ఇండ్లకు ముగ్గులు పోయించాలి
- విలేకరుల సమావేశంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, (జనంసాక్షి) :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మంథనిఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఎన్నికై 22 నెలలు గడుస్తున్నా నియోజకవర్గంలో 22 నెలల్లో 22 ఇందిరమ్మ ఇండ్లను మంథని ఎమ్మెల్యే కట్టియ్యలేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 90 శాతానికి పైగా ఉన్న ఎస్సీ ఎస్టీ, బీసీ, ఓసీల్లోని పేద వర్గాలకు శ్రీధర్ బాబు ఏనాడు న్యాయం చేయలేదని ఆరోపించారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరీ చేస్తే ఇక్కడ మాత్రం 1,400 పై చిలుకు మాత్రమే మంజూరీ చేశారని, పక్కనే ఉన్న పెద్దపల్లిలో పూర్తి స్థాయిలో మంజూరీ చేశారని, రామగుండం నియోజకవర్గంలో కార్పోరేషన్ మినహా అన్ని మండలాల్లో మంజూరీ చేశారన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో త్వరగా పూర్తి చేయాలని స్థానిక శాసనసభ్యులు సాయం చేస్తూ పూర్తి చేసే ప్రయత్నాలు చేస్తున్నట్లు తమకు తెలిసిందన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు విలేజ్‌లను కలుపుకుని 1341ఇండ్లకు మంజూరీ పత్రాలు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. 22 నెలల్లో 22 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయని మంథని ఎమ్మెల్యే రాబోయే మూడేళ్లలో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. తమకు జవాబు చెప్పకపోయినా సమాజానికి వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి రోజు తమపై ఎలా దాడులు చేయాలే..?, పుట్ట మధును ఎలా నిలువరించి అంతం చేయాలనే ఆలోచన తప్ప చిత్తశుద్ధితో పని చేసిన దాఖలాలు లేవన్నారు. తెలంగాణాలో దసరా పండుగకు ఒక ప్రత్యేకత ఉంటుందని ప్రతి శుభకార్యాలు మొదలు పెట్టే ఆనవాయితీ ఉంటుందని,ఈ క్రమంలో మంథని ఎమ్మెల్యే చిత్తశుద్ధ ఉంటే ఈ దసరాకు ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాలు అందజేసి ఇండ్లకు ముగ్గు పోయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంబమైన మీడియా ప్రజల పక్షాల ప్రతిపక్షంలో నడువాలని, మీరు పెట్టుకునే స్టేటస్‌లు గొప్పగా ప్రజాస్వామ్యానికి కళ్లు తెరిపించే విధంగా ఉండాలని హితవు పలికారు. ఎవరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా తన చివరి శ్వాస వరకు పోరాటం చేస్తూ.. మంథని నియోజక వర్గ ప్రజలకు అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ బతుకమ్మ వేడుకల్లో సందడి చేసిన సినీ హీరో శ్రీకాంత్





### అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగను చాలా వైభవంగా జరుపుకుంటారని ప్రకృతిని ఆరాధించేటువంటి గొప్ప పండుగని ప్రముఖ సినీ హీరో శ్రీకాంత్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ తో కలిసి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో సందడిగా ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ బతుకమ్మ ఉత్సవ్ వేడుకలకు ఆత్మీయ అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి దుర్గామాత విగ్రహం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణలో బతుకమ్మ పండుగకు చాలా ప్రత్యేకత ఉన్నదని మహిళలకు చాలా విశిష్టమైనదని తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పండుగలను చాలా వైభవంగా నిర్వహించుకోవాలని తెలుపుతూ ప్రతి ఒక్కరూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కష్టపడి చదివి ఏర్పరచుకున్న లక్ష్యాలను సాధించాలని గుర్తు చేశారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అందిస్తున్నటువంటి విద్యా విధానం చాలా ఆదర్శనీయమైనదని ప్రముఖంగా విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి ధృఢ సంకల్పం చాలా ఆదర్శనీయమని కొనియాడుతూ వారి సారధ్యంలో విద్యాసంస్థలు చాలా దిగ్విజయంగా కొనసాగడమే కాకుండా విద్యార్థులకు అత్యుత్తమ భవిష్యత్తును అందజేస్తున్నదని, కరీంనగర్లో నిర్వహిస్తున్న తన చిత్ర షూటింగ్లో భాగంగా ఈ పాఠశాలకు రావడం చాలా గర్వకారణం అని, ప్రతి వృత్తిలో కష్టం ఉంటుందని ఆ కష్టం అనుభవించిన వారికి విజయం తప్పనిసరిగా వరిస్తుందని చెప్పారు.

కార్యక్రమంలో నిర్వాహకులు అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... అల్ఫోర్స్ లో సంస్కృతి సంప్రదాయం పాటించడం ఒక గొప్ప ఆనవాయితి అని ఆ ఆనవాయితిని ఈ సంవత్సరం బతుకమ్మ పండుగ ద్వారా మరోసారి పాటిం చడం జరిగినదని తెలుపుతూ సినీ రంగంలో అతి తక్కువ కాలంలో ప్రజల అభిమానాన్ని చురగొన్నటువంటి గొప్ప హీరో శ్రీకాంత్ ని ప్రముఖంగా వారి పాత్రలు చాలా విభిన్నంగా ఉంటాయని ప్రశంసించారు. ప్రతిష్టాత్మక అవార్డ్స్ పొందిన వారు భవిష్యత్తులో మరిన్ని అద్భుత సినిమాలు తీయాలని వారు కోరారు. ప్రాంగణానికి విచ్చేసినటు వంటి వారికి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి సతీమణి డాక్టర్ వనజా నరేందర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 19 (జనం సాక్షి ):** ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎన్నికల సంఘం కార్యాలయం నుండి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో అదనపు సీఈఓ లోకేష్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం ఓటరు జాభితాపై స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటాతో పరిశీలన చేసుకోవాలని తెలిపారు. ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైనర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. కేంద్ర ఎన్నికల సంగం సూచన మేరకు బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ, సూపర్ వైజర్లుతో క్రమం తప్పక సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ పూర్తి చేసేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. ఐడిఓసి కార్యాలయం నుండి పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎన్నికల సంగం మార్గదర్శకాల మేరకు ఈ నెల 24వ తేదీ వరకు స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్ , ఆర్డీవోలు, మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ట్రాలీ బోల్తా-వ్యక్తి మృతి

### మరో నలుగురికి తీవ్ర గాయాలు

**తలకొండపల్లి సెప్టెంబర్19(జనంసాక్షి):** సిమెంటు ఇటుక లోడుతో మిడ్జిల్ మండల కేంద్రం నుండి మాదాయపల్లి గ్రామానికి వస్తున్న క్రమంలో ట్రాక్టర్ అదుపుతప్పి ట్రాలీ బోల్తా కొట్టడంతో ఒక వ్యక్తి మృతి,నలుగురికి తీవ్ర గాయాలు జరిగిన ఘటన తలకొండపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై ఎ.శ్రీకాంత్ కథనం ప్రకారం.. వెల్దండ మండలం కోట్ర గ్రామానికి చెందిన దుద్దుకురి జంగయ్య (50)గత 2 నెలల నుంచి మిడ్జిల్‌లో సిమెంటు ఇటుకలు తయారీ పనులకు వెళ్తుండేవాడు.శుక్రవారం ఉదయం జంగయ్య, నలుగురు కూలీలతో సిమెంటు ఇటుకలను ఒక ట్రాక్టర్ లోడ్ చేసుకొని మాదాయపల్లి గ్రామానికి వెళ్తున్న మార్గమధ్యలో ట్రాక్టర్ అదుపుతప్పి ట్రాలీ బోల్తా కొట్టడంతో జంగయ్య తలకి బలమైన రక్త గాయం అవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మిగతా నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.వారిని చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు నిర్లక్ష్యంగా ట్రాక్టర్ నడిపిన వారణాసి రాములు, పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై ఎ.శ్రీకాంత్ తెలిపారు.



# అప్పుడూ.. ఇప్పుడూ.. అంగారికలో ఎప్పుడూ సమస్యలే..!

### సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి భరోసా

అంగారిక టౌన్ షిప్ ప్లాట్ల వేలం ద్వారా వచ్చిన మొత్తం దాదాపు 150 కోట్ల రూపాయలు బీఆర్ఎస్ ప్రభుత్వం వాడుకుంది. కనీస సదుపాయాలు కల్పించాలన్న సోయిలేక పోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ పెద్దలతో అధికారులతో మాట్లాడి సుడా చైర్మన్‌గా శాయ శక్తులా కృషి చేస్తున్నా. 2 కోట్లతో అంతర్గత రోడ్లు ఫార్మేషన్ చేశాం. 20 కోట్ల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాం. మిగిలిన 32 ప్లాట్లను విక్రయించి వచ్చిన రూపాయలతో అభివృద్ధి చేయడం కోసం కలెక్టర్ ద్వారా హౌసింగ్ విభాగం అనుమతి కోరాం.



### సౌకర్యాలు కల్పించని నాటి బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం

- జిల్లా మంత్రులు జోక్యం చేసుకోవాలని డిమాండ్
- కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట బాధితుల ధర్నా
- భవిష్యత్తులో దశలవారీగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరిక



**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** ప్రభుత్వ వెంచర్ కరీంనగర్ సమీపంలోని రామకృష్ణకాలనీలో 85 ఎకరాలలో 819 నివాస ప్లాట్లుగా చేసి "అంగారికా టౌన్షిప్" పేరిట అమ్ముకొని రూ. 147 కోట్లు గడించారని అంగారిక టౌన్షిప్ బాధితులు అన్నారు. 3 సంవత్స రాలు గడిచినా రోడ్లు, డ్రైనేజీ, నీటిసదుపాయం, విద్యుత్ సౌకర్యం, ముఖ ద్వారం, పార్కు తదితర అభివృద్ధి పనులు చేయనందుకు నిరసనగా శుక్రవా రం రోజు కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట "అంగారికా టౌన్షిప్ ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్" ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. అంగారికా టౌన్షిప్ ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎమ్. రఘు శంకర్ రెడ్డి మాట్లాడుతూ.. 3 సంవత్సరాల క్రితం ప్లాట్లు వేలం వేసి, ప్రీబిడ్ సమావేశాలు నిర్వహించిన ఆనాటి కలెక్టర్ ఆర్.వి కర్ణన్, జె.సి శ్యాంప్రసాలాల్ టౌన్షిప్‌ను కల సౌకర్యాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దు తామని హామీ ఇచ్చి కరపత్రాలు, ఫ్లెక్సీలు, పత్రిక ప్రకటనల ద్వారా ప్రచారం చేసినట్లు గుర్తుచేశారు. ప్రజల్లో భ్రమలు కల్పించినా కనీస సౌకర్యాలు కల్పించకలేకపోయారని, ఈ విషయమై ఆనాటి మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులను కలిసిన ప్రయోజనం లేకపోయిందని రఘుశంకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగారిక టౌన్షిప్ సమస్యలు పరిష్కరించాలని, జిల్లా మంత్రులు జోక్యం చేసుకోవాలని లేదా భవిష్యత్తులో దశలవారిగా తీవ్రమైన ఉద్యమాలను నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 22 మాసాలు గడిచినా అధికారులు నాయకులకు ఎన్నిమార్లు విన్నవించినా స్పందన లేకపో వడం బాధాకరమని "అంగారికా టౌన్షిప్" ప్రధాన కార్యదర్శి చందా సత్య నారాయణ విచారం వ్యక్తం చేశారు. కలెక్టర్, సుడా అధికారులు మిగిలిన 32 ప్లాట్లను ఇక్కడే అమ్మి వచ్చిన డబ్బుతో అభివృద్ధి పరుస్తామని తెలిపి, చివరకు ప్రభుత్వానికి లేఖ రాయడం కాలయాపనే కాగలదని ఆయన అన్నారు. గజం కనీస ధర రూ. 6,000 పెడితే రూ. 22,000 వరకు అమ్ముడు పోయి ప్రభుత్వం డబ్బులు పోగు చేసుకున్నదని, ప్రైవేటు వ్యక్తులు లేఅవుట్ చేస్తే డిటిసిపి, హెచ్.ఎమ్.డి.ఎ ప్రకారం లేకపోతే చర్యలకు ఉపక్రమించే ప్రభుత్వం అంగారికలో మాత్రం ఏ నిబంధనలు పాటించక ప్లాటు యజమానులను ఇబ్బందులకు గురిచేయడం భావ్యమా అని టౌన్షిప్ సలహాదారులు డా. జి. లక్ష్మణ మూర్తి, తుమ్మల రమేష్ రెడ్డి, జి. జనార్ధన్ రెడ్డి ప్రశ్నించారు. కరీంనగర్ జిల్లా మంత్రులు జోక్యం చేసుకొని ముఖ్య మంత్రితో ప్రత్యేకంగా మాట్లాడి టౌన్షిప్‌లో తక్షణమే కనీస సౌకర్యాలు కల్పించాలని అసోసియేషన్ ఉపాధ్యక్షులు తోట మోహన్ రెడ్డి, కార్యదర్శి వోరుగంటి నర్సింహారెడ్డి, కోశాధికారి మారెపల్లి మల్లారెడ్డి కోరారు. ఈ ధర్నా శిబిరంలో సుమారు 200 మంది ప్లాటు యజమానులు పాల్గొన్నారని రఘు శంకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓ.నరసింహ రెడ్డి, ఎం. మల్లారెడ్డి, జి. లక్ష్మణ మూర్తి, టి.రమేష్, జి.జనార్ధన్ రెడ్డి, 200 మంది సభ్యులు పాల్గొన్నారు.

# టైల్ జ్యువెలర్స్ గిల్డ్ అవార్డ్స్-25లో గ్లో బై కీర్తిలాల్స్‌కి అవార్డు

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :** జెన్ జీ, మిలీనియల్స్ అనుదిన విలాసవంతమైన తీరుని పునర్నిర్వచిస్తున్న వజ్రాభరణాల బ్రాండ్ అయిన గ్లో బై కీర్తిలాల్స్ పరిశ్రమలో తన తొలి అవార్డుని గెలుచుకుంది. ఈ మేరకు ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన అవార్డు ప్రధానోత్సవ వేడుకలో వాణిజ్య మంత్రిత్వ శాఖకు చెందిన డాక్టర్ ఆర్. అరుళా నందన్ చేతుల మీదుగా కీర్తిలాల్స్ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ అందుకున్నారు. ఈ అవార్డు గెలు చుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ష్టాత్మకమైన రిటైల్ జ్యువెలర్స్ గిల్డ్ అవార్డ్స్ 2025 లో ఎక్సలెన్స్ ఇన్ డిజైన్ కలర్ స్టోన్ ఇయర్ రింగ్స్ గాను గుర్తింపు పొందన్నారు. హస్తకళా పనితనా న్ని మూలంగా చేసుకుంటూనే సమకాలీన శైలిలో సరికొత్త ప్రమాణాన్ని నెలకొల్పిందని చెప్పారు. కొత్త తరం ఆభరణాల ప్రేమికుల కోసమే గ్లో బై కీర్తిలాల్స్ రూపుదాల్చిందన్నారు. పరిమితులని అధిగమిస్తూ వుండడానికి, వజ్రాలని మరింత ఉత్సాహభరితంగా, ఆధునికంగా, అర్థవంతంగా చేయడానికి ఈ గుర్తింపు మమ్మల్ని వెన్ను తట్టి ప్రోత్సహిస్తుందని చెప్పారు. గ్లో బై కీర్తిలాల్స్ షోరూంలు బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్, కొచ్చి, త్రిస్సూర్, ఈరోడ్, తిరుపూర్ లో వున్నాయని, ఆన్ లైన్లో డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు డాట్ గ్లో జువెల్స్ డాట్ కామ్‌లో పూర్తి సేకరణలు కూడా అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

# కేంద్రం నిధులను ఎమ్మెల్యే తానే తెచ్చానని చెప్పుకోవటం సిగ్గుచేటు

### మాజి ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం

**చేవెళ్ల, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** కేంద్రం ప్రభుత్వం నుంచి ఎంపీ కృషితో వచ్చే నిధులను కూడా స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య తానే తెచ్చాననిచెప్పుకోవటం సిగ్గు చేటు అని మాజీ ఎమ్మెల్యే కెఎస్.రత్నం విమర్శించారు. చేవెళ్లలో శుక్రవారం బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర నాయకులు ఎస్.ప్రభాకర్ రెడ్డి, జిల్లా నాయకులు వెంకట్ రెడ్డి, అత్తెల్లి ఆసంత్ రెడ్డి, శ్రీకాంత్ లతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. చేవెళ్ల నియోజక వర్గానికి సంబందించి మొయినాబాద్, చేవెళ్ల, శంకర్పల్లి మండలాలకు సంబంధించి సీఆర్ ఐఎఫ్ నిధులు రూ.169 కోట్ల నిధులు వివిధ రోడ్ల అభివృద్ధికోసం గత మార్చిలో విడుదలైనట్లు చెప్పారు. రోడ్లు పనులు జరిగేందుకు చర్యలు జరుగుతుంటే ఈ నిధులు తానే తీసుకు వచ్చినట్లు ఎమ్మెల్యే చేసుకోవటం సిగ్గుమాలిన రాజకీయమని మండిపడ్డారు. అభివృద్ధికోసమే పార్టీలు మారినట్లు చెప్పుకునే ఎమ్మెల్యే యాదయ్య ఏమి అభివృద్ధి చేశాడో చూపించాలన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండు కిలోమీటర్ల రోడ్డు అయినా వేశారా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన రోడ్లు పూర్తిగా గుంతలమయంగా మారి ప్రజలు నరకయాతన పడుతూ మీ ప్రభుత్వాన్ని మిమల్ని చీదరించుకుంటున్నారని తెలుసు కోవాలన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలను కూడా నిర్వహించే స్థితిలో ఈ ప్రభుత్వం లేదన్నారు. ఎన్నికలు లేకపోవటంతో గ్రామాల అభివృద్ధి నిధులు ఆగిపోయాయని చెప్పారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఏ ఎంపీ చేయలేని విదంగా నియోజకవర్గాల అభి వృద్ధికి ప్రత్యేక చొరువ చూపిస్తున్నారన్నారు. కేంద్రం నుంచి రావాల్సి న నిధులను తీసుకు వచ్చి గ్రామాల అభివృద్ధికి కేటాయిస్తున్నారని చెప్పారు. పార్లమెంట్ పరిధిలోని రైల్వే సమస్యలను పరిష్కరిస్తూ రైల్వే బ్రిడ్జిలకు నిధులు తీసుకు వస్తున్నారన్నారు. చేవెళ్ల ఎంపీగా బీజాపూర్ హైవేను అప్పుడు తీసుకు వచ్చిన ఆయనే మళ్లీ ఎంపీగా అయిన తరువాతనే పురోగతి సాదించారని దీనిపై ఈ ప్రభుత్వం నాయకులు పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి ఏదో చేసినట్లుగా గొప్పులు చెప్పుకుంటున్నారన్నారు. పరిగిలో రాడార్ ప్రాజెక్టును కూడా కేంద్రం మంజూరు చేస్తే కనీస అవగాహన లేక చెప్పుకుంటున్నారన్నారు. ట్రిబుల్‌ఆర్ రోడ్డును కూడా స్వప్రయోజనాలకోసం మార్పులు చేయటం సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో డా. మల్గారి వైభవ్ రెడ్డి, సామ మాణిక్య రెడ్డి, ఆంజనేయులు గౌడ్, గౌటూరి శంకర్ గౌడ్, ఇంద్రసేనా రెడ్డి, వెంకట్రామ్ రెడ్డి, పిసరి శ్రీకాంత్ రెడ్డి, మల్లేష్ తదితరులు ఉన్నారు.




# న్యాయవాదులకు రక్షణ చట్టం తేవాలి

- నాంపల్లి, నాగర్ కర్నూల్‌లో న్యాయవాదులపై దాడి హేయమైన చర్య
- చేతులకు సంకెళ్లతో కోర్టు ముందు న్యాయవాదుల ఆందోళన
- బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి



**సంగారెడ్డి, సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :** న్యాయవాదులకు రక్షణ చట్టం తేవాలని భార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి చేపట్టిన న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలని నిరసన దీక్ష చేయడం జరిగింది. పోలీస్ భగ్నం చేయడంతో సంగారెడ్డి న్యాయవాదులందరూ రోడ్లపై నిరసన తెలియజేయడం జరిగింది. శుక్రవారం సంగారెడ్డి కోర్టు ముందు న్యాయవాదులు విధులు బహిష్కరించి చేతులకు సంకెళ్లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ...నాంపల్లి, నాగర్ కర్నూల్ లో న్యాయవాదులపై జరిగిన దాడికి నిరసనగా సంగారెడ్డి బార్ అసోసియేషన్ న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించి చేతులకు సంకెళ్లు వేసుకొని కోర్టు ముందు ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయవాదులు రక్షణ చట్టం తేవాలని అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి న్యాయవాదులు రక్షణ చట్టం తీసుకొచ్చేవరకు ఈ ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేష్, కార్యవర్గ సభ్యులు మల్లేశం, శ్రీకాంత్, శ్రీనివాస్, మంజుల రెడ్డి, బుచ్చయ్య, సుభాష్ చందర్, నరసింహ, మాణిక్ రెడ్డి, రాములు, దత్తాత్రి, భాస్కర్ వీరితోపాటు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీరాంనగర్ ముంపు సమస్యకు పరిష్కారం

- హుస్సేన్‌సాగర్ నాలాను కలుపుతూ కాలువ నిర్మాణం
- దోమలగూడ, బాగ్‌లింగంపల్లిలో పర్యటించిన హైడ్రా కమిషనర్
- ఆశోక్‌నగర్‌లో వరద కాలువ విస్తరణకు కమిషనర్ ఆదేశం





**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** నగరంలో నీట మునిగిన లోతట్టు ప్రాంతాలను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శుక్రవారం కూడా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. బాగ్‌లింగంపల్లిలోని శ్రీరాంనగర్ కాలనీతో పాటు దోమలగూడలోని గగన్‌మహల్, అశోక్‌నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో తమ ప్రాంతాలు నీట మునుగుతున్నాయని స్థానికులు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. వర్షం పడితే వణికిపోవాల్సి వస్తోందని, బాగ్‌లింగంపల్లిలోని శ్రీరాంనగర్ కాలనీ వాసులు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ముందు వాపోయారు. లోతట్టు ప్రాంతంలో ఉన్న తమ కాలనీలో పెద్దమొత్తంలో వరద నీరు వచ్చి చేరుతోందని అన్నారు. గతంలో ఇక్కడ ఉన్న ఖాళీస్థలంలోంచి హుస్సేన్‌సాగర్ నాలాలోకి వరద నీరు చేరేదని, అక్కడ పైపులైను దెబ్బతినడంతో సమస్య తలెత్తుతోందని చెప్పారు. 450 ఇళ్లు వరద నీటిలో మునుగుతున్నాయని స్థానికులు వాపోయారు. గురువారం, శుక్రవారం వరుసగా హైడ్రా కమిషనర్ వచ్చి సమస్య తీవ్రతను పరిశీలించడం, పరిష్కారానికి చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

### ఖాళీ స్థలంలోంచి కాలువ నిర్మాణం

శ్రీరాంనగర్ కాలనీని ముంచెత్తిన వరద నీరు హుస్సేన్‌సాగర్ నాలాలో కలిసేలా ఇక్కడ ఉన్న ఖాళీస్థలంలో కాలువ నిర్మాణాన్ని చేపట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హైడ్రా కమిషనర్ చెప్పారు. కాలువ తవ్వకం పనులను హైడ్రా కమిషనర్ పరిశీలించారు. శ్రీరాంనగర్ కాలనీలో చేరిన వరద నీటిని హైడ్రా హెవీ మోటర్లు పెట్టి తోడించడాన్ని చూశారు. ఇక్కడ ఖాళీ స్థలం ప్రభుత్వానికి చెందినదని.. ఇందులోంచి గతంలో ఉన్న పైపులైన్లను పునరుద్ధరిస్తున్నామని కమిషనర్ చెప్పారు. ఒక వేళ ఈ స్థలం తమదని ఎవరైనా చెబితే.. టీడీఆర్ కింద నష్టపరిహారానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అంతే కాని గతంలో ఉన్నపైపులైన్లను క్లోజ్‌చేయడం సరికాదన్నారు.

### వరద తగ్గాక పూడికను తొలగిస్తాం

దోమలగూడలోని గగన్‌మహల్ ప్రాంతం, హుస్సేన్‌సాగర్ నాలాలో పూడికను తొలగిస్తే చాలావరకు సమస్య పరిష్కారం అవుతుందని స్థానికులు హైడ్రా కమిషనర్‌కు తెలిపారు. హుస్సేన్‌సాగర్ నాలాలో వరద ప్రవాహ తీవ్రతను, ఆటంకాలను అక్కడ నీట మునిగిన అపార్టుమెంట్లు పైకి ఎక్కి కమిషనర్ పరిశీలించారు. నాలా ఆక్రమణలతో పాటు.. వరద సాఫీగా సాగకపోవడానికి కారణాలను తెలుసుకున్నారు. వరద పోటెత్తడంతోనే పరిసరాల్లోకి నీళ్లు వచ్చి చేరుతోందన్నారు. వరద ప్రవాహ తీవ్రత తగ్గిన వెంటనే జేసీబీలను కాలువలోకి దించి పూడికను తొలగిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. అలాగే కాలువలో ఆక్రమణలను కూడా తొలగిస్తామన్నారు.

### అశోక్‌నగర్‌లో కాలువను విస్తరిస్తాం..

అశోక్‌నగర్‌లోంచి హుస్సేన్‌సాగర్ వరద కాలువను అనుసంధానం చేసే నాలాను విస్తరిస్తామని హైడ్రా కమిషనర్ చెప్పారు. భారీ వర్షాలు పడినప్పుడు ఇందిరాపార్కు నుంచి వచ్చే వరద మొత్తం అశోక్‌నగర్ మీద పడుతోందని, ఇక్కడ ఉన్న కాలువను ఆక్రమించి నిర్మాణం చేయడంతో ఇబ్బంది తలెత్తుతోందని స్థానికులు కమిషనర్‌కు వివరించారు. దీంతో వరద 6 అడుగుల మేర నిలిచిపోయి. ఆఖరుకు హుస్సేన్‌సాగర్ వరద కాలువకు దేవాలయం వద్ద ఉన్న రిటైనింగ్ వాల్ పడిపోయిందని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఆ ప్రాంతాలను పర్యటించిన హైడ్రా కమిషనర్ వెంటనే రిటైనింగ్ వాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవడంతో పాటు.. అశోక్‌నగర్‌లో నాలాను విస్తరించాలని అధికారులను ఆదేశించారు. హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్య, డీఎఫ్‌వోలు యజ్ఞనారాయణ, గౌతం, ముషీరాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రామానుజుల రెడ్డి, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజినీరు శ్రీనివాస్ తదితరులు హైడ్రా కమిషనర్ పర్యటనలో ఉన్నారు.



# పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** ఇటీవల కూకట్పల్లి నియోజకవర్గంలోని బోయిన్పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఎం నరసింహ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. పార్టీ నాయకులు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. శుక్రవారం హైదరాబాద్లో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, పార్టీ జనరల్ సెక్రటరీ మరియు ఇన్సురెన్స్ ఇన్‌ఛార్జ్ సోమా భరత్ కుమార్, బిఆర్ఎస్వి ఉపాధ్యక్షుడు తుంగ బాలు చేతులమీదుగా రూ.2 లకల ఇన్సూరెన్స్ చెక్కును ఎం సుజాతకు అందజేశారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
20 సెప్టెంబర్ 2025

# తెలంగాణను ఎకో టూరిజం హబ్‌గా చేయాలి

- ఆలయాలున్న దగ్గర ఆధ్యాత్మిక పద్ధతిలో ఎకో టూరిజం
- నీలాద్రి అభివృద్ధి మీద ప్రత్యేక చొరవ చూపాలి
- రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ
- సెక్రటేరియట్ ఎకో టూరిజం స్క్రీనింగ్ కమిటీ భేటీ



హైదరాబాద్ (జనంసాక్షి) : తెలంగాణను ఎకో టూరిజం హబ్ గా తీర్చిదిద్దేందుకు తాము కృషి చేస్తున్నామని, రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఇప్పటికే ఎకో టూరిజం కోసం గుర్తించిన సైట్లలో సమగ్రంగా అభివృద్ధి చేపట్టాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని జాతీయ, అంతర్జాతీయ పర్యాటక రంగంలో ఒక ప్రత్యేక ఎకో-టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆమె వ్యాఖ్యానించారు. తెలంగాణ టూరిజం పాలసీలో అంశాలను మనం ఎంత వరకు ఉపయోగించి, ఎకో టూరిజాన్ని మన రాష్ట్రంలో డెవలప్ చేయొచ్చన్న విషయాలను మంత్రి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఎకోటూరిజం ప్రాజెక్టు స్క్రీనింగ్ కమిటీ సమావేశం మంత్రి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎఫ్డీసీ చైర్మన్ పొదెం వీరయ్య, అటవీ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్(హెచ్ఓఎఫ్ఎఫ్) డాక్టర్ సువర్ణ, తెలంగాణ ఎఫ్డీసీ ఎండీ సునీత భగవత్, పీసీసీఎఫ్(వైల్డ్ లైఫ్), ఏలూ సింగ్ మేరు, సీసీఎఫ్ డాక్టర్ జి. రామలింగం(సోషల్ ఫారెస్టు), పలు జిల్లాల డీఎఫ్ఓలు, ఆర్థిక శాఖ సహా ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ స్క్రీనింగ్ కమిటీ భేటీలో అనంతగిరి (వికారాబాద్), కనకగిరి (ఖమ్మం), నందిపేట్ (నిజామాబాద్), మన్ననూర్ జంగల్ రిసార్టు(నాగర్ కర్నూల్), ముచ్చెర్ల ఎకో పార్కు(నల్గొండ), వైజాగ్ కాలనీ (నల్గొండ), మంజీరా (సంగారెడ్డి), అమరగిరి (నాగర్ కర్నూల్) తదితర ప్రాంతాల్లో ఎకో టూరిజం ప్రాజెక్టు అమలుపై సుదర్ఘీ చర్చ జరిగింది. ఎక్కడికక్కడ ఆయా ఎకో టూరిజం సెంటర్లలో స్థానిక గిరిజనులు, ఇతర ప్రాంతాల ప్రజల ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సాంప్రదాయాల ప్రకారం ఎకో టూరిజం ప్రాజెక్టులను అమలు చేయాలని సూచించారు. ఎకో టూరిజం డెవలప్ చేస్తున్న ప్రాంతాల్లో టెంపుల్స్ ఉంటే వాటిని కూడా ఆ మేరకు డెవలప్ చేయాలని సూచించారు. ఆధ్యాత్మిక పద్ధతిలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

### నీలాద్రి అభివృద్ధి మీద ప్రత్యేక చొరవ చూపాలి

మధ్యప్రదేశ్‌లోని భీమ్‌బెక్కా కొండల తరహాలో నీలాద్రి కొండలపై ప్రాచీన కాలం నాటి గుర్తులు ఉన్నందున పర్యాటక ప్రాంతంగా ఎకో టూరిజం ప్రాంతంగా డెవలప్ చేయాలన్నారు. ఈ ప్రాంతాన్ని ఎకో టూరిజం హబ్ గా డెవలప్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. అవసరమైన నిధులు టూరిజం డిపార్టుమెంటు, ఎండోమెంటు శాఖ నుంచి తీసుకొని అయినా డెవలప్ చేయాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణలో వివిధ జిల్లాల్లో జరుగుతున్న ఎకో-టూరిజం ప్రాజెక్టుల పురోగతిని మంత్రి కొండా సురేఖ సమీక్షించారు. వికారాబాద్ అనంతగిరి హిల్స్ మొదటి దశ పనులు పూర్తయ్యాయని, రెండో దశలో కారవాన్ క్యాంపింగ్, ఎకో కాటేజీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించిన విషయాన్ని అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఖమ్మంలోని కనకగిరి ప్రాజెక్టు పనులు అక్టోబర్ 2025 నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు. నల్గొండ ముచ్చర్ల ఎకో పార్క్ నైట్ సఫారీ, వీఆర్ పార్క్, డైనోసార్ పార్క్ వంటివి రూపకల్పన చేసినట్టు వివరించారు. సంగారెడ్డిలోని మంజీరా వన్యప్రాణి సంరక్షణ కేంద్రంలో భూసేకరణ, భూమి కేటాయింపు సమస్యల పరిష్కారం పెండింగ్‌లో ఉందన్నారు. నిజామాబాద్ నందిపేట్ , నాగర్‌కర్నూల్ మన్ననూరు , దొమలపెంట, అమరగిరి, పాకాల సరస్సు, కిన్నెరసాని, నాగార్జునసాగర్, వనస్థలి మొదలైన ప్రాంతాల ప్రాజెక్టులపై విస్తృతమైన చర్చ జరిగింది.

### ఆలయాలున్న ప్రాంతాల్లో ఆధ్యాత్మికతతో ఎకో-టూరిజం

ఎకో-టూరిజం ప్రాజెక్టులు కేవలం ప్రకృతి వైభవం వరకే పరిమితం కాకుండా, అక్కడి ఆలయ ఆధ్యాత్మిక వాతావరణాన్ని కూడా ప్రతిబింబించేలా అభివృద్ధి చేయాలని మంత్రి కొండా సురేఖ సమావేశంలో ప్రస్తావించారు. ఎక్కడ ఆలయాలు ఉన్నాయో అక్కడి ఆధ్యాత్మికత, సంప్రదాయాలు, ధార్మిక విశ్వాసాలు ప్రతిబింబించేలా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పర్యాటకులు కేవలం స్థానిక ప్రకృతి సౌందర్యం మాత్రమే కాకుండా, ఒక విశ్వాసం, ఆధ్యాత్మిక అనుభూతితో కూడిన తృప్తితో సందర్శిస్తారని గుర్తు చేశారు.

# ప్రభుత్వ నూతన విద్యావిధానంలో టీ-సాట్‌ను భాగస్వామిని చేస్తాం

- ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి



హైదరాబాద్ (జనంసాక్షి) : తెలంగాణ ప్రభుత్వం రూపొందించబోయే నూతన విద్యావిధానంలో టి-సాట్ (తెలంగాణ స్కిల్స్ అకడమిక్స్ అండ్ ట్రైనింగ్) ను భాగస్వామిని చేస్తామని ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని టి-సాట్ కార్యాలయాన్ని వేం నరేందర్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి ఆయనకు ఘనస్వాగతం పలికి, బోకేతో సత్కరించి శాలువాతో సన్మానించారు. అనంతరం కార్యాలయంలోని విభాగాలన్నీ కలియ తిరిగిన వేం నరేందర్ రెడ్డి టి-సాట్ పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా స్టూడియోను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జరిగిన సమీక్షలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణాలో విద్యా రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాలనే కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. అందులో భాగాంగానే ఇటీవల కాలంలో విద్యాశాఖలో అనేక మార్పులు, చేర్పులు చేపట్టారని వివరించారు. తెలంగాణా రాష్ట్రంలో అమలు చేయబోయే నూతన విద్యావిధానంలో టి-సాట్ నెట్వర్క్ ను భాగస్వామిని చేసి నెట్వర్క్ సేవలను విస్తృత పరుస్తామని హామీ ఇచ్చారు. ఫలితంగా డిజిటల్ విద్యా భోదనలో రాష్ట్రంలోని విద్యార్థులకు మరిన్ని సేవలందించేందుకు అవకాశం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### టి-సాట్ కు అభినందనలు

ఆన్ లైన్ ద్వార డిజిటల్ బోధనలు అందిస్తూ విద్యాప్రసార ఛానళ్లలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిన టి-సాట్ ను ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి అభినందించారు. శాటి లైట్, కేబుల్ నెట్వర్క్, ఓటీటీ వేదికల ద్వార 4.8 మిలియన్ యూజర్స్ తో రెండవ స్థానం నుండి మొదటి స్థానంలో నిలపడం పట్ల టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి కృషిని అభినందించారు. విద్యా ఛానళ్లలో దేశంలోనే మొదటి స్థానాన్ని పదిలపరుచుకుని, రాష్ట్రంలోని విద్యార్థులకు, యువతతో పాటు ఇతర రంగాలకు సేవలందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పక్షాన పూర్తి సహాకరం ఉంటుందని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు.

# మద్రాస్ హైకోర్టుకు బాంబు బెదిరింపు


న్యూఢిల్లీ, ఆగస్టు19 (జనంసాక్షి) : పాఠశాలలకు, కళాశాలలకు, ప్రభుత్వ కార్యాలయాలకు, విమానాశ్రయాలకు, హైకోర్టులకు ఇలా వరుసగా బెదిరింపులు వస్తున్నాయి. తాజాగా మద్రాస్ హైకోర్టుకు శుక్రవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. మద్రాస్ హైకోర్టు అధికారిక ఈమెయిల్ ఐడీకి ఈ బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన కోర్టు సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో ఘటనాస్థలికి చేరుకొని తనిఖీలు చేపట్టారు. కోర్టు ప్రాంగణంలోని లాయర్లను బయటకు పంపి క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, ఇవాళ ఉదయం బాంబే హైకోర్టుకు కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చిన విషయం తెలిసిందే. కోర్టును బాంబులతో పేల్చేస్తామని శుక్రవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తి మెయిల్ చేశాడు. దాంతో అధికారులు అప్రమత్తమయ్యారు. అదనంగా పోలీస్ బలగాలను రప్పించి ముందుజాగ్రత్త చర్యగా భద్రతను కట్టుదిట్టం చేశారు. వారం వ్యవధిలో బాంబే హైకోర్టుకు బెదిరింపులు రావడం ఇది రెండోసారి కావడం గమనార్హం.

# అప్పుడు మన్మోహన్ సింగ్ థాంక్స్ చెప్పారు

- జమ్మూకశ్మీర్ లిబరేషన్ ఫ్రండ్ చీఫ్ యాసిన్ మాలిక్ సంచలన విషయాలు వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు19(జనంసాక్షి) : జైలులో ఉన్న కశ్మీర్ వేర్పాటువాద నేత, జమ్మూకశ్మీర్ లిబరేషన్ ఫ్రండ్ చీఫ్ యాసిన్ మాలిక్ సంచలన విషయం వెల్లడించారు. 26/11 ముంబై దాడుల ప్రధాన సూత్రధారి హాఫీజ్ సయీద్‌ను 2006లో పాకిస్థాన్‌లో తాను కలుసుకున్నందుకు అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ తనకు కృతజ్ఞతలు తెలిపారని పేర్కొన్నారు. గత ఆగస్టు 25న ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో యాసిన్ మాలిక్ ఈ విషయం తెలిపారు. ఈ అఫిడవిడ్ ప్రతిని బీజేపీ నేత అమిత్ మాలవీయ షేర్ చేశారు. పాకిస్థాన్ నుంచి తాను న్యూఢిల్లీకి తిరిగిరాగానే డీబ్రీఫింగ్ ఎక్సర్‌సైజ్‌లో భాగంగా ఐబీ స్పెషల్ డైరెక్టర్ వీకే జోషి తనను న్యూఢిల్లీలోని ఓ హొట ల్‌లో కలిశారని, ప్రధానిని కలిసి ఆ వివరాలు తెలియజేయాల్సిందిగా తనను కోరారని యాసిన్ మాలిక్ తెలిపారు. అదే రోజు సాయంత్రం తాను మన్మోహన్ సింగ్‌ను కలిసినట్టు చెప్పారు. అప్పుడు జాతీయ భద్రతా సలహాదారు ఎన్‌కె నారాయణ్ కూడా అక్కడే ఉన్నారని అన్నారు. హఫీజ్ సయీద్‌తో సమావేశం వివరాలను చెప్పినప్పుడు తన ప్రయత్నాలు, అంకితభావాన్ని వారు ప్రశంసించారని చెప్పారు. ఐడీ స్పెషల్ డైరెక్టర్ వీకే జోషి విజ్ఞప్తితోనే తాను హఫీజ్‌ను, ఇతర పాక్ మిలిటెంట్ లీడర్లను కలిసానని, అయితే ఆ తర్వాత దురదృష్టవశాత్తూ తాను పాల్గొన్న సమావేశాన్ని వేరే కోణంలోంచి చిత్రీకరించారని మాలిక్ పేర్కొన్నారు. పాకిస్థాన్‌లో 2006 జరిగిన సమావేశానికి వెళ్లడం తాను వ్యక్తిగత చొరవతో తీసుకు న్నదని కాదని, పాకిస్థాన్‌తో 'అనధికారిక' శాంతి ప్రక్రియలో భాగంగానే భారత ఇంటెలిజెన్స్ అధికారుల విజ్ఞప్తి మేరకే జరిగిందని యాసిన్ మాలిక్ వెల్లడించారు. పాక్ ప్రధానితో సహా ఫహీజ్ సయీద్, ఇతర పాక్ మిలిటెంట్ లీడర్లను కలుసుకోవడం వల్ల కశ్మీర్ అంశంపై శాంతి ప్రక్రియకు ప్రధాని మన్మోహన్‌కు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఐడీ ప్రత్యేక డైరెక్టర్ వీకే జోషి తనను ఢిల్లీలో కలిసి కోరినట్టు తెలిపారు. అందుకు అంగీకరించిన తాను సయీద్, ఇతర నేతలను పాకిస్థాన్‌లో జరిగిన యునైటెడ్ జిహాద్ కౌన్సిల్ సమావేశంలో కలుసున్నానని వెల్లడించారు. ఇది బహిరంగంగానే జరిగిదని, సమావేశం వివరాలను కూడా తాను భారత అగ్రనాయకత్వానికి తెలియజేశానని చెప్పారు. తనపై బనాయించిన కసులో 2006 సమావేశాన్ని ఎంతమాత్రం పరిగణనలోకి తీసుకోరాదని యాసిన్ మాలిక్ పేర్కొన్నారు. ఇది తనను వంచించడమే అవుతుందన్నారు. తనను శాంతి, సామరస్యానికి పాటుపడిన వ్యక్తిగానే చూడాలన్నారు. అయితే ఇందుకు విరుద్ధంగా పాక్ సమవేశం జరిగిన 13 ఏళ్ల తర్వాత, అది కూడా 370వ అధికరణ, 35ఎ అధికరణ రద్దుకు ముందు తనపై కేసు బనాయించి, తనపై టెర్రరిస్టు ముద్ర వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. టెర్రర్ ఫండింగ్ కేసులో 2017లో యాసిన్ మాలిక్‌కు జీవిత ఖైదు విధించారు. అయితే శిక్షను మరింత పెంచి మరణశిక్ష విధించాలని నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఢిల్లీ హైకోర్టును ఇటీవల కోరింది. దీనిపై నవంబర్ 10వ తేదీలోగా జవాబివ్వాలని యాసిన్ మాలిక్‌ను కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో యాసిన్ మాలిక్ తాజా అఫిడవిట్‌ను దాఖలు చేశారు. 2022 లో విచారణ కోర్టు యాసిన్ మాలిక్‌ను టెర్రర్ ఫండింగ్ కేసులో దోషిగా నిర్ధారిస్తూ యావజ్జీవ ఖైదు విధించింది.

# మరో వివాదానికి తెరలేపిన కాంగ్రెస్ చీఫ్ సామ్ పిట్రోడా



న్యూఢిల్లీ, ఆగస్టు19 (జనంసాక్షి) : ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చీఫ్ సామ్ పిట్రోడా మరో కొత్త వివాదానికి తెరలేపారు. ఇటీవల దాయాది దేశంలో పర్యటించిన ఆయన.. పాకిస్థాన్ పర్యటనలో తనకు సొంత ఇంట్లో ఉన్నట్టే అనిపించిందని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపాయి. పాకిస్థాన్ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ సానుకూల వైఖరి కనబరుస్తుందని బీజేపీ విమర్శించింది. తాజాగా ఫారిన్ పాలసీపై మాట్లాడిన సామ్ పిట్రోడా.. పొరుగుదేశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్‌లతో సంబంధాలు మెరుగుపర్చుకోవడానికి భారత్ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయా దేశాల్లో పర్యటించినప్పుడు తన వ్యక్తిగత అనుభవాలను గురించి ఆయన పంచుకున్నారు. 'నేను పాకిస్థాన్‌కు వెళ్లాను. కచ్చితంగా ఈ విషయం మీకు చెప్పాలి. అక్కడ నేను సొంత ఇంట్లో ఉన్నట్టు అనుభూతి చెందాను. నేను బంగ్లాదేశ్‌కు వెళ్లాను. నేపాల్‌కు వెళ్లాను. అక్కడ కూడా ఇంట్లో ఉన్న అనుభూతే కలిగింది' అని వ్యాఖ్యానించారు. భారత ప్రజల జీన్స్, ఆయా దేశాల ప్రజల జీన్స్ ఒకటేనని, ఈ అన్ని దేశాల మధ్య దగ్గరి సంబంధాల కోసం సాంస్కృతిక సారూప్యతలు కూడా ఉన్నాయని సామ్ పిట్రోడా వ్యాఖ్యానించారు. అయితే ఉగ్రవాదం, హింస లాంటి కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయని అంగీకరించారు. అయితే పాకిస్థాన్‌ను పొగుడుతూ పిట్రోడా చేసిన వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా తప్పుపడుతోంది. ఇందులో ఆశ్చర్యమేమీ లేదని కాంగ్రెస్ మొదటి నుంచి పాకిస్థాన్‌పట్ల సానుకూల వైఖరే కనబరుస్తోందని విమర్శించింది.

# విద్యనే భవిష్యత్తుకు భరోసా

### ఎంపీ డీకే అరుణ



నారాయణపేట జిల్లా బ్యూరో సెప్టెంబర్ 19(జనం సాక్షి): విద్యనే అందరికిని భవిష్యత్తు కల్పిస్తుంది అని పాలమూరు ఎంపి.డి కే అరుణ అన్నారు.శుక్రవారం సాయంత్రం నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ గురుకుల పాఠశాలలో బోధనాబ్యాస సామాగ్రి మేళా కార్యక్రంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ విద్య భోధనలో ఉపాధ్యా యులంతా ఆధునికతను జోడించాలని, సులభమైన మార్గంలో విద్యార్థులకు పాటలు అర్థమయ్యేలా చూడాలని అన్నారు. విద్యా ర్థుల ఇంట్రెస్ట్ గుర్తించి అందుకు తగ్గట్లుగా వారిని ప్రోత్సాహించాలని అన్నారు..ప్రతి ఆడపిల్ల చక్కగా చదువుకోవాలనీ సూచించారు.

# పులిగుండాల జ్యూట్ బ్యాగులు అందరికీ ఆదర్శం

- ఖమ్మం అటవీ శాఖ ఉన్నతాధికారులను ప్రశంసించిన మంత్రి కొండా సురేఖ



హైదరాబాద్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) : ఖమ్మం జిల్లాలోని పులిగుండాల ఎకో టూరిజం కేంద్రంలో జ్యూట్ బ్యాగుల వాడకాన్ని తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అభినందించారు. రాష్ట్రంలోని అన్ని ఎకో టూరిజం సెంటర్లు ఈ పద్ధతిని అనుసరించాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, ఈ జ్యూట్ బ్యాగులు వాడే ప్రయత్నానికి ఖమ్మం అటవీ అధికారులను మంత్రి సురేఖ ప్రశంసించారు. తెలంగాణ వన జీవధార అభియాన్ (టీవీజేఏ), వన సంరక్షణ సమితులకు అటవీ సంరక్షణతో పాటు సుస్థిర జీవనోపాధిని కల్పించడమే ఈ సంస్థల లక్ష్యమని చెప్పారు. ఈ పథకంలో హస్తకళలు, నర్సరీ నిర్వహణ, ఎకో టూరిజం, తేనెటీగల పెంపకం వంటి శిక్షణలు, అటవీ ఉత్పత్తులకు విలువ ఆధారిత మార్కెట్ వ్యవస్థలు, హర్బల్ తోటలు వంటి అటవీ మౌలిక సదుపాయాల కల్పన జరగడం హర్షనీయం అన్నారు. క్యాంపా, టీజీ ఎఫ్డీసీ, సీఎస్ఆర్ నిధులు, కేంద్ర పథకాలతో ఈ ప్రాజెక్ట్ అమలవుతుందని, వచ్చే మూడు సంవత్సరాల్లో ఖమ్మం జిల్లాలో ఐదు వందల మందికి పైగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు తెలిపారు. స్థానికంగా పులిగుండాల జ్యూట్ బ్యాగులు వినియోగించాలని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు, గ్రామీణ అభివృద్ధికి ఈ చర్యలు ఉపయోగపడతాయని మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు.

# సనత్‌నగర్ టిమ్స్ పనులను పూర్తి చేయండి

- వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



హైదరాబాద్ (జనంసాక్షి) : సనత్‌నగర్ టిమ్స్ పనులను అక్టోబర్ చివరి నాటికి పూర్తి చేయాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. హాస్పిటల్ ప్రారంభించిన రోజు నుండే ప్రజలకు వైద్య సేవలు అందించే విధంగా అవసరమైన ఎక్విప్‌మెంట్, ఫర్నీచర్ అన్నీ ముందే సమకూర్చుకోవాలని హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తుకు మంత్రి సూచించారు. డాక్టర్లు, నర్సులు, ఇతర వైద్య సిబ్బందిని నియమించుకోవాలని డీఎంఈ నరేంద్ర కుమార్‌ను ఆదేశించారు. ఈ మేరకు సనత్‌నగర్, ఎల్బీనగర్, కొత్తపేట్ టిమ్స్ హాస్పిటళ్లు, నిమ్స్ హాస్పిటల్ విస్తరణ ప్రాజెక్ట్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మెడికల్ కాలేజీల నిర్మాణ పనులపై సెక్రటేరియట్‌లోని తన చాంబర్‌లో ఆర్ అండ్ బీ, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సనత్‌నగర్ నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయని, అల్వాల్, ఎల్బీనగర్ టిమ్స్‌ల పనులు మరో 6 నెలల్లో పూర్తి అవుతాయని అధికారులు మంత్రికి వివరించారు. సనత్‌నగర్ టిమ్స్‌ను ఈ ఏడాది చివరిలో ప్రారంభించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు సూచించిన విషయాన్ని ఈ సందర్భంగా అధికారులకు మంత్రి గుర్తు చేశారు. అక్టోబర్ చివరి నాటికల్లా అన్ని పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్అండ్‌బీ, ఆరోగ్యశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ పనులు ఆలస్యం కావొద్దన్నారు. ఎక్విప్‌మెంట్, ఫర్నీచర్ కొనుగోలు విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్స్ అన్నీ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో కూడినవే కొనుగోలు చేయాలని సూచించారు. సంబంధిత డిపార్ట్‌మెంట్ డాక్టర్ల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవా లన్నారు. నిమ్స్ ఎక్స్‌పాన్షన్ ప్రాజెక్టు పనులపై మంత్రి ఆరా తీశారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్‌కు హాస్టల్ సదుపాయం కూడా అక్కడే ఉండాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మహబూబాబాద్, మంచి ర్యాల్, జనగాం, వనపర్తి మెడికల్ కాలేజీ భవనాలను మరో 2 నెలల్లో అప్పగిస్తామని ఆర్అండ్‌బీ అధికారులు వెల్లడించారు. మరో 8 నెలల్లో మిగిలిన కాలేజీల పనులను పూర్తి చేస్తామని తెలిపారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను ఈ ఏడాది చివరికల్లా పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను మంత్రి ఆదేశించారు. సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ ఫణీంద్రరెడ్డి, డీఎంఈ నరేంద్ర కుమార్, ఆర్అండ్‌బీ సీఈలు రాజేశ్వర్‌రెడ్డి, లింగారెడ్డి, ఇతర అధికారులు, ఆయా భవనాలు నిర్మిస్తున్న కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మైసూర్ దసరా ఉత్సవాలకు భాను ముస్తాక్

- ఆ పిటిషన్‌ను కొట్టిపారేసిన కోర్టు

బెంగళూరు, ఆగస్టు 19 (జనంసాక్షి) : కర్ణాటకలోని మైసూరు నగరంలో ప్రతి ఏటా దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఈ ఉత్సవాల ప్రారంభానికి రాష్ట్ర ప్రభుత్వం ఏటా ఒక ముఖ్య వ్యక్తిని ఆహ్వానిస్తుంది. ఈసారికి ప్రముఖ రచయిత, బుకర్ ప్రైజ్ విజేత భాను ముస్తాక్‌కు ఆహ్వానం పంపింది. ఈ నెల 22న మైసూరులో జరిగే దసరా ఉత్సవాల ప్రారంభోత్సవానికి రావాలని ఈ నెల 3న ఆయనకు ఆహ్వానం పంపింది. దీనిపై ప్రతిపక్ష బీజేపీ సహా పలువురు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. భాను ముస్తాక్‌కు ఆహ్వానాన్ని సవాల్ చేస్తూ హెచ్ఎస్ గౌరవ్ అనే వ్యక్తి కర్ణాటక హైకోర్టులో పిటిషన్ వేశాడు. భాను ముస్తాక్ హిందూ మతానికి వ్యతిరేకంగా, కన్నడ ప్రజలకు వ్యతిరేకంగా అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆమె చేతుల మీదుగా దసరా ఉత్సవాలను ప్రారంభించడం హిందూ సంప్రదాయనికి విరుద్ధమని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. కాబట్టి భాను ముస్తాక్‌కు ఆహ్వానాన్ని రద్దు చేసుకునేలా కర్ణాటక ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. అయితే ఆ పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు తోసిపుచ్చింది. దాంతో గౌరవ్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు సైతం ఆ పిటిషన్‌ను కొట్టివేసింది. భాను ముస్తాక్‌ను దసరా ఉత్సవాలకు ఆహ్వానించడం ప్రజల చట్టపరమైన హక్కులకుగానీ, రాజ్యాంగపరమైన హక్కులకుగానీ భంగం కలిగించదుగా అని వ్యాఖ్యానించింది. భాను ముస్తాక్ బుకర్ ప్రైజ్ గెలిచినందుకు గౌరవంగా దసరా ఉత్సవాల ప్రారంభానికి ఆహ్వానించామని, అందులో తప్పేముందని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ప్రశ్నించారు.

# ప్రాధాన్యత క్రమంలో పనులు రేషనలైజేషన్ చేయండి

- ఇన్ఫ్రాస్ట్రక్చర్, క్యాపిటల్ వర్క్స్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



హైదరాబాద్ (జనంసాక్షి) : అభివృద్ధి పనులను శాఖల వారీగా ప్రాధాన్యత క్రమంలో రేషనలైజేషన్ చేసుకొని రావాలని డిప్యూటీ సీఎం, సబ్ కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ మరియు క్యాపిటల్ వర్క్స్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో మంత్రులు సబ్ కమిటీ సభ్యులైన ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. 1:3 శాతం చొప్పున ప్రతిపాదనలు తీసుకురావాలని, ప్రతిపాదనల సంఖ్య ఎక్కువగా ఉంటే సంవత్సరాల వారిగా ప్రాధాన్యత క్రమంలో విభజన చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. సూచించిన మేరకు అన్ని శాఖల ప్రధాన కార్యదర్శులు వారంలోగా పూర్తిస్థాయి ప్రతిపాదనలతో సమావేశానికి రావాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. రోడ్ల పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని సబ్ కమిటీ సభ్యులు ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, పోలీస్ శాఖలో వచ్చిన ప్రతిపాదనలను సమావేశంలో సమీక్షించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు వివిధ శాఖల కార్యదర్శులు పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370